ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు : fb.com/vaartha

Published from Ongole,Guntur,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

30-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 302 పేజీలు: 10+2 వెల: 6.50

అంతర్గత లోపాలవల్లే కాంగ్రెస్ ఓటమి
అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం
5లో

## పార్లమెంటును కుదిపేస్తున్న అదానీ



### తీవ్ర గందరగోళం మధ్య ఉభయసభలు సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబరు 29:** పార్లమెంటు ఉభయసభలు అదానీ వ్యవహారంతో అట్టుడికిపోయాయి. శుక్రవారం కూడా సభ ప్రారంభంకాగానే అవేనిరసనలు కొనసాగాయి. దీనితో రెండుసభలను సోమ వారం వరకూ వాయిదావేసారు. సభా ప్రారంభంలోనే అజెండాను ప్రారంభించబోయిన స్పీకర్‌కు విపక్ష సభ్యులు ప్రతిసారి అడ్డుతగులుతూ వస్తున్నారు. అంతేకాకుండా రాజ్యసభలో ఇచ్చిన 16 తీర్మానాలను సభాచైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ తిరస్కరించడంతో విపక్ష సభ్యులు మరింతగా నిరసనలు వ్యక్తంచేసారు. వాయిదాతీర్మానం ప్రవేశపెట్టేందుకు నోటీసులు ఇ చ్చిన విపక్షాల ఎత్తుగడలను అటు స్పీకర్ ఓంబిర్లా, ఇటు రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్ ఇరువురూ కూడా వీగిపోయేటట్లు చేయడంతో విపక్షాలు తమ నిరసన నినాదాలను సభలో మరింతగా పెంచాయి. అదాని గ్రూప్ అవినీతికి పాల్ప డిందన్న ఆరోపణలపై విచారణ జరిపించాలని, అలాగే యుపిలోని సంభాల్ మసీదు సర్వేపరంగా వెల్లువెత్తిన హింస పోలీసు కాల్పులపై చర్చలు జరపాలంటూ పట్టుబట్టారు. ఛైర్మన్ ఈ నోటీ సులన్నింటినీ తిరస్కరించడంతో సభ్యుల నిరసన మరింతపెరిగింది. సభా నియమాల్లోని రూల్ 267ను సభల అంతరాయం కలిగించేందుకు వాడుకోవడం విచారకరమని ధన్‌ఖడ్ వ్యాఖ్య లు చేసారు. కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి ధన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో విపక్ష సభ్యులు >>2

# 2047కు ఎపిని నం-1 చేస్తా

### విజన్ డాక్యుమెంట్‌పై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు
### మేధావులు, పలు ఏజెన్సీల సూచనలతో డాక్యుమెంట్
### డిసెంబరు12న ఆవిష్కరణకు యత్నం



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్న విజన్ డాక్యుమెంట్ పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్‌ను శాస నసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందు ఉంచింది. నీతి ఆయోగ్ తో పాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నారు. ఇప్పటికే నిపుణులు, వివిధ ఏజెన్సీలు, మేధావులతోపాటు 17లక్షల మంది నుండి విజన్ డాక్యు మెంట్‌పై సూచనలు, సలహాలు ఇచ్చారు. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించి పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ ను త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఈ విజన్ డాక్యు మెంట్‌ను ఆవిష్కరించనున్నారు. విజన్‌కు సంబంధించి సీఎం చంద్ర బాబు 10 సూత్రాలను ఇప్పటికే ప్రకటించారు. పేదరికంలేని సమా జం, ఉపాధికల్పన, నైపుణ్యం మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్. అనే ప్రధాన సూత్రా లు, లక్ష్యాలను సీఎం ఇది వరకే వివరించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపైనా స్పష్టంగా విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు. రాష్ట్రంతోపాటు జిల్లా, నియోజ కవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్ ను సిద్ధం చేస్తున్నారు.రాష్ట్రంలో సమృద్ధిగా పెట్టుబడుల సాధించడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే 10కిపైగా పాలసీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కొత్తగా టెక్స్ టైల్ పాలసీని తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా నూతన టెక్స్ టైల్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రూ.10 వేల కోట్ల పెట్టు బడులు లక్ష్యంగా నూతన టెక్స్ టైల్ పాలసీ రూపకల్పన చేశారు. దీని ద్వారా 2లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చవచ్చు. కొత్త పాలసీలో ప్రోత్సాహకాలు ఇచ్చి వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంట్స్ అండ్ ఇంటిగ్రేటెడ్ యూనిట్స్‌కు ప్రోత్సాహం >>2

## సంక్రాంతి తర్వాత జనం మధ్యలోనే..

### ఉమ్మడి కృష్ణా జిల్లా ఎంపిపిలు, జెడ్పీటిసిల సమావేశంలో మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన నడుస్తోందని. వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయిన పరిస్థితి ఉంది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలి పారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎవరు పోస్టులు



చేసినా ఫార్వార్డ్ చేసినా కేసులు పెడుతున్నారని గుర్తుచేశారు. ప్రశ్నించే గొంతులను అణచివే యా లని చూస్తున్నారని సీఎం చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టాలు ఉంటాయి.. నష్టాలు ఉం టాయి. ఆ సమయంలో నన్ను గుర్తు చేసుకోండి అంటూ పార్టీ శ్రేణులకు మాజీ సీఎం జగన్ సూచించారు.

**షర్మిలమ్మ మీకు తెలుగు అర్థం కాదా? ఇంగ్లీష్ అర్థం కాదా?:** ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్లతో శుక్రవారం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమా వేశమైన అనంతరం వారికి స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఓటమి నుంచి కోలుకుని పూర్తి ధైర్యంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో క్రమపద్ధిలో వ్యవస్థల నిర్వీర్యం జరుగుతోంది అని వైఎస్ జగన్ తెలిపారు. మోసమే పరమావధిగా ఉన్న వాళ్లను ప్రజలు ఏం చేస్తారో వచ్చే ఎన్నికల్లో తాము చూస్తున్నామని చెప్పారు. ఖిమనకు అబ ద్ధాలు చెప్పడం చేతగాదు. మన పాలనలో చక్క గా బట్టన్లు నొక్కాం. చంద్రబాబు కూడా అలా చేస్తాడేమోనని ఆశపడిన ప్రజలకు ఆరు నెలలు తిరగకుండానే వాస్తవం అర్థమైంది అని వివరించారు.తమ ప్రభుత్వానికి, చంద్ర >>2



## 3 కీలక శాఖల కోసం షిండే పట్టు!

### అవసరమైతే బయటి నుంచి మద్దతు ఇస్తామంటున్న షిండే వర్గీయులు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్ర ముఖ్య మంత్రి పదవిపై ఎడతెగని ఉత్కంఠ నెలకొం టున్నది. శుక్రవారం నిర్వహించాల్సిన మహా యుతి భేటీ రద్దుచేసి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోవడంపై షిండే నిరసన వ్యక్తంచేస్తున్నట్లు అర్థం అయింది. బిజెపి అత్యధికసీట్లు గెలిచినందున ముఖ్య మంత్రి పదవి బిజెపినేతకు ఇవ్వడానికి తనకె లాంటి అభ్యంతరం లేదని, అయితేవ ూడు కీలక కేబినెట్ పదవులు ఇవ్వాలని, హోంశాఖ, రెవెన్యూ, ఆర్థికశాఖలను తమకే ఇవ్వాలని ఆ తర్వాత తమవైపునుంచి డిప్యూటి సిఎంను నిర్ణయిస్తామని షిండే అమిత్‌షా సమక్షంలోనే స్పష్టం చేసినట్లు సమాచారం. ముగ్గురి మధ్య సఖ్యత లేకపోవడంతో అమిత్‌షా మరోసారి మహాయుతి భేటీ నిర్వహించుకుని ఒక నిర్ణ యానికి వచ్చి తనను కలవాలని చెప్పినట్లు సమాచారం. దీనితో ఢిల్లీనుంచి ముంబయి చేరు కున్న మహా సీఎం షిండే ఎలాంటి భేటీలేకుం డానే తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. అసెంబ్లీ ఎన్నికలు తన నాయకత్వం >>2

## తుఫానుగా మారనున్న వాయుగుండం

### పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**విజయవాడ నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం వచ్చే ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని కారైకాల్ వద్ద తీరం దాటుతుందని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ శుక్రవారం అదే ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ అధికారి కర్ణసాగర్ తెలిపారు. ఇది శ్రీలంకలోని ట్రింకోమలీకి ఉత్తర ఈశాన్యదిశగా 270 నాగపట్టణానికి తూర్పుగా 300 పుదుచ్చేరికి తూర్పు ఆగ్నేయంగా 340 చెన్నైకి ఆగ్నేయంగా 380 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. వాయవ్య దిశగా కదిలి బలపడి రానున్న 6 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత ఇది వాయువ్య దిశగా >>2

UDGAM · Unclaimed Deposits Gateway To Access inforMation
STABILITY TRUST GROWTH

మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి.



UDGAM లో దాన్ని కనుగొని బ్యాంక్ నుండి దాన్ని ఎలా పొందాలో తెలుసుకోండి.

- UDGAM పోర్టల్‌పై నమోదు చేసుకోండి.
- ఖాతాదారుని పేరు, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి.

https://udgam.rbi.org.in పై మీ డబ్బుని క్లెయిమ్ చేసుకోండి




UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు https://rbikehtahai.rbi.org.in/ud సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

### విశాఖ డెయిరీ అవినీతిపై విచారణకు హౌస్ కమిటీ

#### స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**విజయవాడ,నవంబరు 29,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విశాఖ డైరీ అవినీతి విచారణకు ప్రత్యేక హౌస్ కమిటీ ఏర్పాటు చేసారు.ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్య న్నపాత్రుడు వెల్లడించారు.అవినీతికి పాల్పడిన ఎవ్వరిపైనా ఉపేక్ష ఉండకూడదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. అందుకే విశాఖ డైరీ అవినీతి, అక్రమాలపై విచారణ కోసం ప్రత్యేక హౌస్ కమి టీని నియమించారు. నవంబరు >>2

### పంచాయతీరాజ్‌లో ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

#### కొత్త విధానం అమలు

**విజయవాడ, నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఖాళీలు ఏర్పడిన వెంటనే పదో న్న తిపై ఉద్యోగులకు ఆ పోస్టుల్లో నియ మించే కొత్తవిధానాన్ని తీసుకొస్తున్న >>2



## 'కల్తీ' నెయ్యి బాధ్యులకు సిట్ నోటీసులు!

### చర్యలకు సిద్ధమవుతున్న దర్యాప్తు బృందం


**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా జరిగిన కల్తీనెయ్యి బాగోతంలో కీలకంగా దర్యాప్తు చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు బాధ్యులైన పెద్దలకు నోటీసులు జారీచేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందుకు అవసరమైన ఆధారాలు గత వారం రోజులుగా సేకరించిన సిట్ అధికారులు నెయ్యిసరఫరాలో చోటుచేసుకున్న అక్రమాలు, అవి నీతిపై కేసులు నమోదు చేయనున్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి ధర్మకర్తల మండలి పెద్దలు నెయ్యిసరఫరాకు తీసుకున్న నిర్ణయాలు, రివర్స్‌టెండర్లు, సరఫరా చేసిన కాంట్రాక్టర్లు చివరకు కల్తీనెయ్యి ఉదంతంపై సమగ్ర దర్యాప్తులో భాగంగా సిట్ పూర్తిస్థాయిలో సమగ్రంగా ఆధారాలు సేకరించింది. ఇప్పటికే పాత్రధారులుగా ఉన్న ప్రైవేట్ పాల డైరీలకు సంబంధించిన కొందరిని విచారణచేసిన సిట్ కీలక సమాచారం సేకరించింది. నెయ్యి సరఫరాకు టెండర్లు కేటాయించినవిధానం, డైరీల నుండి నెయ్యి సరఫరా చేసిన తీరు దర్యాప్తులో కొన్ని విస్తుబోయే విషయాలు వెలుగుచూశాయి. నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, నామమాత్రంగా ఆమోదించడం వంటి అం శాలలో గత టిటిడి ధర్మకర్తలమండలి కొందరు మాజీ సభ్యులను,టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ళ కమిటీలో ఉన్న అధికారులను విచారణకు సోమవారం నుండి పిలవనున్నారు. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేశారని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏఆర్ డైరీపై తిరుపతి ఈస్టుపోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదుపై కూడా సిట్ ఆరా తీస్తోంది. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఏఆర్ డైరీకి ఈఏడాది మే15న ఆర్డర్ ఇచ్చామని,జూన్ 12,20,25 తేదీల >>2

## సజ్జలకు హైకోర్టులో ఊరట

**విజయవాడ నవంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట కలిగింది. ఆయ నపై పోలీసులు తొందరపాటు చర్యలు తీసుకో వద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలను న్యాయమూర్తి మరోసారి పొడిగించారు. తదుపరి విచారణను వచ్చే నెల9కి వాయిదా వేశారు. టీడీపీ కార్యాల యంపై దాడికి సజ్జల కీలకంగా వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయిం చింది.పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసులో ఆయనను పోలీసులు అరెస్ట్ చేస్తారనే క్రమంలో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. గతంలోనే ఆయనపై తొందరపడి ఎటువంటి చర్యలు తీసుకో వద్దని హైకోర్టు ఆదేశించింది. తాజాగా వాటిని కొనసాగిస్తూ ఆదేశాలు ఇచ్చింది.

30-11pg2exHMNWJQE.qxd:30-11pg2exHMNWJQE.qxd 01/01/01 10:31 AM Page 1






శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు

# గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు విచ్చేసిన భారత పూర్వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఏపీరాజ్ భవన్‌లో బస చేసారు.ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్ విందు ఆతిథ్యమిచ్చారు. శుక్రవారం ఆయన అక్కడ నుంచే అమరావతిలో శిలాయంతో సహాపలు ఆలయాలు కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈరోజు సాయంత్రం తరువాత గవర్నర్ అబ్దుల్ నజీర్,మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్‌ను రాజ్‌భవన్ వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.ఏపీకి కోవింద్ రావడం సంతోషంగా ఉందన్నారు.కోవింద్, అబ్దుల్ నజీర్‌లను సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. విలువైన జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు.



మాజీ రాష్ట్రపతి కోవింద్‌ను సత్కరిస్తున్న చంద్రబాబు

# నైజర్‌నదిలో పడవ మునక : 100 మందికిపైగా మృతి

**అబూజా, నవంబరు 29:** ఉత్తర నైజీరియాలోనినైజర్ నదిలో ఘోర విషాదం వెలుగులోకి వచ్చింది. 200 మంది ప్రయాణీకులతో వెళుతున్న పడవ బోల్తాపడింది. ఈ ఘటనలో 100 మంది మృతిచెందారు. మృతుల్లో ఎక్కువగా మహిళలున్నారు. కోగిరాష్ట్రంనుంచి పొరుగున ఉన్న నైజర్ రాష్ట్రానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మరో 100మంది గల్లంతయినట్లు నైజర్‌స్టేట్ ఉమర్జెన్సీ మేనేజ్‌మెంట్‌ప్రతినిధి ఇబ్రహీం తెలిపారు. సామర్థ్యానికి మంచి ప్రయాణం చేయడంవల్లే ఈప్రమాదంజరిగిందని తెలుస్తోంది. లైఫ్‌జాకెట్లు, సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదంజరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కోగి రాష్ట్రంనుంచి నైజర్‌లో ఫుడ్‌మార్కెట్‌కు వెళుతుండగా ఈపడవ ప్రమాదానికి గురైంది. గల్లంతయిన వారిలో ఏడుగురు మృతిచెందారు. మిగిలిన వారిని రక్షించేందుకు స్థానిక డైవర్లు రంగంలోకి దిగి సహాయకచర్యలుచేపడుతున్నారు. బోటు మునగడానికి గల కారణాలుమాత్రం వెల్లడించకపోయినా ఓవర్‌లోడ్‌కారణంగానే ఈప్రమాదం జరిగి ఉండవచ్చని అనుమానాలు పెరిగాయి.

# 2047కు ఏపిని నం-1 చేస్తా

>> ఇవ్వాలని నిర్ణయించారు. కొత్త పాలసీలో భాగంగా కేపిటల్ సబ్సిడీ పెంచ నున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు మహిళలకు అదనంగా ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై ప్రతిపాదించారు. 201823 పాలసీ కంటే మరింత మెరుగ్గా ఈ పాలసీ ఉండాలని ముఖ్య మంత్రి అధికారులకు సూచించారు. ఈ రంగంలో వచ్చే పెట్టుబడుల ద్వారా గ్రామస్థాయిలో పెద్ద ఎత్తున మహిళలకు ఉపాధి కల్పించ చవచ్చని సీఎం అన్నారు. కొత్త పాలసీ ద్వారా వస్త్ర తయారీలో పెట్టుబడులకు రాష్ట్రం ఉత్తమమైన వేదిక అవుతుందని సీఎం అన్నారు. పాలసీపై డ్రాఫ్ట్ పై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం దీనికి ఆమోదం తెలిపారు. రానున్న రోజుల్లో దీన్ని క్యాబినెట్ ముందుకు తీసుకురానున్నారు.2047 నాటికి మన దేశానికి స్వాతంత్రం వచ్చి 100 ఏళ్ళు పూర్తవుతాయని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా ఏపీలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి అన్నారు. అనాటికి తెలుగువారు దేశంలోనూ, ప్రపంచంలోనూ మొదటి స్థానంలో ఉండాలన్నదే తమ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. అంతేగాక తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని చెప్పారు. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను సంపన్న, ఆరోగ్య, సంతోషకర (Wealth, Health, Happy) రాష్ట్రంగా తీర్చిది ద్దాలన్నదే ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశంలో పాల్గొన్న అందరితో రాజ్యాంగ పీఠిక పఠనం చేయించారు. మరింత కసరత్తు తరువాత లెదర్ పాలసీపై ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల సెక్రటరీలు, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.

# 3 కీలక శాఖల కోసం షిండే పట్టు!

>> లోనే ఎమ్మెల్యేనాని, మహిళా ఓటర్లు, మరాఠాలు, ఒబీసిలు మహాయుతికే ఓటువేసారంటే తాను ప్రవేశపెట్టిన లాడ్లీ బెహనా స్కీంవల్లనేనని, అలాగే సహకార బోర్డుల్లో రిజర్వేషన్ వ్యవస్థ కూడా మహాయుతికి కలిసొచ్చిందని షిండే వివరించినట్లు సమాచారం. మళ్లీ తానే సీఎం అవుతానన్న నమ్మకంతోనే మహారాష్ట్రప్రజలు మహాయుతికి పట్టం కట్టారని, ఇపుడు ఒటర్లకు తప్పుడు సంకేతాలు వెళుతున్నాయని అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం. బిజెపి 132 సీట్లుగెలిచినందున సీఎం పోస్టు తమ పార్టీకి రాకపోవడం అంటే అంతకంటే మరో అవమానం మరొకటి ఉండదని ఫడ్నవీస్ కూడా వాదం చారని చెబుతున్నారు. అలాగానిపక్షంలో హోం, ఆర్థికం, రెవెన్యూ శాఖలు తమకే ఇవ్వాలని, ఫడ్నవీస్‌ను సీఎం చేసుకోవచ్చని షిండే డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.ఈ మూడు పోర్ట్‌ఫోలియోలు శివసేనకు ఇవ్వనిపక్షంలో తమ పార్టీ మహారాష్ట్ర అసెంబ్లీలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వంలోనూ ఉండదని, బయటినుంచి మాత్రమే మద్దతిస్తుందని కూడా అమిత్‌షాకు తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. దీనితో ఇపుడు షిండే బయటినుంచి మద్దతు ప్రతిపాదన తీసుకురావడంతో బిజెపికి మరింత చిక్కులు ఎదురవుతున్నట్లు తాజా సమాచారం తెలుస్తోంది. ఎటూ తేలకపోవడంవల్లనే షిండే తన స్వగ్రామానికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఎప్పుడు రాజకీయంగా ట్విస్ట్ ఏర్పడినా షిండే తన స్వగ్రామానికి వెళ్లిపో తుంటారని, తరచూ అలా జరుగుతుందని షిండే వర్గీయులే పేర్కొనడం గమనార్హం.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### ఆర్టీసి బస్సు బోల్తా: 9మంది దుర్మరణం, 25 మందికి గాయాలు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భండారా నుంచి గోండియా జిల్లాకు ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసి బస్సు అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో తొమ్మిదిమంది ప్రయాణికులు మృతిచెందగా మరో 25 మంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో బస్సును డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన ప్రాథమిక వివరాల ప్రకారం తూర్పు పరిధిలోని దవ్వా గ్రామం వద్ద హైవేపై వెళుతున్న ఆర్టీసి బస్సు మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బోల్తా పడింది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరగ్గానే డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఘటనపై ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ షిండే తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గోండియా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన ఆయన క్షతగాత్రులకు అవసరమైన వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. ఎవరికైనా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చించి ప్రభుత్వ ఖర్చుతోనే ప్రత్యేక వైద్యం అందించాలని సూచించారు. బస్సు ప్రమాద ఘటనపై బిజెపి సీనియర్ నేత దేవేంద్రఫడ్నవీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోండియా జిల్లాలోని సడక్ అర్జుని సమీపంలో చోటుచేసుకున్న ఘటన దురదృష్టకర మన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు అవసరమైన వైద్యం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధి కారులు ఘటనా స్థలానికి చేరుకున్నారని, సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు.



మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్‌కు దుర్గమ్మ చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఇఒ కెఎస్ రామారావు

# దుర్గమ్మ సన్నిధిలో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**ఇంద్రకీలాద్రి, నవంబరు 29, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులతో సహా దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాగా ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. వీరికి వేదాశీర్వచన మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం అందచేశారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎమ్ రత్నరాజు, ఆలయాధికారులు పాల్గొన్నారు.

# కుదిపేస్తున్న అదానీ

>> మొత్తం ధ్వజమెత్తారు. దేశం యావత్తుప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పెద్దలసభలో ఇలాంటిపరిణామాలు మంచి పద్ధతి కాదని ఈ వైఖరి ఎప్పటికీ ఆమోదనీయం కాదని పేర్కొంటూ ఛైర్మన్ రెండో తేదీకి అంటే సోమవారానికి వాయిదావేసారు. అదేవిధంగా లోక్‌సభలో కూడా ఇదే తీరు కొనసాగింది. సభ ప్రారంభంలోనే నిరసనలుచేస్తూ ప్రతిపక్ష ఎంపిలు వెల్‌లోకి దూసుకువచ్చారు. అదానీ వివాదం, యుపి సంభాల్ హింసపై చర్చలు జరపాలంటూ ఇండియా కూటమి పట్టుబట్టింది. కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీల ఎంపిలు సభలో పెద్దఎత్తున నినాదాలుచేస్తూ అదానీని ప్రభుత్వం రక్షిస్తోందని, తక్షణమే విచారణచేపట్టాలని, ముందు అరెస్టుచేయాలని పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాల సమయంలో రెండుప్రశ్నలను టేకప్ చేసినా పదినిమిషాలకే మళ్లీ సభను వాయిదావేసారు. పునఃప్రారంభం అయినప్పటికీ మళ్లీ అదే పరిస్థితి నెలకొనడంతో సోమవారానికి లోక్‌సభను వాయిదావేసినట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు. అమెరికాలో సాక్షాత్తూ న్యాయశాఖ అభియోగాలు నమోదుచేసినా కేంద్రప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని, తక్షణమే ఈ వ్యవహారంపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించడంతోపాటు జెపిసిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేసారు.

# తుఫానుగా మారనున్న వాయుగుండం

>> పయనించి నవంబర్30న మధ్యాహ్నం సమయంలో ఉత్తర తమిళనాడు పుదుచ్చేరి దగ్గర కారైకాల్ మహాబలిపురం తీరాల మధ్య, పుదుచ్చేరికి సమీపంలో తీరం దాటే అవకాశముందని పేర్కొన్నారు. తుపాను తీరందాటే సమయంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలువీచే అవకాశం ఉందన్నారు. తుపాను ప్రభావంతో ఏపీలోని నెల్లూరు చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు భారీ వర్షసూచనలు ఉన్నాయన్నారు.తుపానుకు పెంగల్‌గా నామకరణం చేశారు. కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక మిగిలిన అన్ని పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# విశాఖ డెయిరీ అవినీతిపై విచారణకు హౌస్ కమిటీ

>> 20న శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించడంతో ఈ కమిటీ ఏర్పాటుకు అడుగు పడినట్లు స్పీకర్ తెలిపారు.కమిటీ చైర్మన్: జ్యోతుల నెహ్రూ , కమిటీ సభ్యులు: బొండ ఉమామహేశ్వరరావు , వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కే.కె. రంగారావు, దాట్ల సుబ్బరాజు గార్లను నియమించారు. కమిటీ సమగ్ర విచారణ జరిపి, రెండు నెలల లోపు విచారణ పూర్తిచేసి నివేదికను సమర్పించాల్సిందిగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఇది ఒక కీలక అడుగుగా ఆయన అభిప్రాయపడ్డారు.

# పంచాయతీరాజ్‌లో ఎప్పటికప్పుడు ఖాళీల భర్తీ

>> న్నారు. ఇప్పటివరకు ఖాళీల భర్తీలో ఉద్యోగుల నియమాకంలో తీవ్ర జాప్యమవుతోంది. బేరం కుదిరేవరకు కమిషనర్ కార్యాలయంలో కీలక స్థానాల్లో ఉన్న కొందరు అధికారులు ఖాళీలను భర్తీ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు అధికారులు కొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ఉదాహరణకు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో వచ్చే ఏడాది ఏర్పడే పోస్టుల ఖాళీలపై ముందుగా నివేదిక సిద్ధం చేస్తారు. ఆయా ఖాళీల్లో పదోన్నతులపై నియమించబోయే ఉద్యోగులు అధికారులకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ల కమిటీ నుంచి ఆమోదం తీసుకుంటారు. ఉద్యోగ విరమణ ద్వారా పోస్ట్‌ఖాళీ అయిన స్థానంలో పదోన్నతిపై ఆ తరువాత స్థానంలోని వారిని నియమిస్తారు. ఈ విధంగా ఖాళీల భర్తీలో జాప్యాన్ని నివారిస్తారు.

# 7న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం: మంత్రి లోకేష్



**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యావ్యవస్థకే అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం)లో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ విద్యా, ఐటీ, మానవవనరు శాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానిస్తూ ఆయన లేఖ విడుదల చేశారు. ఈ సమావేశం పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది. ఇందులో వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ, సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకూ ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా..అంతా ఒకే పాఠశాలలో కాకుండా, వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చు. మీ పార్టీ జెండాలు, కండువాలు, రంగులు వేసుకుని రావొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. పాఠశాలలకు విరాళాలు ఇచ్చిన దాతలు, పాఠశాలల అభివృద్ధికి దోహదపడే పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా డిసెంబర్ 7న జరగబోయే మెగా పేరెంట్‌టీచర్ మీటింగ్ లో భాగం కావాలని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ ఇదే నా ఆత్మీయ ఆహ్వానం అని మంత్రి లోకేశ్ ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు.

# సంక్రాంతి తర్వాత జనం మధ్యలోనే..

>> బాబు ప్రభుత్వాన్ని ప్రజలు పోల్చి చూస్తున్నారని, ప్రతి ఇంట్లో ఈ అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఓటమితో నైరాశ్యంలో ఉన్న పార్టీ శ్రేణులకు భరోసానిస్తూ వైఎస్ జగన్ ఇలా మాట్లాడారు. మనలో పోరాట పటిమ సన్నగిల్లకూడదు. ప్రతిపక్షంలో ఉండడంతో కష్టాలు ఉంటాయి. నష్టాలు ఉంటాయి. కష్టకాలంలో ఉన్నప్పుడు మనకు ఒక పరీక్ష. కష్టమొచ్చిన సమయంలో నన్ను గుర్తు చేసుకోండి. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. బెయిల్ కూడా ఇవ్వలేదు. చివరకు ప్రజల అండగా ముఖ్యమంత్రి అయ్యా అని మాజీ సీఎం వైఎస్ జగన్ గుర్తుచేసుకున్నారు.భవిష్యత్ కార్యాచరణపై ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కీలక ప్రకటన చేశారు.సంక్రాంతి తర్వాత పార్లమెంట్ యూనిట్‌గా జిల్లాల్లో పర్యటిస్తా. ప్రతి బుధ,గురువారం జిల్లాల్లోనే ఉంటా. రెండు రోజుల కార్యకర్తలతో మమేకం అవుతా. పూర్తిగా కార్యకర్తలకే కేటాయిస్తా అని ప్రకటించారు. కార్యకర్తలతో జగనన్న. పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం అనే పేరుతో కార్యక్రమం నిర్వహిస్తాం అని వెల్లడించారు.

# 'కల్తీ' నెయ్యి బాధ్యులకు సిట్ నోటీసులు!

>>తోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసింది.ఇందుకు జులై 22,23,27తేదీల్లో ఆ డైరీకి షోకాజ్ నోటీసులు జారీచేశారు. సిట్ బృందం ఇప్పుడు చేపట్టే కీలక దర్యాప్తులో అక్రమాలు ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే. గత రెండేళ్ళలో కల్తీ నెయ్యితో లడ్డూప్రసాదాలు తయారీ జరిగినా ఎందుకు కనిపెట్టలేకపోయారనే ప్రశ్నలకు పోటు కార్మికుల నుండి సమాధానం రాబట్టిన సిట్ తదుపరి బాధ్యులను గుర్తించే పనిలో ఉంది.జంతువుల కొవ్వు పందికొవ్వు, గొడు కొవ్వు,చేపనూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తీసిన నూనె కలిపిన నెయ్యితో తిరుమల లడ్డూలు తయారుచేశారని గుజరాత్ ల్యాబ్ నివేదికలలో ఇప్పటికే వెలుగుచూడటం వరకు తిరుమల లోని ల్యాబ్‌లోని అధికారులుగానీ, పోటు కార్మికులు, మార్కెటింగ్ విభాగం ఎందుకు గుర్తించలేదనే కోణంలో సిట్ సమాచారం సేకరించింది.మరీ గత ఐదేళ్ళలో ఇంతకాలంగా కల్తీ నెయ్యి ట్యాంకర్లు తిరుమలకు చేరినాతిప్పిపంపకుండా ఎందుకు,ఎవరు అనుమతించారనే సమాధానాలు కోసం టిటిడిలో మార్కెటింగ్ విభాగం, పోటు విభాగం అధికారులను విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా తిరుమల లోని పోటులో బూందీ, లడ్డూ తయారీలో ప్రస్తుతం కీలకంగా ఉన్న ఉద్యోగులపై వేటు వేస్తారా? లేక గతడిప్యూటీ ఇఒ, ఎఇఒ స్థాయి అధికారులపై చర్యలు ఉంటాయా అనేది నెలకొన్న పెద్దట్విస్ట్.

## వారం - వర్జ్యం

తేది : 30-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
చతుర్దశి ఉ.10.30
విశాఖ మ.12.34
వర్జ్యం సా.4.52-6.35
దు.ఉ.6.29-8.02
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** కార్యరూపాన్ని ఏ మాత్రం సంతరించుకోవు. ముఖపరిచయస్థుల ద్వారా ఉపకరించే విషయాలను తెలుసుకొంటారు.

**వృషభం:** పెరుగుతున్న ధరలు, వనరులు రాబడి వంటి ఆర్థిక అంశాలు ఆలోచంప చేస్తాయి.విందు, వినోదాలు.

**మిథునం:** సంతాన క్షేమాన్ని వారి అవసరాను దృష్టిలో ఉంచుకొని కొంత ధనాన్ని వారిపేరు మీద మదుపుచేస్తారు.

**కర్కాటకం:** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెంపొందుతుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం:** అరచేత వైకుంఠం చూపి మిమ్మల్ని మోసగించాలనుకునేవారు భంగపడతారు.

**కన్య :** కట్టుదిట్టమైన ప్రణాళికలను రూపొందించు కోగలుగుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

**తుల :** ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. ప్రభుత్వపరమైన కార్యక్రమాలు సానుకూల పడతాయి.

**వృశ్చికం:** వెండి, బంగారం వంటి విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. విదేశీ పర్యటనలు.

**ధనుస్సు:** వ్యక్తిగత కుటుంబ సభ్యుల ఆరోగ్యంపైన దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మకరం:** విదేశాలలోని మీ వారి ఉన్నత స్థితి, వారు మీ పట్ల కనబరిచే ఆదరాభిమానాలు మిమ్మల్ని సంతోషపరుస్తాయి.

**కుంభం:** కుటుంబ సభ్యుల ప్రోద్బలం వలన ఒకరికి అయిష్టంగానే ఆర్థిక సహాయం చేయవలసి వచ్చే సూచనలు.

**మీనం :** ఒక వర్గంతో ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేసుకోవడానికి రాయబారాలను సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 29/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 345820
2nd Prize Rs.7000/- 03524
3rd Prize Rs.3500/-
04587 10818 26742 52066 52898
56705 57523 70546 82654 90497
4th Prize Rs.200/-
1170 2015 2459 3169 3631
3976 4836 6672 8796 9547
5th Prize Rs.100/-
0348 1437 2012 4279 5279
5294 5392 6567 8929 9841
6th Prize Rs.50/-
0044 1613 3873 5818 7590 8965
0120 1690 3887 5927 7611 9023
0208 1886 3888 5997 7627 9039
0289 1925 3912 6036 7782 9125
0627 1930 4030 6177 7806 9131
0716 1994 4207 6336 7854 9146
0732 2408 4281 6530 7922 9219
0802 2452 4393 6572 7958 9267
0808 2533 4582 6589 8010 9273
1114 2537 4603 6649 8121 9325
1118 2577 4787 6671 8153 9499
1234 2796 4943 6745 8188 9672
1317 2852 5004 6939 8342 9694
1318 2954 5007 6997 8494 9716
1367 3214 5381 7172 8539 9871
1418 3235 5585 7370 8736
1540 3419 5736 7588 8854

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 796745
2nd Prize Rs.7000/- 67586
3rd Prize Rs.3500/-
19983 21163 32757 39831 44278
48021 74878 77306 81661 95073
4th Prize Rs.200/-
0316 2444 5616 5873 6360
7394 7799 7935 8086 9937
5th Prize Rs.100/-
0223 1530 3948 5029 5663
6184 6767 6905 8612 8799
6th Prize Rs.50/-
0041 1498 3036 4929 7014 8752
0207 1499 3148 5159 7086 8878
0315 1555 3500 5323 7118 9043
0357 1611 3579 5451 7196 9072
0538 1784 3635 5661 7206 9183
0542 1889 3644 5667 7479 9229
0592 2007 3694 5869 7524 9323
0620 2016 3728 5909 7786 9345
0690 2029 3825 6052 7926 9359
0708 2167 3997 6100 7977 9365
0712 2207 4187 6173 8220 9477
0949 2343 4217 6320 8326 9586
1173 2353 4279 6642 8387 9636
1404 2438 4416 6693 8491 9695
1427 2576 4539 6855 8551 9700
1436 2728 4627 6924 8560
1442 2866 4665 6975 8597

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 786978
2nd Prize Rs.7000/- 21190
3rd Prize Rs.3500/-
13780 22456 37205 49355 49530
61252 67394 84052 90235 93778
4th Prize Rs.200/-
0022 0709 0959 2262 4054
6285 6755 7443 7682 8204
5th Prize Rs.100/-
0063 0544 0931 0953 2765
2856 3749 8152 8199 8356
6th Prize Rs.50/-
0090 1551 2816 4192 6537 8389
0102 1587 2826 4231 6596 8415
0344 1677 2851 4251 6703 8571
0373 1747 2958 4295 6726 8767
0409 1763 2994 4391 6808 8772
0618 1908 3005 4414 6927 8838
0721 1920 3127 4464 7167 8904
0793 1983 3151 4722 7295 8945
0858 2045 3227 4723 7303 8999
0999 2161 3264 4909 7311 9204
1013 2236 3314 4922 7358 9248
1077 2673 3553 4977 7363 9477
1095 2681 3565 5183 7439 9567
1156 2699 3598 5188 8088 9785
1392 2777 3765 5334 8117 9998
1453 2797 3888 5362 8125
1478 2805 4127 5501 8326

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 443819
2nd Prize Rs.7000/- 13933
3rd Prize Rs.3500/-
01163 04159 15918 17637 23498
51217 79221 88842 90028 94096
4th Prize Rs.200/-
0111 0535 1476 2372 4749
4905 5348 6629 7397 9178
5th Prize Rs.100/-
0211 1860 2065 2382 4264
4863 7964 8890 8990 9952
6th Prize Rs.50/-
0026 1553 2776 4308 6557 8147
0126 1584 2952 4355 6631 8188
0131 1599 3040 4383 7008 8256
0178 1733 3200 4384 7039 8297
0446 1771 3221 4502 7127 8381
0625 1915 3297 4637 7296 8557
0781 2015 3387 4712 7313 8607
0838 2017 3434 4853 7345 8624
0840 2063 3438 4890 7541 8857
0861 2078 3571 4898 7690 9075
0900 2142 3711 5103 7707 9132
1219 2259 3750 5255 7720 9141
1250 2318 3853 5418 7763 9458
1297 2419 3924 5571 7907 9621
1355 2581 4110 5871 8019 9830
1432 2647 4124 6181 8051
1449 2752 4303 6512 8123

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 737112
2nd Prize Rs.7000/- 35694
3rd Prize Rs.3500/-
02650 16405 52519 55644 62239
71284 78931 87802 88336 98288
4th Prize Rs.200/-
3370 3740 7324 7688 7705
7876 8145 8247 9329 9865
5th Prize Rs.100/-
0420 2609 4311 4768 5069
7711 8109 8146 8842 9831
6th Prize Rs.50/-
0018 1370 3387 5039 7385 8991
0087 1389 3600 5135 7636 9030
0171 1406 3662 5291 7655 9096
0215 1797 3680 5340 7659 9103
0330 1915 3792 5553 7691 9119
0440 2196 3908 5729 7792 9499
0627 2200 3923 5759 7883 9503
0667 2275 3930 5791 7930 9618
0675 2474 3953 5880 7978 9626
0699 2525 4048 6200 8150 9733
0818 2599 4088 6325 8303 9765
0895 2774 4140 6480 8410 9783
0952 2930 4179 6577 8640 9784
0954 3050 4290 6747 8670 9816
1037 3263 4565 6919 8923 9961
1221 3326 4608 7262 8965
1274 3356 4940 7376 8982

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 196588
2nd Prize Rs.7000/- 76402
3rd Prize Rs.3500/-
04386 09181 19884 33244 45034
56387 73378 85181 89269 99063
4th Prize Rs.200/-
0247 1667 2205 3298 4606
4877 5543 9226 9577 9669
5th Prize Rs.100/-
1237 2207 2976 5233 5726
5902 7714 8738 9274 9529
6th Prize Rs.50/-
0048 2041 3598 5173 7062 9084
0162 2166 3681 5193 7184 9129
0304 2167 3708 5351 7196 9250
0445 2168 3729 5417 7228 9257
0454 2447 3795 5610 7309 9267
0468 2534 3917 5690 7562 9418
0706 2658 3978 5825 7650 9426
0736 2672 4204 5829 7750 9483
1058 2707 4497 5899 7833 9613
1099 2777 4510 5951 7920 9646
1198 2934 4579 6088 8128 9750
1252 3037 4695 6279 8299 9767
1361 3038 4706 6316 8375 9879
1429 3217 4732 6351 8637 9963
1806 3241 4941 6624 8661 9968
1918 3258 4989 6710 8820
2011 3561 5007 6879 8848

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 315965
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
16274 36238 53600 54204 65936
81281 84052 88576 93577 95758
4th Prize Rs.200/-
0086 0870 2543 3243 3887
3954 8104 8167 8542 8871
5th Prize Rs.100/-
0156 1035 1393 2145 2190
4090 6094 7851 8440 8810
6th Prize Rs.50/-
0051 1299 2779 4728 6288 8307
0101 1348 2832 4896 6448 8397
0154 1508 2928 4944 6727 8537
0248 1533 3051 4984 6794 8574
0362 1633 3064 5047 6823 8638
0382 1711 3182 5118 6847 8652
0496 1915 3186 5365 6960 8731
0517 1960 3486 5416 7041 8861
0559 2062 3731 5461 7116 8864
0708 2076 3822 5646 7321 8877
0799 2138 3831 5815 7416 8980
0946 2341 3902 5893 7451 8991
0959 2351 3942 5921 7518 9581
0982 2365 4432 5942 7674 9889
1099 2471 4536 6206 7856 9991
1119 2649 4586 6239 8123
1297 2665 4612 6271 8182

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 447674
2nd Prize Rs.7000/- 52013
3rd Prize Rs.3500/-
04335 17246 22463 25177 25372
30030 57382 57887 60563 69939
4th Prize Rs.200/-
0042 2976 3549 4039 4136
6578 7424 7476 9634 9851
5th Prize Rs.100/-
3385 5885 6103 7122 8190
9082 9517 9601 9643 9658
6th Prize Rs.50/-
0037 1255 3033 4498 6351 8448
0136 1317 3282 4662 6544 8512
0247 1359 3296 4749 6647 8693
0317 1410 3384 4809 6745 8788
0330 1419 3456 4894 6860 8823
0446 1595 3577 4935 6890 8980
0648 1652 3612 5226 7010 8981
0670 2000 3789 5359 7056 9189
0730 2021 3801 5520 7063 9303
0782 2022 3885 5617 7175 9354
0797 2101 3988 5653 7461 9398
0901 2255 4070 5717 7530 9403
0957 2276 4166 5843 7612 9886
0979 2493 4245 5877 7763 9953
1048 2662 4292 5971 7771 9955
1102 2726 4436 5983 7932
1175 2943 4489 6218 8169

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 752259
2nd Prize Rs.7000/- 34313
3rd Prize Rs.3500/-
01795 08336 18785 20285 27770
44908 75758 93377 95736 98514
4th Prize Rs.200/-
3454 3966 4125 4312 5655
6635 7080 7149 8527 9624
5th Prize Rs.100/-
1695 4080 7229 8108 8328
8618 8970 8997 9208 9296
6th Prize Rs.50/-
0040 1278 3020 4444 6678 8081
0062 1301 3099 4567 6748 8225
0180 1355 3226 4616 6937 8411
0270 1444 3263 4816 7081 8414
0332 1852 3349 5032 7094 8495
0358 2125 3437 5238 7119 8702
0393 2139 3740 5316 7197 8943
0410 2213 3776 5318 7200 8969
0546 2295 3827 5730 7211 9103
0682 2502 3898 6077 7214 9139
0777 2534 4052 6200 7429 9318
0827 2672 4063 6268 7620 9376
0874 2750 4162 6277 7645 9504
0975 2933 4216 6305 7774 9518
1131 2963 4238 6413 7902 9652
1221 2984 4409 6529 7985
1223 3014 4429 6634 8017

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 638115
2nd Prize Rs.7000/- 57753
3rd Prize Rs.3500/-
02812 04139 23751 25646 25899
33460 36900 39324 46711 63468
4th Prize Rs.200/-
1292 2208 2915 3176 3760
4050 4651 5530 7833 8635
5th Prize Rs.100/-
1121 1737 3343 3788 4174
4517 6555 7046 7434 8528
6th Prize Rs.50/-
0102 1652 3505 5322 7359 8922
0185 1939 3577 5447 7473 8974
0202 1966 3583 5481 7627 9084
0251 2050 3769 5521 7634 9150
0471 2167 3819 5543 7721 9163
0487 2201 3887 5714 7927 9228
0498 2224 3910 5840 7947 9593
0504 2368 4206 6000 7964 9750
0538 2438 4360 6168 8118 9767
0708 2534 4438 6267 8248 9787
0763 2678 4556 6323 8406 9812
1092 2817 4564 6534 8514 9828
1330 3039 4683 6602 8577 9893
1364 3240 4864 6680 8690 9919
1376 3261 4971 6713 8836 9968
1408 3447 5106 6818 8857
1533 3483 5134 7111 8888

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 169817
2nd Prize Rs.7000/- 71816
3rd Prize Rs.3500/-
14849 25548 36530 47195 58298
58606 69349 71334 82200 93265
4th Prize Rs.200/-
0430 0641 0753 1631 1719
2724 2897 3128 3191 3574
5th Prize Rs.100/-
0434 0447 3126 3973 4883
5322 6105 6381 7288 9310
6th Prize Rs.50/-
0020 1949 3670 5379 7040 8749
0047 1954 3680 5450 7068 9001
0192 2012 3812 5562 7103 9018
0198 2037 3859 5687 7206 9157
0317 2100 3882 5701 7460 9199
0497 2423 3891 5864 7492 9204
0687 2551 3933 6155 7502 9216
0923 2643 3954 6256 7591 9220
1107 2778 3957 6302 7751 9256
1344 2822 4287 6365 8080 9353
1400 2862 4538 6397 8137 9509
1483 2870 4566 6407 8189 9589
1534 2913 4677 6578 8235 9895
1641 3171 4683 6605 8364 9974
1835 3446 4826 6622 8404 9985
1911 3568 4875 6666 8499
1917 3582 5231 6672 8619

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 292567
2nd Prize Rs.7000/- 81602
3rd Prize Rs.3500/-
13176 13642 24379 24887 35514
46432 57779 68775 79198 79613
4th Prize Rs.200/-
0480 1130 1467 3059 3834
5390 5779 6147 6774 6933
5th Prize Rs.100/-
0303 1127 1711 3066 4917
5563 5829 5863 6036 9628
6th Prize Rs.50/-
0171 1350 3758 5334 6893 8567
0259 1374 3837 5393 6902 8620
0472 1552 3866 5517 7058 8705
0568 1650 3951 5542 7329 8715
0592 1681 4003 5927 7362 8878
0718 2051 4118 6032 7470 8957
0819 2201 4190 6137 7536 9134
0823 2520 4429 6208 7558 9235
0847 2621 4445 6397 7695 9377
0980 2895 4516 6518 7843 9506
1074 2921 4527 6623 8070 9510
1114 3207 4554 6783 8163 9572
1202 3360 4793 6795 8211 9676
1216 3395 4819 6802 8255 9693
1218 3437 4824 6847 8428 9892
1259 3513 4976 6866 8455
1291 3518 5282 6890 8494

30-11Pg3exHMNWJQECK.qxd:30-11Pg3exHMNWJQECK.qxd 01/01/01 9:56 AM Page 1



# చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత , ప్రస్తుత సీఎం చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. సీఐడీ తరపున నేరుగా కోర్టుకు హాజరై వాదనలు వినిపించేందుకు కొంత సమయం ఇవ్వాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోరారు. దీంతో జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీశ్ చంద్రశర్మలతో కూడిన ధర్మాసనం విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని గతంలో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది.

# ఎన్‌డిపిఎస్ చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి: ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** డ్రగ్స్ తీసుకున్నాం సరఫరా చేసినా నేరమేనని ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ స్పష్టం చేశారు. ఏపీలోగంజాయి మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ పర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ను రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఆకే రవికృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు. డ్రగ్స్ గంజాయి నివారణపై అవగాహన అవసరం. నార్కోటిక్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ఎంత కఠినమైందో అందరికీ తెలియాలి. విద్యార్థులు, యువతకు త్వరలోనే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్నవారికి ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయి. రూ.2 లక్షలకు పైగా జరిమానా కూడా విధించే అవకాశముంది. ఒకసారి ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుంది అని వివరించారు.

# సీమలో ప్రారంభమైన రైల్వే పోస్టల్ బ్యాలట్‌ల పోలింగ్



**గుంతకల్లు రైల్వే,నవంబరు 29,ప్రభాతవార్త** మహిమాన్విత బారతావనిలో అత్యధికంగా పన్నెండు లక్షల మందికిపైగా కార్మికులు పనిచేసే రైల్వే మంత్రిత్వ శాఖలో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రక్రియను డివిజనల్ ప్రిసైడింగ్ అధికారి సుధాకర్,సహాయ ప్రిసైడింగ్ అధికారి జయశంకర్ చౌహాన్,డిపిఓ క్యాప్రిల్ అరోరాలు శుక్రవారం లాంచనప్రాయంగా ప్రారంభించారు. రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని 14,359మంది ఓటర్లు ఉండగా ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్‌కై 158మంది సిబ్బంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది,శిక్షణలో ఉన్న సిబ్బంది, రన్నింగ్,ఎస్కార్ట్,టిక్కెట్ చెకింగ్ సిబ్బంది,డిప్యూటేషన్‌లలో పనిచేస్తున్న రైల్వే సిబ్బంది తమ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా శుక్రవారం(ఈనెల 29)నుంచి డిసెంబరు 6వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్,ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్,కార్మిక సంఘాల ప్రతినిధులు మల్లికార్జున,రాజశేఖర్,ఎన్నికల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉంది

## - సమాచార ప్రజా సంబంధాల మంత్రి కొలను పార్థసారథి



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు హెల్త్ కార్డులు వంటి సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార ప్రజా సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు,ఇవ్వడమా, గృహాలు నిర్మించి రుణప్రతిపాదికని ఇవ్వడమా అనే విషయం ఆలోచిస్తున్నామని తెలిపారు.ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఒక స్థిరమైన ఆలోచనతో ఉన్నారన్నారు.గతంలో చంద్రబాబు జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల విషయంలో ఒక నిర్ణయం తీసుకున్నారన్నారు.ఇప్పుడు అదే విధానం అవలంభించే అంశం ఆయన పరిశీలిస్తున్నారన్నారు.జశుక్రవారం సెక్రటేరియట్ లో జర్నలిస్టు సంఘాలు సంఘాల నాయకులతో జరిగిన విస్తృత సమావేశాలలో జర్నలిస్టు సంక్షేమానికి సంబంధించి విస్తృతంగా చర్చించారు. త్వరలో అక్రిడేషన్ పాలసీ రూపొందించి అర్హులైన వారికి అక్రిడేషన్ తో సహా ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇల్లు కట్టించి ఇచ్చే విషయంలో ఆలోచన చేస్తామని పి ఎం ఏ వై 2.0 లో అర్హులైన వారికి ఇల్లు కట్టించి ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని దీనికి సంబంధించి ముఖ్యమంత్రి గారికి విన్నవించి ప్రభుత్వంలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. హెల్త్ కార్డులు అందించడం జర్నలి స్టులపై దాడులను నిరోధించడం ఇతర సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. పత్రికలు ప్రసార సాధనాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లడం ద్వారా సహకరించాలని కోరారు. సోషల్ మీడియా దుర్వినియోగాన్ని నిర్వహించడంలో దానిపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆరోగ్యకరమైన పరిస్థితులు సమాజంలో నెలకొల్పాలని మీడియా ప్రతినిధులను ఆయన కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనుచితంశాలను ప్రోత్సహించవద్దన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో జర్నలిస్టులను చేర్చాలనే ప్రతిపాదన కొందరు జర్నలిస్టులు తెచ్చారన్నారు. అయితే హెల్త్ కార్డు విధానం బాగుందనే వారు అధికంగా ఉన్నారన్నారు.హెల్త్ కార్డుకు సంబంధించి జర్నలిస్టుకు పూర్తిగా ఆర్థిక భారం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# హంగు ఆర్భాటాలకు దూరంగా సిఎం పర్యటన: మంత్రి పయ్యావుల కేశవ్



**రాయదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త:** రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలంలో నేమకల్లు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన హంగు ఆర్భాటాలు లేకుండా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నేమకల్లు గ్రామంలో ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యావేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యటన ముఖ్యఉద్దేశం రాష్ట్ర ముఖ్యమంత్రి సామాన్య ప్రజలతో మమేకమై ఆ గ్రామంలో నెలకొన్న సమస్యలను క్షుణంగా పరిశీలించి తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి పర్యటన ముఖ్యఉద్దేశమన్నారు. గతంలో ముఖ్యమంత్రి పర్యటనలు అంటే హంగు ఆర్భాటాలతో వేలాది మందిని జనాలను తరలించి వేల సంఖ్యలో డ్వాక్రా మహిళలను తరలించి అందుకు బిన్నంగా సాదా శీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి నెల ఫించన్ల పంపిణీ సందర్భంగా ఒక గ్రామం ఎంపిక చేసుకుని దేవాలయం వద్దో, రచ్చబండ వద్దో సమావేశం నిర్వహించుకొని ప్రజలతో సంక్షేమ పథకాలపై వారికి ఉన్న సమస్యలపై పూర్తిగా క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో అని తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రిని చూడటానికి వేలాది మంది తరలివస్తుంటే వారిని రావద్దని చెప్పడానికి ఇబ్బంది కరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి నెలలోనే సంక్షేమ కార్యక్రమాలైన ఫించన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి నెలలోనే ఫించన్లు రూ.7వేలు లబ్దిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. సంక్షేమం తోపాటు అభివృద్ధి పథకంలో భాగంగా గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన రోడ్ల మరమ్మత్తులను నిధులు విడుదలచేసి జనవరిలోగా గుంతలు లేని రోడ్లుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఇది పనిచేసే ప్రభుత్వమని , అభివృద్ధి సంక్షేమం సమానంగా తీసుకెళ్లే ప్రభుత్వమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన నియోజకవర్గం అభివద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తున్నారని, ఈ నేపథ్యంలో బైరవాణితిప్ప ప్రాజెక్టు, హెచ్చెల్సీ ఆదునీకరణ కోసం రూ.35కోట్లు నిధులు రాబట్టుకోవడంలో కృషి చేశారన్నారు. రాయదుర్గం అభివృద్ధి కోసం నేడు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కూడా ముఖ్యమంత్రికి సమగ్ర నివేధిక అందించనున్నట్లు, ఆయనే కాకుండా జిల్లాలోని మంత్రిలు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కాదులూరు మోహన్‌రెడ్డి తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పడంలో దిట్టగా నిలిచిన జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలి :షర్మిల

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి :** అదానీతో జగన్ ఒప్పందం రాష్ట్రంలోనే కాదు అంతర్జాతీయంగానూ చరిత్రే అని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో జగన్‌పై పలు అభియోగాలు చేసారు. రూ.1750 కోట్లు సీఎంకు ముడుపులు ఇవ్వడం చరిత్రే అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అబద్దాలను అందంగా అల్లినందుకు జగన్‌కు ఆస్కార్ ఇవ్వాలని తీవ్రంగా వ్యాఖ్యానించారు.సన్మానాలు కోరుకునే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు జవాబివ్వాలని డిమాండ్ చేశారు. యూనిట్ ధర రూ.2.14 ఉంటే జగన్ రూ.2.49 కు కొన్నారని పేర్కొన్నారు. ఎక్కువ ధర చెల్లించి కొన్నందుకు జగన్‌ను సన్మానించాలా ? అని ప్రశ్నించారు. అదానీ వద్దగుజరాత్ రూ.1.99 పైసలకే విద్యుత్ కొనుగోలు చేసింది. మీరు యూనిట్‌కు 50 పైసలు ఎక్కువ పెట్టి కొన్నారు. అదానీతో ఒప్పందానికి మిగిలిన రాష్ట్రాలు ముందుకు రాలేదు. ఆగమేఘాలపై ఒప్పందం చేసుకున్న జగన్‌ను సన్మానించాలా? సీఎంను వ్యాపారవేత్తలు గోప్యంగా కలవడం ఎక్కడైనా ఉందా? ఎవరూ కొనని విద్యుత్‌ను బంపర్ ఆఫర్‌గా ప్రకటించుకోవడం చరిత్రే. గంటల్లోనే కేబినెట్ సమావేశం పెట్టడం చరిత్రే . ప్రజాభిప్రాయం లేకుండా ఒప్పందాలకు ఆమోదం చరిత్రే . అదానీ కోసం అన్ని టెండర్లు రద్దు చేయడమూ చరిత్రే , ఒక వ్యక్తి స్వార్థం కోసం రాష్ట్ర ప్రజలపై భారం మోపుతారా? ప్రజల నెత్తిన రూ.1.67 లక్షల కోట్ల భారాన్ని మోపడం చరిత్రే. ప్రపంచమంతా మీ అవినీతి గురించి మాట్లాడుకోవడం చరిత్రే. ప్రపంచ అవినీతిపరుల జాబితాలో మీ పేరు చేరడం పెద్ద చరిత్రే. అమెరికాలో కేసులో తన పేరు ఎక్కడుందని జగన్ బుకాయిస్తున్నారు. ఏపీ సీఎం అంటే ఆనాడు జగన్‌మోహన్‌రెడ్డి కాదా అంటూ ప్రశ్నించారు.

# నేడే నదీహారతులు: ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహించే నదీ హారతులను నభూతో అన్నట్లు నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం సుధీర్‌రెడ్డి ఆలయ అర్చకులు, ఇఓ టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డితో కలసి స్వర్ణముఖి నదీ తీరాన ఏర్పాట్లును అక్కడి వాతావరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీరామమందిరం,రాఘవేంద్ర స్వామి మఠం మధ్యలో స్నానఘట్టాలకు సంబంధించి అపరిశుభ్రంగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ అధికారులకు పలు సూచనలు చేసారు. ఓ వైపు పరిశీలనలు సూచనలు మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనంతో భారీ వర్ష సూచనలతో అధికారులు బిక్కు బిక్కుమంటున్నారు. అయితే నదీ హారతులకు సంబంధించి మహిళల్లో ఉత్సాహం కనబడుతుంది. కార్తీక మాసం చివరి రోజు జీవనది స్వర్ణముఖి నదిలో దీపాలు వెలిగించుకొనుటకు దేవస్థానం అవకాశం కల్పించటంతో మహిళల్లో ఆనందం కనబడుతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్ర మాలు నదీ హారతులు. సాధా రణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్క ాలు నిర్వ హించటం ఆనవాయితి. కానీ శ్రీకాళహస్తీశ్వ రాలయానికి ఉత్తర వాహినిగా ప్రవహించే స్వర్ణముఖి నదిలో ప్రతి ఏడాది పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితిగా వస్తుంది.ఈ నేపథ్యంలో ఈ ఏడాది కొత్త ఇఓ టి.బాపిరెడ్డి, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు సారథ్యంలో నదీ హారతులు నిర్వహిస్తున్నారు. కాబట్టి భక్తులు మెచ్చె విధంగా మహిళలు నచ్చే విధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంత దూరం నుంచి అయినా భక్తులు నదీ హారతులు వీక్షించే విధంగా ఎల్ఇడి టివిలు, లేజర్‌బీంలను ఏర్పాటు చేయాలని దేశించిన ఎంఎల్ఏ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు ఇఓ ఎంఎల్ఏకు వివరించారు.ఇక భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎంఎల్ఏ మీడియాకు వివరించారు.ప్రతి పది అడుగులకు ఒక మఫ్టీ పోలీసు గస్తీ ఉంటుందన్నారు.ఈమేరకు జిల్లా ఎస్‌పి, స్థానిక డివైయస్‌పికి వివరించామని ఎంఎల్ఏ తెలిపారు. వాహనాలను పార్కింగ్ చేయటానికి ప్రత్యేక స్థలం కేటాయించినట్లు ఎంఎల్ఏ తెలిపారు.



నదీ హారతుల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# తిరుపతి సమాచారం

## లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో అంతా శుభం కలగాలి

### - ప్రత్యేక అభిషేకంలో అదనపు ఇఓ చౌదరి



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** మహిమాన్వితమైన లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి శుభాలు కలగాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. కార్తీకమాసం స్వాతితిరునక్షత్రం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో అలిపిరి నడకదారిలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆలయంలో మూలమూర్తికి ఉదయం పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, పసుపుతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని అలంకరించి కర్పూరహారతులు ఇచ్చారు. టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా పాల్గొన్నారు. తిరుమల ఆలయ పోటు పేష్కార్ మునిరత్నం,భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వయంగా చౌదరి భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు.

## డిసెంబర్ 11న గోవాలో నటి కీర్తి సురేష్ వివాహం

### -శ్రీవారి ఆశీస్సులు కోరానన్న నటి



**తిరుమల,నవంబర్ 29ప్రభాత వార్తప్రతినిధి:** త్వరలోనే తాను పెళ్ళిచేసుకోబోతున్నానని, డిసెంబర్ 11,12తేదీల్లో గోవాలో తన వివాహం జరుగుతుందని సినీనటి కీర్తిసురేశ్ ప్రకటించారు. పెళ్ళి ముహూర్త సమయం దగ్గరపడుతుండ టంతో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందు కోవడానికి వచ్చానని ఆమె తెలిపారు. తాను నటించిన బేబీజాన్ చిత్రం త్వరలోనే విడుదల కానుందని వెల్లడించారు. ఇటీవల కీర్తి పెళ్ళిపై వస్తున్న వార్తల గురించి మీడియాప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పష్టంగా సమాదానమిచ్చారు. గోవాలో తన వివాహం చిన్ననాటి స్నేహితుడు ఆంటోనీతో జరుగుతుందన్నారు. ఇప్పటికే తన కుటుంబం,పెద్దలను ఒప్పించినట్లు చెప్పారు. స్వామివారిని శుక్రవారం ఉదయం దర్శించుకుని ఆశీస్సులందుకోవడం శుభపరిణామమన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమల ఆలయంలోనికి ప్రవేశించిన కీర్తిసురేశ్ విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటితో అభిమానులు ఫోటోల కోసం ఎగబడ్డారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి

### - శాసనసభ ఉప సభాపతి రఘురామరాజు



**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవవ్ం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉండి ఎమ్మెల్యే, శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణమరాజు తెలిపారు. శుక్రవారం వేకువజామున ఆయన శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి అభిషేకసేవలో దర్శన ఏర్పాట్లు చేశారు.రంగనాయకులమండపంలో వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఉపసభాపతి హోదాలో తొలిసారిగా ఆయన శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది.

## తిరుమలలో జోరువాన



**తిరుమల,నవంబర్ 29 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో శుక్రవారం ఉదయం తిరుమలలో జోరువర్షం కురిసింది. గత రెండురోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. ఒక్కసారిగా జోరువానకురవడంతో భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో వాతావరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమలకొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు జెకె గ్రూప్ సుముఖత



సమావేశంలో మాట్లాడుతున్న కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి::** ప్రతిష్టాత్మక జెకె గ్రూప్ ప్రతినిధులు రాష్ట్రంలో ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గతంలో కర్ణాటక, తెలంగాణలో పెట్టుబడి పెట్టాలని జెకె గ్రూప్ బావించినప్పటికీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు సుముకత వ్యక్తం చేశారు. ఈరోజు సాయంత్రం సచివాలయంలోని ఐదో బ్లాక్ లో ఉన్న మంత్రి కార్యాలయంలో జెకె గ్రూప్ ప్రతినిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు ఉన్న అవకాశాలు, తాము స్థాపించాలని అనుకుంటున్న పరిశ్రమలకు అనువైన వాతావరణం, భౌగోళిక పరిస్థితులపై చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన భూమి అందుబాటులో ఉండటం, పెట్టుబడిదారులకు స్నేహపూర్వక ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ సూచన మేరకు వారు పుట్టపర్తి జిల్లా లోని ఏరో స్పేస్ పార్క్ లో తాము పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్క్ లో ఉన్న అవకాశాలు భౌగోళిక పరిస్థితులు, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల గురించి చర్చించి తాము ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడి పెట్టేందుకు సుముఖంగా ఉన్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరిశ్రమ శాఖ కార్యదర్శి యువరాజ్ ను జెకె గ్రూప్ ప్రతినిధులు ఏరో స్పేస్ పార్క్ లో భూమిని పరిశీలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని ఏరోస్పేస్ పార్కులో ఏర్పాటయ్యే పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఫిలిప్స్ ఇండియా గ్రూప్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం గల సిబ్బందిని తయారు చేసేందుకు తాము సుముఖంగా ఉన్నామని తెలియజేశారని మంత్రి వివరించారు.

# 'ఫెంగల్' తుఫానుతో భయాందోళనలో ప్రజలు!

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలు ఫెంగల్ తుఫానుతో వణికుతున్నాయి.ప్రస్తుతం ప్రకటించిన అల్పపీడనం తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ముందు నుంచి అప్రమత్తం చేస్తుండటంతో అధికారులు పరుగులు తీసి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల మొదటి వారమే బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను సమృద్ధిగా వర్షం కురుస్తుందని భావించిన రైతులకు నిరాశ మిగిల్చింది. అయితే ఫెంగల్ తుఫాను ప్రభావంతో శుక్రవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం అయినప్పటికి వర్షం జాడ తెలియలేదు. విపరీతమైన చలితో జనం గజ గజ వణుకుతున్నారు. మధ్యాహ్నం నుంచి అడపా దడపా వర్షం కురుస్తుంది. అయితే ఈ ప్రాంతాల్లో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో నవంబర్ సాధారణ సగటు వర్షపాత 332 మి.మిలు వర్షం కురవాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు సగం కూడా నమోదు కాలేదు.నెల శనివారంతో పూర్తి అవుతుంది. అయితే సాధారణంగా ఇక్కడ నవంబర్ వర్షపాతం చివరి మూడు రోజుల్లో కురుస్తుంది. ప్రస్తుతం బంగాళా ఖాతంలో అల్పపీడనంతో వర్షాలని ప్రకటించారు.ఈ అల్ప పీడనం అయినా కాపాడుతుందో లేదో అని రైతులు ఎదురు చూస్తున్నారు.

## అన్నదాతల అందోళన

అధ్వాన్నంగా మారిన రోడ్లు: శ్రీకాళహస్తి సత్యవేడు నియోజకవర్గాలో ఎటు చేసినా రోడ్లు ధ్వంసమయ్యాయి.గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లపై గతుకులకు తట్టెడు మట్టి పోయలేదు. దాంతో అధ్వాన్నంగా మారిన రోడ్లు వర్షాలతో తటాకాలుగా మారాయి.

శ్రీకాళహస్తిలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబిపురం మండలం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యాపాళెం, సత్యవేడు మండలాల్లో ఎటు చూసినా ధ్వంసమైన రోడ్లుతో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..

అన్నదాతల అందోళన: శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అక్టోబర్ మాసంలో సాధారణ సగటు వర్షపాతం నమోదు కాలేదు.దాంతో కొందరు నార్లు పోసుకోలేదు.

మరి కొందరు నాట్లు వేయలేదు. ఈ నెల 8 వ తేది నుంచి అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి.కానీ సాధారణ సగటు వర్షపాతం కూడా నమోదు అవుతుందో లేదో అని ఆందోళన చెందుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నెం.02/జెటిఓ.-1/2024-25, షార్ట్ కాల్ టెండరు ప్రకటన తేది: 26.11.2024
ప్రకాశం జిల్లా రహదారులు మరియు భవనముల శాఖ మార్కాపురం డివిజన్ 1 పని కోసం టెండర్ కోరబడుతున్నది. అంచనా వ్యయం: రూ.1.00 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ల కొరకు కార్యాలయము పని వేళల యందు సంప్రదించవలెను. టెండరు సమర్పించు చివరి తేది: 09.12.2024. ఫోన్ నెం.9440818993.
సం/-, కార్యనిర్వాహక ఇంజనీర్, రహదారులు & భవనముల శాఖ, మార్కాపురం.
DIPR.NO. 14719/CL/ADVT/1/1/2022-23 తేది: 29.11.2024

వార్త

నువ్వే కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.

-వార్డ్ బగెహాట్

# పొంచి ఉన్న భూగర్భజల సంక్షోభం!


నీటిని నీలిబంగారం అంటారు. వాస్తవంగా చెప్పాలంటే అసలు బంగారం కన్నా నీలి బంగారమే అత్యంత విలువైనది. గొంతు తడారి పోతున్న వ్యక్తికి కావలసిన గుక్కెడు నీళ్లు తప్ప బండెడు బంగారం కాదు. దురదృష్టం ఏమిటంటే ముఖ్యంగా వేసవిలో నీరు గగనమైపోతున్నది. వర్షాకాలంలో వానలు సమృద్ధిగా కురుస్తున్నా కొన్నిచోట్ల కుంభవృష్టి వానలకు వరదలు పొంగిపొర్లుతున్నా వేసవి వచ్చేసరికి నీటి కష్టాలు ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో భూగర్భమట్టాలు దిగజారిపోతున్నాయి.యేటేటా భూగర్భజల వినియోగం పెరిగిపోతుందనేందుకు ఊహించని రీతిలో కొత్తగా తవ్వుతున్న బోరుబావులను ఉదహరించవచ్చు. భూగర్భజలాల వాడకం ఎనభైశాతానికిపైగా వ్యవసాయానికి, పదిహేను శాతం పరిశ్రమలకు, తాగు నీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వినియోగం నానాటికీ పెరిగిపోతున్నా ఆ మేరకు భూగర్భజలాల పెంపునకు గట్టిప్రయత్నాలు జరగకపోవడం మట్టాలు భారీగా పడిపోతున్నాయి.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా భూగర్భజలాల వినియోగం అంతకంతకు పెరుగుతున్నది. మరోకపక్క గోదావరి, కృష్ణా, గంగా, కావేరి,యమున లాంటి జీవన నదుల నుండి కోట్లాది ఎకరాలకు సరిపడే నీరు నిరుపయోగంగా సముద్రాలపాలవుతున్నది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా యేటా దాదాపు మూడువందల ఘనపు కిలోమీటర్ల మేర భూగర్భజలాలను దేశంలో వినియోగించుకుంటున్నారు. భారతదేశంలో ఆరువేల ఐదువందల డెబ్బైరెండు భూగర్భ జలాల బ్లాకులు ఉండగా, వాటిలో మూడోవంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలను తోడేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగితా బ్లాకుల పరిధిలోకి చేరుకొని భూగర్భజలాలు మరింతగా అడుగంటిపోతాయి. దేశంలో బోరుబావుల సంఖ్య గత అరవైయేళ్లలో దాదాపు నూటయాభై రెట్లకుపైగా పెరిగింది. ఇంకా పెరుగుతూనే ఉన్నది. ఇందువల్ల సన్నకారు, చిన్నకారు రైతులు లాభపడిన మాట వాస్తవమే. అయినా నీటి సంరక్షణ పద్ధతి పాటించకుండా నానాటికీ బోరుబావులు అధికంగా ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తుందని భూగర్భ శాస్త్రనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ జలాలను వృధాచేయడం కూడా జరుగుతున్నది. పంజాబ్‌లో డెబ్బైశాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, తమిళనాడులో నలభైశాతంపైగా భూగర్భజలాలు వాడుతున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు దశాబ్దాల్లో దేశవనరుల్లో అరవై శాతంపైగా హరించుకుపోతాయని ప్రపంచబ్యాంకు గతంలో హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో యేటా నలభైలక్షల కోట్లలీటర్ల మేర భూగర్భజలాలు తోడేస్తుండడంతో సముద్రమట్టాల్లో దాదాపు ఐదు శాతం పెరుగుదల నమోదైందని గతంలో జరిగిన ఒక అధ్యయనంలోబయటపడింది. మరోకపక్క దేశంలో అధికశాతం జిల్లాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవి కావని కేంద్రప్రభుత్వం అంగీకరించడం కలవరపరిచే పరిణామం. గతంలో పార్లమెంటులోనే ఒకప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం254 జిల్లాల్లోని భూగర్భజలాల్లో ఇనుము, 224జిల్లాల్లో ఫ్లోరైడ్, 162జిల్లాల్లో క్షారత, 34జిల్లాల్లోని భూగర్భజలాల్లో పాషాణం స్థాయి అధిక శాతంలో ఉన్నదని వెలుగుచూసింది. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పరిస్థితిమరింత తీవ్రంగా ఉంది.ప్రధానంగా పాషాణంలాంటి లోహాలను భూగర్భజలాల నుంచి తొలగించడం కష్టంగా మారుతుందని అధికారవర్గాలుఅంగీకరిస్తున్నాయి. ఉచిత విద్యుత్ సరఫరా కూడా బోరుబావుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. చట్టాలు నిబంధనలు ఎన్నిఉన్నా అంతగా అమలుకాకపోవడంమరో కారణంగా చెప్పొచ్చు. కొన్నిపరిశ్రమలు ప్రధానంగా శీతల పానీయాలు,మద్యం తయారీ కంపెనీలు భారీస్థాయిలో భూగర్భజలాలు వినియోగించుకుంటున్నాయి. ఇంకొకపక్క దేశవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో వాడకం పెరిగిపోతున్నది. అదేస్థాయిలో వృధా కూడా అదుపు లేకుండాపోతున్నది. పాలకుల్లో చిత్తశుద్ధి, ప్రజల్లో అవగాహనలోపంకారణంగా భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతుందనే విమర్శలను కొట్టివేయలేం. భూగర్భజలాల మట్టాలను పెంపునకు దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. తెలంగాణ ప్రభుత్వం గతంలో మిషన్‌కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువుల్లో, కుంటల్లో పూడీకలు తీ యించి మరమ్మతులు చేయించడంతో చాలా ప్రాంతాల్లో భూగర్భజలాలు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు.కానీ అవి వాడుతున్న భూగర్భజలాల మట్టాలను భర్తీ చేయలేకపోతున్నాయి.అందుకే వేసవిలో తెలుగు రాష్ట్రాల్లో కూడా భూగర్భజలాల మట్టాలు గణనీయంగా పడిపోతున్నాయి. సాగునీటి సంగతి దేవుడెరుగు గుక్కెడు మంచి నీళ్లకోసం దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు పడరాని పాట్లుపడుతున్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాలబారిన పడుతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పటికైనా పాలక పెద్దలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు చేపట్టాలి. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలు చేసి అమలైపోతాయని చేతులు దులుపుకుంటే సరిపోదు. ఆ చట్టాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందు కు అవసరమైన సిబ్బందిని నియమించి పటిష్టమైన ప్రణాళికతో పర్యవేక్షణ చేయాలి.

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



షేక్స్‌పియర్

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో అలా కావడానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాలు రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న, రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాల కేంద్రాలలో ఇటీవల ఇద్దరు ఉపాధ్యాయులు మరణించారు. ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘాలు వేసవిలో శిక్షణాతరగతులు నిర్వహించాలని, అదీ కూడా నాన్ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించాలని ఎన్నోసార్లు విన్నవించాయి. కానీ ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తులను పట్టించుకోకుండా రెసిడెన్షియల్ విధానంలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. దీంతోఒత్తిడి,అనారోగ్య కారణాలతో ఉపాధ్యాయులు శిక్షణా కేంద్రాలలో చనిపోతున్నారు. రెసిడెన్షియల్‌శిక్షణా కార్యక్రమాలువద్దని కోరుతున్నప్పటికి ప్రభుత్వం మొండిగా నిర్వహిస్తూ ఉపాధ్యాయుల మరణాలకు కారణమవుతున్నది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### చదువుతోనే జీవితం

చదువుతోజ్ఞానంకలుగుతుంది,సమాజంలో గౌరవం పెరుగుతుందన్న నీతి వాక్యాలు సత్యదూరం కాకపోయినా డబ్బు సంపాదనకు ఇవే ముఖ్యమైనవికావు.అక్కినేని నాగేశ్వరరావు గారు విద్యలో రాణించలేకపోయినా నటనలో సరిపూర్ణతను సాధించి కీర్తిని గడించి కోట్లను కూడబెట్టుకున్నారు. ఇలా ఎన్నో రంగాలలో చదువులు లేకపోయినా రాణించారు. ఈ మధ్య సినీనటుల పారితోషికాలు ఎంతోవిని విస్తుపోయాము.అల్లుఅర్జున్‌నటన ఖరీదు సాక్షాత్తు మూడువందల కోట్ల రూపాయలట. తమిళనటుడు ఈ మధ్య రాజకీయ పార్టీని నెలకొల్పిన విజయ్ నటన విలువ రెండు వందల డబ్బై అయిదు కోట్లు.ఇలా పేరు పొందిన నటుల రెమ్యూనరేషన్లు వందల కోట్లలోనేఉన్నది. అంటే వీరు నటించిన సినిమాలు వేల కోట్లలో పాన్ ఇండియా పేరిట వసూలవుతున్నట్లేకదా.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### శాలువాల కప్పుడు కాలం!

ప్రస్తుతం రాష్ట్రంలో కండువాలు కప్పుడు తగ్గి శాలువాల కప్పుడు ఊపందుకుంది! అర్హతలేని వాళ్లకు పదవులు కట్టబెడితే నిబద్ధతలోపించి, బాధ్యత మరచి, పనికిమాలిన, పనిలేనివాళ్ల ఇళ్లకుపోయి మరీశాలువాలు కప్పుతున్నారు. ఈ కప్పుడు తంతుకి పరాయి రాష్ట్రాలకు, ఢిల్లీ వరకు కూడాపోతున్నారు!నేతలతీరు జుగుప్సాకరంగా మారింది.

-జి.ఆర్ కృష్ణ,ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రత్యేక రైళ్లు పేరుకే

దక్షిణమధ్య రైల్వే అనేక రైళ్లను ఏళ్లుగా నడుపుతున్నా నేటికీ 'ప్రత్యేకమే'. ఇవి పేరుకే 'ప్రత్యేకం'. రైల్వే స్టేషన్లో ఏ ప్లాట్‌ఫాంపైకి వస్తాయో చివరి నిమిషం వరకూ తెలియదు. తీరా రైలు వచ్చాక బ్యాగేజీ మోసుకుంటూ, పరుగెత్తుకుంటూ హడావుడిగా ప్లాట్ఫారంలు మారాలి.మార్గమధ్యంలోఎన్నిసార్లు ఆగుతుందో, ఆగినప్పుడు మళ్లీ ఎప్పుడు కదులుతుందో కూడా తెలియని పరిస్థితి. ప్రయాణికుడు అధిక చార్జీలు చెల్లించి మరీ ప్రయాణంలో ప్రత్యక్ష నరకం చూడాల్సిన పరిస్థితులు ప్రత్యేక రైళ్లలో నెలకొన్నాయి. దక్షిణమధ్య రైల్వే మాత్రం వివిధ రూట్లలో అనేక సంవత్సరాలుగా "ప్రత్యేక" పేరుతో రైళ్లను నడిపి అదనపు చార్జీలు వసూలుచేస్తుంది. ఈప్రత్యేక రైళ్ల ప్రయాణంలో అంతులేని జాప్యం అవుతుండటంతో పిల్లలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు.

-దాసం వెంకటరెడ్డి , ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

### న్యాయ విచారణ జరిపించాలి!

రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం సెకి సంస్థతో చేసుకున్న సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో అవినీతి జరిగినట్లు సామాన్యులకు సైతంఅవగతం అవుతుంది. ఇప్పటి వరకు పత్రికల్లో వస్తున్న సమాచారం పరిశీలిస్తే అసలు విద్యుత్ సరఫరా చేసేది అదానీసంస్థ మాత్రమే! కేంద్రప్రభుత్వ సంస్థ సెకి పాత్ర కేవలం కమిషన్ ఏజెంట్ అని స్పష్టమైంది.ఈ మేరకు జరిగిన అనుబంధ ఒప్పందాలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం కూడా లేనివైనం బయటపడింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, అవినీతికి పాల్పడిన నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలపై గిరిజన ప్రజలకు అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి. వారికి ప్రస్తుతం ఉన్న మౌలికవసతులు వారి జీవన విధానం, వారుచేస్తున్నవృత్తులు ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, వివిధసంక్షేమ పథకాలు,గిరిజన ప్రజల విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై అవగాహన అవసరం. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమపథకాలు వినియోగించుకునే విధంగా విద్యా వైద్యం పొందే విధంగా పరిశోధనలు జరిపించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జీతభత్యాల్లేని సేవలెన్నాళ్లు?

**పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవచేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏకోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు,కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూఏళ్లతరబడి సేవలు అందిస్తున్నకార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినే అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదనేది ఎన్నోసార్లు రుజువైంది.**

దామెర్ల సాయిబాబ

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలు అంటారు. పార్టీ జిల్లా స్థాయి సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణా తరగతులంటారు, పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు, బహిరంగ సభలకుజనాన్ని తరలించుకురావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా, జీతభత్యంలేని ఈ కంచిగరుడసేవ ఇంకెన్నాళ్లు అనుకునేవారి సంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువశ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నది సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇల్లు వళ్లూ గుల్ల చేసుకొంటున్నారు. ఏ నాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనేఉన్నారు.గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించినవారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా కూడా ఎదిగిన వారెందరో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులకు ఎదిగారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయకులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎందరో కార్యకర్తలు దశాబ్దాలుగా తరబడి పార్టీ జెండాలు మోస్తూ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తూ.చతప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషి చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా అనేది వారిలో ఉన్న తపన, ఆరాటం,ఆశ. కానీ పరిస్థితులు మారిపోయాయి. మొన్న జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో ఏమాత్రం యువకులకు ప్రాధాన్యత ఇచ్చారో తెలియంది కాదు. టిక్కెట్లు ఇచ్చిన కొద్దిమందిలో కూడా నేతల వారసులే తొంభై శాతం పైగా ఉన్నారు. ఇలా ఏ ఎన్నికలనైనా తీసుకోండి యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో నాయకులు ముందుపెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లో చెబుతున్నారు. రాజకీయ వారసులు రానురాను ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యేళ్ల తరబడి పార్టీ సేవలో మునిగి తేలుతున్న సామాన్య కార్యకర్తలకు భవిష్యత్తులో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు.పెద్ద పెద్ద పదవుల సంగతి దేవుడెరుగు గ్రామ,మండల స్థాయి పదవులకు కూడా ఈ సాంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవమేకావచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపిక చేసే రోజులకు కాలం చెల్లిపోయింది. గెలుపు గుర్రాల కోసమే అన్వేషణ.ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బాకాగా, బంటుగా వ్యవహరిస్తున్నారనే చూస్తున్నారు తప్ప ప్రజలకు,పార్టీకి అంకిత భావంతో పని చేసే వారిని పట్టించుకునే రోజులుపోయాయి. రాజకీయమే ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారింది. ఆర్థిక, అంగ

**ఒక్క మాట**

బలం ఉన్నవారు మాత్రమే ఈ విష వలయంలో నెగ్గుకురాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆ వైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రజలతో సంబంధంలేనివారు నేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితులు నెలకొన్నాయి.వార్డు మెంబర్‌గా కూడా పోటీచేసి గెలవలేనివారు రాజ్యసభ సభ్యులుగా ఎదిగి ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు.ఇదేదో కొత్త విషయం కాదు. అందరికి తెలిసిందే. కానీ ఈసంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలుమార్చే సంప్రదాయం పెరిగిపోతున్నది.ప్రత్యర్థి పార్టీలో ఉండి విమర్శలు కురిపించి తెల్లవారే సరికి పార్టీమార్చి అధికారం వైపు మొగ్గుచూపుతున్నారు. కప్పదాట్లకు కళ్లెం వేసేందుకు చట్టం తెచ్చారు. తాళం వేసితిమి గొళ్లెం పెట్టడం మరిచిపోయినట్లుగా ఉంది చట్టం పరిస్థితి. ఒక పథకం ప్రకారం ముందు చూపుతో చట్టాన్ని ఇలా చేశారేమోకానీ ప్రయోజనంలేకుండా పోతున్నది. కప్పదాట్లను కట్టడి చేయలేకపోతున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా జరుగుతున్న కప్పదాట్లను పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కలుగుతుంది. ప్రత్యర్థి పార్టీలో ఉంటూ తమ పార్టీని, నేతలను ఇష్టానుసారంగా, చివరకు వ్యక్తిగతంగా విమర్శించిన నేతలు రాత్రికిరాత్రే పార్టీని మార్చి తమ పార్టీలోకి వచ్చి, పదవులు వెలగబెడుతుంటే వారిని మోయాల్సిరావడం కొందరు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలాంటి దురదృష్ట పరిస్థితుల్లో శిక్షణలు, సిద్ధాంతాలు, మేనిఫెస్టోలు ఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ,ప్రజాసేవల గురించి శిక్షణఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ, పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూగోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి.కానీ ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండాపోతున్నారు. దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని ఎన్నికైన సీనియర్ నేతలు కూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరు నేతలు తమ వ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరికొందరు వారసులపై వాత్సల్యంతో వారినిఎన్నికల్లో దింపేందుకు తమవంతు కృషిచేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీల మార్పిడికి తెగబడుతున్నారు. ఇక సభ్యత్వ కార్యక్రమంటూ కార్యకర్తలతో అన్నిపార్టీలు చేయిస్తున్నారు. వాస్తవంగానే ఎంతమంది ప్రజలు పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. ఈ సభ్యత్వరుసుము ఎవరు కడుతున్నారు? నిజంగా పార్టీలో చేరుతున్నవారే కడుతున్నారా?వారి పేర్లపై మరెవరైనా కడుతున్నారా? తదితర అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించగలిగితే ఎన్నోవాస్తవాలుతెలుస్తాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొని ఉంది.ఇక క్రమశిక్షణ అన్నది చాలాపార్టీలు ఏనాడో మరిచిపోయాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి అది సంకేతమని సర్దిచెప్పుకుంటున్నా క్రమశిక్షణ నేతి బీరకాయలోని నీతి చందంగా మారిపోయింది.ఒక్క విషయం పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడేకదా అని సర్దుకుపోతే మళ్లీమళ్లీ ఇవిజరుగుతూనే ఉంటాయి.పార్టీ ప్రజల్లో చులకన అవుతుంది. ఇంటి దీపం అని ముద్దుపెట్టుకుంటే మూతికాలక తప్పదనే విషయం విస్మరించకూడదు. క్రమశిక్షణ విషయంలో విఫలమై ప్రజలకు దూరమైన పార్టీలు, నేతలెందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యంవచ్చింది. ప్రతి నాయకుడి పార్టీని కదలికలు ప్రవర్తన చర్యలు ప్రజలు వెయ్యికళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్టవేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన,వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు కొందరునేతలే. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ వారెవరో? వారి చరిత్ర ఏమిటో ప్రజలకు తెలియందేమీకాదు. ఇప్పటి కైనా రాజకీయ పార్టీలు ఆలోచించాలి.పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవచేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏకోణంలో చూసినా ధర్మంకాదు.కనీసం మార్కెట్ కమిటీలు,అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు,కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవులఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకుప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్ప దాట్లకు పాల్పడిన వారినే అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలాఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి.కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియందికాదు.కార్యకర్తలులేని పార్టీపునాదుల్లేని భవనంలాగాఎప్పటికైనాకూలిపోయి కనుమరుగు కాకతప్పదనేది ఎన్నోసార్లు రుజువైంది. •

# ఉధృతం అవుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. శాంతి చొరవకు ఒక్క భారత్ తప్పా ఏ దేశం ముందుకు రావడం లేదు. ఉక్రెయిన్ మాత్రంయుద్ధం ఆగిపోతుందనే ఆశతో ఉంది. కాని రష్యా ఖండాంతర దాడితో ఉక్రెయిన్‌ను బెంబేలెత్తించింది. దీనికితోడు ఉత్తర కొరియా సేనలు కూడా రష్యాకు బాసటగా నిలిచాయి. ఉత్తర కొరియా సేనలు రష్యాకు రావడంతో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. అమెరికా, ఉక్రెయిన్‌కు అండగా నిలబడటంతో రష్యా తెలివిగా ఉత్తర కొరియాను తెరపైకి తెచ్చింది. ఉత్తర కొరియాకు అమెరికా అంటే గిట్టదు. అందుకే పుతిన్ ఈ కార్యాచరణకు పూనుకున్నాడు. దానికి తగ్గట్లుగానే ఉత్తర కొరియా ఉక్రెయిన్‌పై దాడికి సహకరించింది. రష్యా ఎంత భయంకరమైన క్షిపణులు ప్రయోగిస్తే దానికి రెట్టింపుగా అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేసింది. వాటితోనే ఉక్రెయిన్ రష్యాపై దాడి చేస్తోంది. ఇలా దేశాలు అభివృద్ధిపై దృష్టి సారించకుండా, పౌరుల సంక్షేమం పట్టించుకోకుండా దేశ ప్రగతికి ఆటంకం కలిగిస్తున్నాయి. ఉత్తర కొరియా ఎప్పుడైతే రష్యాకు మద్దతు ఇచ్చిందో చైనా కూడా రష్యాకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవచ్చు. ఉత్తర కొరియా, చైనాలు అమెరికాతో నేరుగా యుద్ధం చేసే సాహసం లేక పరోక్షంగా ఉక్రెయిన్‌కు సహాయపడుతూ యుద్ధాన్ని మూడవ ప్రపంచ స్థాయికి తీసుకువెళ్ళారు. ఇది చాలా ప్రమాదకరం. చైనా, ఉత్తర కొరియాకు సరిపడని దేశాలు ఉక్రెయిన్‌కు సహాయపడవచ్చు. ఇది ఊహించని పరిణామం. ఇటీవలే ఉత్తర కొరియా సైన్యం మా ప్రాంతంలోని అతి పెద్దదైనా నిప్రో నగరంపై దాడి చేసింది. నిప్రో ఉక్రెయిన్‌లో అతిపెద్ద ప్రాంతం. దానిపై ఉత్తర కొరియా, రష్యా సేనలు మిళితమై దాడి చేసి పరిస్థితులను అస్తవ్యస్తం చేశాయి. ఇది మాకు తీరని నష్టం అని జెలెన్‌స్కి వ్యాఖ్యానించాడు. రష్యా ఒక వైపు శాంతికి మేము సిద్ధం అంటూనే ఇలా దాడి చేయడం, నిజానికి రష్యాకు యుద్ధం ఆపాలని, శాంతికి బాటలు వేయాలని తలంపు లేనేలేదు. రష్యా శాంతికి విఘాతం కలిగిస్తుందని, యుద్ధ విస్తరణే దానికి ముఖ్యమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వాపోయారు. ఒక ప్రక్క భారత్ చేపట్టే చర్యలు ఓ కొలిక్కి రావడం లేదు. ప్రస్తుత అమెరికా నేత బైడెన్ రష్యాకు వ్యతిరేకంగానే ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇస్తున్నారు. ఇదే యుద్ధ నివారణకు ఆటంకిగా తయారైంది. ఈ నిర్ణయంతోనే రష్యా భయంకరమైన క్షిపణి ప్రయోగించింది. రష్యా నిర్ణయం జెలెన్‌స్కికి ఆగ్రహం తెప్పించినట్లయింది. అంతటితో రష్యా ఆగక కివ్‌లోని అమెరికా కార్యాలయంపై దాడికి ఉపక్రమిస్తుందని పక్కా సమాచారంతోనే తమ కార్యాలయాన్ని అఘామేఘాలపై ఖాళీ చేసింది. ఇది ఇతర దేశాల కార్యాలయాల పై కూడా దాడి చేయవచ్చనే నెపంతోనే మిగతా దేశాలు కూడా తమ కార్యాలయాలను ఖాళీచేశారు. సంబంధాలు మెరుగుపరచుకోవాలనే సంకల్పంతో ఏర్పాటైనాకార్యాలయాలు ఇలా యుద్ధ భయంతో మూసుకుపోవటం శోచనీయం. వివిధ శిఖరాగ్ర సమావేశంలోను, దేశాలు పర్యటిస్తున్న నాయకులు తమ ప్రసంగాలలో అభివృద్ధే మా లక్ష్యమని చెప్పడం అంతా భూటకం అని తెలుస్తోంది. ఒక్క భారత్‌కే చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపిస్తోంది. ఏది ఏమైనా యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భయానకమే. నాయకులు పరిపాలనపై సమయం కేటాయించక దాడికి సమయం ఇచ్చి ఏ ప్రాంతంపై దాడి చేద్దామా అనే ఆలోచనతో ఉంటారు తప్పా ప్రగతి పట్టదు. అందుకే శాంతిని కాంక్షించే ప్రతి దేశం ముందుకు రావాలి. అందు నిమిత్తమే 2025, జనవరి 20 వ తేదీ అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేను అధికారంలోకి వచ్చిన తరువాత యుద్ధాన్ని ఆపి శాంతిబాట పట్టిస్తానని చెప్పడం గమనార్హం. ఆయన కృషి ద్వారా యుద్ధం తీవ్రంకాకుండ శాంతి ప్రక్రియకు మార్గం సుగమం అయితే అదే చాలు. ఇక యుద్ధం ఎంత మాత్రం ఉధృతం కాకుండా ట్రంప్ పైన గురుతరమైన బాధ్యత ఉంది. యుద్ధం ఆగిపోతే ప్రపంచ దేశాలు సైతం సంతోషిస్తాయి. ఆర్థికంగా బలపడతాయి. •

# రాజ్యాంగ నిర్మాతల ఆశలు అడియాశలేనా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్వతంత్ర భారతావనికి మూలస్తంభంగా మన రాజ్యాంగాన్ని భావిస్తాము. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించగా ప్రభుత్వాలకు కొన్నిఆదేశాలు కూడా ఇచ్చింది. ఈ మార్గదర్శకాలు లేదా ఆదేశాలు రాజ్యాంగం ప్రకటించిన పౌరులకు హక్కులైన ప్రాథమికహక్కులు కాపాడ్డానికి వాటిని సవ్యంగా అమలు జరపడానికి నిర్దేశింపబడినవి. నిర్దేశిక సూత్రాలు ఆర్టికల్ 38(2) ప్రకారం రాజ్యం లేదా ప్రభుత్వాలు ఆదాయ అసమానతను తొలగించాలి అందరికీ అవకాశాలు కల్పించాలి. ఈ అంశాలను పదేపదే సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు అనేక సందర్భాలలో పదేపదే నొక్కిచెప్పింది. అయినప్పటికీ దీనికి భిన్నంగా దేశంలో బ్రిటిష్ రాజ్యాన్నిమరిపించే విధంగా బిలియనీర్ల రాజ్యం మనదేశంలో సంస్థాగతమైనది. ఇప్పుడు మనదేశం ఒకవైపు బిలినియర్ల రాజ్యంగామరొకవైపు నిరుపేదల అధిక సంఖ్యలో ఉన్న దేశంగా ఉంది. వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం 2022 ప్రపంచ పేదలలో 14వంతు పేదలు మన దేశ ప్రజలే. అంతేకాకుండా ఈ ప్రపంచంలో ఎక్కువ ఆదాయ అసమానతలు ఉన్న దేశం కూడా మనదే. అమెరికా కన్నా బ్రిటన్ జపాన్ జర్మనీ సౌత్ ఆఫ్రికా కన్నా ఎక్కువ ఆదాయ అసమానతలు మనదేశంలో ఉన్నాయని ఆ రిపోర్ట్ తెలియజేసింది. ఉన్నత ఆదాయ వర్గాల ఒకశాతం జనాభా దగ్గర 22 శాతం జాతీయ ఆదాయం ఉండగా 10శాతం జనాభా దగ్గర 57శాతం జాతీయ ఆదాయం ఉన్నది. అల్పాదాయ వర్గాలు 50 దగ్గర ఉన్న ఆదాయాలు కేవలం 13శాతం మాత్రమే. ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం 2017లో 73 దేశ సంపద ఒక శాతం ధనికుల చేతుల్లోకి మాత్రమే పోయిందనీ తెలిపారు. వీరి దగ్గర 77దేశ సంపద ఉన్నట్లు అంచనా. బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారదోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలన్నీ చెదిరిపోతున్నాయి. దేశంలో డెమోక్రసీ ప్లూటోగ్రఫీ గా మారిందా? దేశ పాలనలో అవినీతిపరులు కోటీశ్వరులు మహా కోటీశ్వరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారా? ప్రజల ఆదాయాలు జాతీయ ఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నాయి. మధ్య తరగతి పేదలుకొనే వస్తుసేవలపై పన్నులు పెరిగిపోతూ కార్పొరేట్లు కట్టేపన్నులు మాత్రం తగ్గిపోతున్నాయి. బిలియనీర్ల రాజ్యంలో పేదలకు ఉచితలేగా? మార్చి 2024లో వరల్డ్ యూనిక్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధనా సంస్థ



వారు పరిశోధన పత్రాన్ని ప్రచురించారు. బ్రిటీష్ రాజ్యం నుంచి బిలియనీర్ల రాజ్యంగా భారత పరిణామం చెందుతున్నా దాన్ని వివరంగా తెలియజేసినారు. ఈ ప్రపంచ పరిశోధనా పత్రంద్వారా మన దేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6శాతం పొందగలుగుతున్నారు. ఇంకా చెప్పాలంటే 0.1శాతం ధనికులు మనదేశ జాతి ఆదాయాన్ని 10శాతం చేజిక్కించుకుంటున్నారు.ఇది ప్రపంచ దేశాలలోనే ఎక్కువ. ఇంకా సంపద విషయానికొస్తే 2022-23లో ఒకేఒక శాతం ధనికుల దగ్గర 40.1శాతం సంపద ఉన్నది.అల్పాదాయ వర్గాలైన పేదలు 50శాతం, మధ్య తరగతి వర్గాలవారు 40శాతం మాత్రమే. వారి సంపద క్రమంగా దేశంలో తగ్గిపోతున్నది పేదలు నిరుపేదలుగాను ధనికులు మరింత ధనవంతులుగా మారుతున్నారు.1991లో నూతన ఆర్థిక విధానాలు చేపట్టినప్పుడు ఇద్దరేఇద్దరు ఉన్న మన బిలియనీర్లు ప్రస్తుతం 334మందికి చేరారు. ఆనాడు ఆ ఇద్దరు బిలియనీర్ల ఆస్తుల విలువ 26వేల కోట్లు మాత్రమే. నేడు ఉన్న 334 బిలియనీర్ల ఆస్తులు విలువ 159లక్షల కోట్లు. ఈ విధంగా భారత రాజ్యాంగ నిర్మాతల ఆశలుఅడియాశలైనట్లే. ఆర్టికల్ 38(2), ఆర్టికల్ 39( సి) నిర్దేశిక సూత్రాలను మన పాలకులు నిరక్ష్యంచేసిన ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం ఆదాయఅసమానతలతో భారత్ ప్రపంచ దేశాలలో వెనుకబడిపోయినది. 1947లో దేశ తలసరి ఆదాయం250 రూపాయలు మాత్రమే నేడు ఒక లక్షాయాభై వేలరూపాయలుగా ఉన్నది. జాతీయ ఆదాయం మనదేశంలో పెరిగినందువలన తలసరిఆదాయం కూడా పెరిగినట్లు లెక్కలుంటాయి.కానీ ఆదాయం పొందనివారు దేశంలో 80కోట్లకు పైగా పేదలు ఉచితల వైపు పరు గులు పెడుతున్నారు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 2022 ప్రకారం 121దేశాలలో 107వ స్థానం మనది. దేశంలో 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలకు ఆరోగ్యవంతమైన పోషక ఆహారం లభించలేదు. నేడు అత్యంత అసమానతలతో కూడుకున్న దేశం భారత దేశం 157 దేశాలలో 95వ స్థానంలో ఉన్నదని ప్రపంచ ఫేస్‌బుక్‌లో వివరంగా తెలియజేసినారు.తాగేందుకు మంచినీరు కూడా లభించిన దేశాలలో మన దేశం 122 దేశాలలో 120స్థానంలోఉంది. ఐదుట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా దేశం ఎదుగుతున్నదంటే ఇలాపెరుగుతున్న ఆదాయాలు ఎవరిజేబుల్లోకిపోతున్నాయి? 75వ రాజ్యాంగదినోత్సవం జరుపుకుంటున్న మన పాలకులు దేశ ప్రజలు ఎలా ఉన్నారో పాలకులు సాధించిందేమిటో సామ్యవాదతరహా సమాజం ఏమైందోడెమోక్రసీ ప్లూటోగ్రాసిగా మారుతున్నదో లేదో పాలకులు పరిశీలించకుంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదం. ఆర్థికవ్యవస్థ వృద్ధిచెందినా తీరని ఆకలిబాధలు ఉన్నందున మన పాలకులు భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ముఖ్యంగా నిర్దేశిక సూత్రాలను పాటించడంలో పూర్తిగా నిరక్ష్యం చేశారని తెలుస్తున్నది. •

## ఎంపి చొరవతో ప్రత్యేక రైళ్ల నిలుపుదల

ఒంగోలు టౌన్, నవంబర్ 29, (ప్రభాతవార్త)



పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఇటీవల కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో రైళ్ల నిలుపుదల కోరడం జరిగింది. ఆ మేరకు జబల్‌పూర్-మదురై, తిరుపతి-జైపూర్ సూపర్‌ఫాస్ట్ స్పెషల్ ట్రెన్స్ ఒంగోలు రైల్వే స్టేషన్‌లో నిలుపుదలకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**ఎంపి మాగుంట పర్యటన...**

పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి శనివారం ఉదయం 8 గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుంటారు. 11 గంటలకు కలెక్టరేట్‌లో జరిగే దిశా కమిటీ సమావేశంలో పాల్గొంటారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో దివంగత పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొంటారు. 9.30 గంటలకు కలెక్టరేట్ వద్ద ఎయిడ్స్ అవేర్‌నెస్ ర్యాలీలో పాల్గొంటారు.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## ఆంధ్రాబ్యాంక్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఒంగోలు టౌన్, నవంబర్ 29, (ప్రభాతవార్త)



ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఒంగోలు రీజియన్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుడ్ న్యూస్ మినిస్ట్రీస్ అంధుల పాఠశాలలో విద్యార్థులకు విందు ఏర్పాటు చేసి బ్రెయిలి లిపి షీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎబిఆర్ఈఏ ఉపాధ్యక్షులు పి.కె.రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆంధ్రా బ్యాంక్‌ను స్థాపించారని, బ్యాంకుల జాతీయకరణతో ప్రభుత్వ రంగ సంస్థగా నిలిచిందని, యూనియన్ బ్యాంక్‌లో విలీనం అయ్యాక కూడా ఆ మహనీయుని స్మరించుకోవడం, ఆదే స్ఫూర్తిని నడవడం జరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో డిజిఎస్ సిబి రావు, ఇసి మెంబర్స్ యువి రత్నం, వి.పార్థసారధి, పి.ఆంజనేయులు, యుబిఐ సీనియర్ మేనేజర్ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పథకాలు సాధించిన పేస్ విద్యార్థులు





ఒంగోలు, (ప్రభాతవార్త)

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న ఏ.ఐ.డీ.ఎస్ విభాగానికి చెందిన పి. అబ్రహం నిక్సన్, ఆర్కె ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన జేఎన్టీయూకే అంతర్ కళాశాల బాక్సింగ్ పోటీలలో పాల్గొని 62 కేజీల విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. మరియు దీనిని రీజనల్ విభాగానికి చెందిన ఎం.కావ్య సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన జేఎన్టీయూకే అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని 55 కేజీల విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు ఈ సభలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ గారు గెలుపొందిన విద్యార్థులను అభినందించి కళాశాలలో టీం గెలుపులకే కాకుండా వ్యక్తిగత క్రీడలను ప్రోత్సహిస్తూ కళాశాలలో క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి గారు,డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు గారు, డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు గారు, డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ శ్రీమతి రూపాకేష్ గారు, విగాధిపతులు డాక్టర్ సుదీర్ చక్రవర్తి గారు,డాక్టర్ గిరిబాబు గారు మరియు ఫిజికల్ డైరెక్టర్లు అధ్యాపక అధ్యాపకేతారా సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ పథకం నిర్వహణపై మాగుంట ప్రశ్న

ఒంగోలు, (ప్రభాతవార్త)



దేశం, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా హై స్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్ధంగా ఉన్న గ్రామాలు, గత ఐదు సంవత్సరాలలో కేటాయించిన వాడిన నిధులు, లబ్ధిదారులు, అన్ని గ్రామాల్లో ఏర్పాటుపై చర్యలు, ప్రజల అవగాహనకు చేస్తున్న ప్రచార క్యాక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయక మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమాధానమిస్తూ.. గ్రామీణ, మారుమూల ప్రాంతాలలో సరసమైన ధరలకు హైస్పీడ్ ఇంటర్నెట్ బ్రాడ్ బాండ్‌సదుపాయం అందించడం భారత్ నెట్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. హైస్పీడ్ ఇంటర్నెట్ సేవకు సిద్దంగా ఉన్న గ్రామ పంచాయతీలు దేశం మొత్తంలో 2,14, 283 ఉండగా, ఏపీలో 12955 ఉన్నాయని, ప్రకాశం జిల్లాలో 718 ఉన్నాయని తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఏపీ రాష్ట్రానికి రూ.1,339.31 కోట్లు నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. ఈ పథకం కింద 24-10-2024 నాటికి దేశం మొత్తంలో 32,68,829 మంది లబ్ది పొందగా, ఏపీలో 93,216 ల్ది పొందారని, ప్రకాశం జిల్లాలో 4,816 మంది లబ్ది పొందారని తెలిపారు. ఏర్పాటు కాబడిన వాటిని బలోపేతం చేయుటకు మిగిలిన గ్రామాల్లో ఏర్పాటు చేయుటకు ఉద్దేశించిన సవరించిన భారత్ నెట్ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. గ్రామీణ గృహాలకు బ్రాడ్ బాండ్ సదుపాయానికి నిధులు సమకూర్చేదానికి భారత్ నెట్ ఉద్యామి పథకం ప్రారంభించడం జరిగిందని, ప్రజల అవగాహన పెంపుకు భారత్ నెట్ వినియోగంపై డిజిటల్ భారత్ నిధి, బీఎస్ఎన్ఎల్ అన్ని చర్యలు తీసుకుంటున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## విద్యార్థుల లాప్‌ట్యాప్‌లు అపహరణ-చేదించిన పోలీసులు

ఒంగోలు, (ప్రభాతవార్త)




నంద్యాల జిల్లా కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఒంగోలులోని క్విస్ కాలేజీ నందు బీటెక్ సెకండియర్ చదువుతూ మంగమూరురోడ్ నందు సుందర్ నగర్‌లో ఉన్న పవిత్ర హాస్టల్ నందు ఉంటూ చదువుకుండగా నిన్న ఉదయం వారి లాప్టాప్స్ రూమ్ లో పెట్టి కాలేజీకి వెళ్లి తిరిగి కాలేజీ నుంచి వచ్చి చూడగా ముగ్గురు విద్యార్థులు యొక్క మూడు లాప్టాప్స్ కనిపించలేదని గుర్తు తెలియని దొంగలు దొంగలించారు. వారి ఫిర్యాదు ఇవ్వడంతో ఎస్పీ ఉత్తర్వులు మేరకు కేసు నమోదు చేసి సిఐ ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రీను, కృష్ణ పావని, సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు పరిశీలించి గంటల వ్యవధిలోనే ముద్దాయిని గుర్తించి ముద్దాయి వద్ద నుంచి మూడు ల్యాప్టాప్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ప్రకాశం జిల్లా ఎస్పీ, తాలూకా పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వానిధి లబ్దిదారులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన

ఒంగోలు, (ప్రభాతవార్త)



ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారుల ప్రయోజనం కోసం స్వాధీనిధి స్వాభిమాన్ భీ పక్షోత్స వాల్లో భాగంగా యూనియన్ బ్యాంకు నుండి స్వానిధి లబ్దిదారులకు రుణాలు పంపిణీ చేయడమైంది. డిజిటల్ ట్రాన్స క్షన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్‌రీజనల్ ఆఫీస్ నుండి చీఫ్‌మేనేజర్ సాంబశివరావు పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న ప్రతిస్వానిధి లబ్దిదారులకు డిజిటల్ జర్నీ ద్వారా వెంటనే రుణాలు మంజూరు చేస్తామన్నామన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరక్టర్ తేళ్ళ రవికుమార్ మాట్లాడుతూ వీధి విక్రయదారుల సమగ్రాభివృద్ధి, సాధికారిత ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం స్వానిధి పథకంను అమలు చేస్తుందన్నారు.

## స్వచ్ఛభారత్ చేపట్టిన నాగులుప్పలపాడు పోలీసు సిబ్బంది

నాగులుప్పలపాడు, నవంబర్ 29, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎస్సై శ్రీకాంత్ చేపట్టారు. ఉదయం నుండి స్టేషన్ ఆవరణలో స్వచ్ఛభారత్‌లో భాగంగా స్టేషన్ పరిధిలోని పరిసరాలు శుభ్రతతో ఆవరణంలో సిబ్బందితో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. మునుపెన్నడూ లేని విధంగాపోలీసు స్టేషన్‌లో పిచ్చిచెట్లతో నిండి ఉండటంతో అవన్నీ తొలగించి నూతన శోభకు శ్రీకారం చుట్టారు. గ్రామస్తులు ఎస్సై శ్రీకాంత్‌ను అభినందిస్తున్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావేదిక







**- సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు నిర్మాస్తాం,**
**'- ఉపాధి హామి నిధులతో ప్రతి ఒక్కరికి పని కల్పిస్తాం**
**- ప్రభుత్వ పథకాలలో అవినీతిని సహించం, తప్పుచేసిన వారిని ఎంతటి వారైనా వదిలిపెట్టం - మంత్రి గొట్టిపాటి**

కొరిశపాడు, నవంబరు 29, (ప్రభాతవార్త)

ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడానికి నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కొరిశపాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల ఆర్‌డిఓ టి. చంద్రశేఖర్ నాయుడుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం రాళ్ళపై బొమ్మలు ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్ళబుచుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. రి సర్వే పేరుతో అనేక అవకతవకలకు పాల్పడి రైతుల భూములను రికార్డులను సరిగా నమోదు చేయక, అనేక ఆక్రమాలకు పాల్పడిందన్నారు. రైతులు తమ భూములను అమ్ముకోలేక బ్యాంకు రుణాలు పొందలేక అనేక అవస్థల పాలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అవకతవకలను సరిదిద్దుతానికై త్వరలోనే రెవెన్యూ సదస్సు లు నిర్వహించి వాటిని పరిష్కరించడానాఇక కృషి చేస్తున్నమన్నారు. ఇలా సమావేశాలు నిర్వహించి కొన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నవారు ఇంకా ఆయన గత ప్రభుత్వం 2014-19లో గృహ నిర్మాణం చేపట్టిన కొందరికి బిల్లులు మంజూరు చేయక లేక పోవడంతో అసంపూర్తిగా మిగిలిపోయాయి అన్నారు. 2019 నుంచి 2024 దాకా అధికారం చలాయించిన గత ప్రభుత్వం గృహనిర్మాణాలు చేపట్టక నిర్లక్ష్యం వహించింది అన్నారు. తమ ప్రభుత్వం గతంలో నిర్మాణాలు చేపట్టి అవస్థలు పడుతున్న లబ్దిదారులు ఏ పార్టీవారైనా వివక్ష చూపకుండా గృహ నిర్మాణానికై బిల్లులు మంజూరు చేయమని అధికారులకు అదేశించారు. ఈ సందర్భంగా వివరాలకై హౌసింగ్ డిఈ ఉన్నారా, అని అదేశించగా ఎఈ నటరాజ్ రాలేదని సమాధానం ఇచ్చారు, కనీసం ఇలాంటి కార్యక్రమానికైనా డిఈ హాజరు కావాలని ఇక ముందు ఇలా జరగకుండా చూడాలని ఎఈ ని అదేశించారు. ఉపాధి హామీ నిధులు ఎంత కావాలంటే అంత అందించామని, కూలీలు చేత ఎన్ని ఎక్కువ పనులు చేయిస్తే మనకు నిధులు అంత ఎక్కువగా కేంద్రం నుంచి వస్తాయని, ఆ దిశగా పనులు చేపట్టాలని ఏపిఓను అదేశించారు. అలాగే కూలీల హాజరు విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని దొంగ హాజరు నయోదు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం సస్పెండ్ కూడా చేస్తామని హెచ్చరించారు. అలాగే పశువుల షెడ్లకై సబ్సిడీతో మండలంలో 40 యూనిట్లు మంజూరు చేశామని, అవి అవకతవకలో లేకుండా పూర్తయితే భవిష్యత్తులో మండలంలోని అన్ని గ్రామల వారికి అడిగినన్ని పశువుల షెడ్లు మంజూరయ్యాలా కృషి చేస్తా అన్నారు. గ్రామాలలో మూడు కోట్ల 50లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువలు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కాలం గడవముందే నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలో నర్వీర్యం చేయగా ఉప ముఖ్యమంత్రి కృషితో నేరుగా పంచాయతీలకే నిధులను అందిస్తున్నామన్నారు. మండలంలోని పంచాయతీలకు కోటి 23లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, వాటిని ప్రాముఖ్యత పనులకు కేటాయించి నిర్మాణాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూడమనాలని గ్రామ నాయకులకు అదేశించారు. అంతేకాక సిసి రోడ్లు నిర్మాణం పూర్తికాగానే సైడ్ కాలవలు నిర్మించేలాగా ప్రణాళికలు చేపట్టాలన్నారు. గ్రామాలలో శానిటేషన్ త్రాగునీటికి పంచాయతీ నిధులతో చేపట్టాలని, అధికారులకు అదేశించారు. వ్యవసాయశాఖ గురించి ఆ శాఖ ఏఈ శ్రీనివాసులను పంటలకు ఇన్సూరెన్స్ గురించి అరా తీశారు. ఆయన రైతులు ఎక్కువగా అయిల్ ఇంజన్లు స్పెయర్లు అడుగుతున్నారని మంత్రి దృష్టికి తేగా ఆశాఖ మంత్రితో మాట్లాడి నియోజకవర్గానికి మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. మండలంలో రిసర్వే జరిగిన గ్రామాలలో కొందరి రైతుల పేర్లు తప్పుగా నమోదు అయ్యాయని, ఒకే సర్వే నంబరులో 40మంది దాక పేర్లు విస్తీర్ణంలో అవకతవకలుగా నమోదు అయ్యాయని, పిచ్చుకలగుడిపాడు రైతులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో ఆర్డిఓ స్పందించి మండలంలో రిసర్వే జరిగిన గ్రామాలలోని తప్పులను 35శాతం దాకా సరిదిద్దామన్నారు. డిసెంబరు 15నాటికి పూర్తిగా రికార్డులను ప్రక్షాళన చేసి సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. సిడిపిఓ కృష్ణకుమారి నుంచి మండలంలోని అంగన్‌వాడీ కేంద్ర భవనాల గురించి వివరాలు అడుగా మండలంఓని 57 అంగన్‌వాడీ స్కూల్ ఉన్నాయని, వీటిలో 14 శాశ్వత భవనాలు ఉన్నాయని, ఇంకా 40కేంద్రాలకు స్థలాలు కేటాయించి, భవన నిర్మాణాలు చేపట్టాలని కోరగా అంగన్ వాడీ కేంద్రాలకు స్థలాలు ఊరికి దగ్గరగా వుండేలా చూడాలని తహశీల్దార్‌ను అదేశించారు. ఆలాగే ఆర్‌డబ్యూఎస్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డ్రింకింగ్ వాటర్ అన్ని గ్రామాలకు సరఫరా అయ్యేలా చూడాలని అదేశించారు. మండలంలోని అన్నీ శాఖల అధికారులను ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి వారు సంతృప్తింగా వెళ్ళేలా చూడాలని అధికారులను అదేశించారు. ముఖ్యమంత్ర చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అవినీతి రహితంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ. గత ప్రభుత్వ విధ్వంసాన్ని సరిదిద్దుతూ పరిపాలనలో క్రొత్త పుంతలు తొక్కుతూ కృషి చేస్తున్నామని తెలియజేస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్‌డిఓ తుమాటి చంద్రశేఖర్ నాయుడు, తహశల్దార్ జివి సుబ్బారెడ్డి, ఎంపిడిఓ రాజ్యలక్ష్మి, సిడిపిఓ కృష్ణకుమారి, విద్యుత్‌శాఖ ఈఈ మస్తాన్‌రావు, ఎంపిపి ప్రసన్నకుమారి, జడ్‌పిటిసి తుళ్ళూరు వెంకట రమణలతో పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## మత్స్యశాఖలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

ఒంగోలు, (ప్రభాతవార్త)



జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర మేరి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మత్స్యశాఖలోని అభివృద్ధి కార్యక్రమాలపై ఆ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని పాలేరు, ముసి నదులు సముద్రంలో కలిసే ప్రదేశంలో పూడిక తీత పనులపై, సింగరాయకొండ మండలం పాలక గ్రామంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌ను నిర్మించుటకు నిర్మాణ పనులు, కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులలో ప్రస్తుత స్థితిగతులపై సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆక్వాసాగు వివరాలు రైతులు వినియోగిస్తున్న నాణ్యమైన మేత, రసయనాలలో నిషిద్ధ యాంటీబయాటిక్స్ రహిత సాగు పద్దతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యాంటీబయాటిక్ నిర్మూలించే విధంగా తగు చర్యలు చేపట్టుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సి ందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, మత్స్యశాఖ మండల స్థాయి అధికారులతో పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, (ప్రభాతవార్త)





ఒంగోలులో శుక్రవారం నిర్వహించిన పలు కార్యక్రమాలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని 30వ డివిజన్ నందు 32 లక్షలతో నిర్మించిన ఆరామ క్షేత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని హోటల్ వైప్యాలెస్ నందు పావులూరి మనోజ్‌కుమార్ కుమార్తె ఓణీల వేడుకల్లో పాల్గొ న్నారు. ఒంగోలు నగరంలోని పేర్నమిట్ట నందు ఇటీవల మరణించిన ఈదర మహేశ్వరరావు కుటుంబ సభ్యుల పరామర్శి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని ముక్తినూతలపాడు గ్రామం నందు ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కొమిటినేని విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒంగోలు నగరంలోని కొప్పోలు నందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

నాగులుప్పలపాడు, నవంబర్ 29, (ప్రభాతవార్త)



నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలో వరి పంటలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి బి.వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వరి పంటలో నారుమడిలో ఉల్లికోడు రాకుండా 160 గ్రాములు కార్బో ఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలని సూచించారు. ఆఖరి దుక్కిలో 20 కేజీలు జింక్ సల్ఫేట్ వేసుకున్నట్లయితే ప్రధాన పొలంలో జింకు లోపం రాకుండా ఉంటుందని తెలియజేశారు. భాస్వరం సంబంధించిన ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలని, పైపాటుగా వేయకూడదని తెలియజేశారు. రమేష్‌బాబు మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమంలో సమగ్ర యాజమాన్య పద్దతులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

**- మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం**


మద్దిపాడు, నవంబర్ 29, (ప్రభాతవార్త)



రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులలో ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుందని జేడీ శీలం పేర్కొన్నారు. శుక్రవారం నాడు సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం మద్దిపాడు మండల కేంద్రంలో సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పాలపర్తి విజేష్ రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, పీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం పాల్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జేడీ శీలం మాట్లాడుతూ నియోజకవర్గ మండల నాయకులతో రానున్నటువంటి రోజుల్లో పార్టీ సంస్థాగత నిర్మాణానికి ఆయన దిశానిర్దేశం చేశారు. ఒక నెల వ్యవధిలో మండల పార్టీ కమిటీలు వేయాలని ఆదేశించారు. ప్రస్తుతం మండలానికి ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ సభ్యులు డిసెంబర్ 11వ తేదీ లోపల అన్ని గ్రామాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వివరాలు సేకరించాలని తెలిపారు. ఈనెల 27వ తేదీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అసెంబ్లీ కోఆర్డినేటర్స్ మీటింగ్స్‌లో ఇచ్చిన ఆదేశాలనునాయకులకు వివరించారు. మహారాష్ట్రలోని ఒక గ్రామ ప్రజలు తమ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశామని అయినా కూడా ఒక్క ఓటు కూడా వారి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి పడినట్లు కౌంటింగ్‌లో రాలేదని వారు ఆందోళన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఓటు హక్కును కాపాడుకునేందుకు గ్రామ స్థాయి వరకు కూడా ప్రజలను చైతన్య పరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాలపర్తి విజేష్ రాజ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కూడా క్యాస్ట్ సెన్సెస్ జరగాలని అన్నారు. క్యాస్ట్ సెన్సెస్ జరిగితేనే ఎస్సీలు, ఎస్టీలు అలాగే బీసీలు ఆర్థికంగా సామాజికంగా ఎంత వరకు ఎదిగారు అనేది తెలుస్తుందన్నారు. దానిని బట్టి ప్రభుత్వం సరైన పథకాలు అమలు పరిచి వెనుకబడిన వర్గాలను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ఒంగోలు డెయిరి విషయాలన్ని ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని, త్వరలోనే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు డెయిరి తిరిగి ప్రారంభించే విధంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఒంగోలు డెయిరి కంపెనీ ఆక్ట్ నుండి కోఆపరేటీవ్ సొసైటీ ఆక్ట్ కిందకి మార్చి, 35వేల మంది పాడి పరిశ్రమ రైతులకు న్యాయం చేయాలని అన్నారు. గడ్డం పాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో అలాగే మండల స్థాయిలో బలమైన పార్టీ కమిటీలను వేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, యువకులకు అలాగే మహిళలకు కూడా పార్టీలో అవకాశాలు కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణయ్య, నియోజకవర్గ సీనియర్ నాయకులు తుమ్మల సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు పులిపాటి రాఘవులు, మద్దిపాడు మండల సీనియర్ నాయకులు నట్టే సుబ్బారావు, చీమకుర్తి మండల మాజీ అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, నాగులుప్పలపాడు మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు దేవరకొండ నాగేశ్వరరావు, నాయకులు నల్లూరి రమేష్, రంజిత్, శేషాద్రి, కాలేషా, అంజయ్య, చిరంజీవి, విద్యా సాగర్, గూడూరి ఆదినారాయణ, తెలగతోటి అజయ్, మద్దిపాడు మండల నాయకులు పోకూరి రామకృష్ణ, గురుబాబు, యలమంద, తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు సంరక్షణ సేవలపై సమావేశం

ఒంగోలు, (ప్రభాతవార్త)



జిల్లా వైద్య, ఆగ్యోశాఖ కార్యాలయంలోని జల్లా వైద్యఆరోగ్య శాఖఅధికారి ఛాంబర్‌లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మాత శిశు సంరక్షణ సేవలపై డీఎంహెచ్ఓ, డీసీహెచ్ఎస్, సూపరింటెండెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటి వరకు సాధించుకున్న ఉన్న ప్రసవాలు, లక్షణాలను అనగా నెలకు రెండు వేల ప్రసవాలను, ప్రతి నెల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధించుట ఆచరణ ప్రణాళికను జనాభా, ఈడీడీ లేఖ ఈఎలనవ ప్రకారం తయారు చేయాల్సి ందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పద్మజ, జామున, సూరిబాబు, సంధ్యారాణి, వాణిశ్రీ, డీపీఎంఓ పి.డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో గోశాలకు వరిగడ్డి వితరణ

**అద్దంకి , నవంబరు 29,ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయులు నాగయ్య మాస్టార్ మరియు రోటరీ మిత్రుల సౌజన్యంతో శుక్రవారం హరిహర గోశాలకు ఒక ట్రక్ వరిగడ్డి వితరణ చేయడమైనది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ మనకు అన్ని విధాలా ఉపయోగపడే గోవు జాతిని మనం సంరక్షించుకోవాలని, అందుకే రోటరీ ద్వారా గోశాలకు గోగ్రాసం అందిస్తున్నామని, అలాగే అన్ని వర్గాల వారు గోశాలకు సహాయ సహకారాలు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, గాడేపల్లి దివాకర్ దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ

**బల్లికురవ, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో జరుగుతున్న ఆధార్ నమోదు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ కుసుమ కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రానికి వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది పనిచేయాలన్నారు. ఆధార్ నమోదు కోసం వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వైసీపీ కార్యకర్త కుడారి నారాయణను పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఇన్‌ఛార్జీ దద్దాల

**హనుమంతునిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



ఇటీవలప్రమాదంలో గాయపడిన హనుమంతునిపాడు మండలం కిష్టంపల్లి పంచాయతీ తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త కుడారి నారాయణను కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షులు సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం,సీనియర్ నాయకులు గాండ్లపిరతన ఆదినారాయణ రెడ్డి, ఎస్సీ నాయకులు కస్తాల బాలాజీ, సర్పంచ్ ఉడుముల వెంకటరెడ్డి, కే.వెంకటయ్య, రుద్రపాటి రాజు, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, తెలుకుంట లక్ష్మీ నారాయణ, గంపకోట్ల సుబ్బారావు, చిట్టెల నాగార్జునరెడ్డి, మోహన్‌రెడ్డి, సర్పంచ్ సైకం ఏడుకొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

**హనుమంతునిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**




వాహనదారులు ఎటువంటి లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే.మాధవరావు హెచ్చరించారు. హాజీపురం అడ్డరోడ్డు వద్ద విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా శుక్రవారం ఎస్సై కే.మాధవరావు వాహన తనిఖీలు నిర్వహించారు. పలు ద్విచక్ర వాహనాలు ఆటో తదితర వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాల మీద కేసులు నమోదు చేశారు. వాహనాలకు సరైన అనుమతి పత్రాలు లేకుండా లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సరైన పత్రాలు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి వ్యవసాయ పద్ధతులపై అవగాహన

**పొన్నలూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని చెన్నుపాడు గ్రామంలో వెన్నపూస రమణారెడ్డి అను రైతు వ్యవసాయ క్షేత్రం నందు కంది పంటలో మంచి వ్యవసాయ పద్ధతులపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కందిలో సమగ్ర సస్యరక్షణ గురించి కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బి.వెంకటేష్ రైతులకు అవగాహన కల్పించారు. రైతులు జీవన ఎరువులు, జీవన శిలీంద్రనాశినులు ఉపయోగించాలని, భూమిలో కర్బన శాతాన్ని పెంపకోవాలని సూచించారు. కందిలో శనగ పచ్చ పురుగు, మారుకా మచ్చల పురుగు, కాయ ఈగ నివారణ గురించి వివరించారు. రైతు పొలంలో లింగాకర్షక బుట్టలు అమర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ రామ్మోహన్, మండల వ్యవసాయాధికారి టి.పూర్ణచంద్రరావు, విస్తరణాధికారి సుధీర్ కుమార్,వ్యవసాయ సహాయకులు నాగమల్లేశ్వరరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని సన్మానించిన టీడీపీ నాయకులు

**బేస్తవారిపేట, నవంబర్ 29 ప్రభాతవార్త**



గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడంపట్ల బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సత్యం కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శుక్రవారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని పదవులను చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిటిసి భూపాల్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి ముప్పూరి రాము, ఎస్.కె అజిత్, నర్రేల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన గిద్దలూరు యువకుడు

**గిద్దలూరు, నవంబర్ 29 ప్రభాతవార్త**



గిద్దలూరు ప్రాంతానికి చెందిన యువకుడు ఖాజా రహీం తన మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన రహీం మేనమామ అయిన 12వ వార్డు తెలుగుదేశంపార్టీ మేనమామ అల్తాఫ్ సహకారంతో ప్రయోజకుడుగా మారాడు. రహీం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్‌బి విద్యను అభ్యసించాడు. ప్రస్తుతము హైకోర్టులో జూనియర్ లాయర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మొదటి ప్రయత్నంలోనే జడ్జిగా ఎంపికైన రహీం పరీక్షలో ఉత్తీర్ణత సాధించి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా రహీం మాట్లాడుతూ తన అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన మేనమామతోపాటు కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని అన్నారు. మేనమామ అయిన అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ తాను కష్టపడి చదవినందుకు ప్రయోజకుడిగా మారి ఉన్నతమైన హోదాలో ఉన్నందుకు ఎంతో హర్షిస్తున్నానని తెలిపారు. మొదటి ప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికకావడంపట్ల ఖాజారహీంను పలువురు విద్యావేత్తలు, ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారు.

## వృధాగా పోతున్న సాగర్ నీరు - పట్టించుకోని అధికారులు

**కొనకనమిట్ల, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని నాగిరెడ్డిపల్లి ట్యాంకు వద్ద చౌటపల్లె బస్‌స్టాప్ సమీపంలో సాగర్ నీరు వృధాగా పోతుంది. పైపులైన్ పగిలి లీకై వేలాది లీటర్ల నీరు వృథాగా పోతున్నా సంబంధిత సిబ్బంది పట్టించుకున్న దాఖలాలే లేవని ప్రజలు విమర్శిస్తున్నారు. సాగర్ నీటి ట్యాంకులున్నా సక్రమంగా నీటి సరఫరా జరగడం లేదని, ఇక్కడ వృధాగా నీరు పోతున్నా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండు రోజుల నుంచి నాగిరెడ్డిపల్లి ట్యాంకు వద్ద సాగర్ నీరు లీకై పొలాల్లోకి ప్రవహిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైనుకు మరమ్మత్తులు చేయించి నీటి వృధాను అరికట్టాలని అభ్యర్థిస్తున్నారు.

## బాలికల మంచాలు నాడు కళకళ.. నేడు తుప్పుపట్టి వెలవెల

### - గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఆటకెక్కిన సామాగ్రి

**పెద్దదోర్నాల, నవంబర్ 29, ప్రభాతవార్త**





ప్రభుత్వం కల్పించిన వసతులు సౌకర్యాలు పెద్దదోర్నాల గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మరుగున పడ్డాయి. దీంతో ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు వారికి ఉపయోగపడడం లేదు. నాడు నవ నవలాడే తెల్లటి ఆధునీతన స్టీలు మంచాలు ప్రభుత్వం సరఫరా చేయడంతో కళకళగా ఉన్నాయి. వాటిని పాఠశాలలో ఉపయోగించక నేడు అవి తుప్పు చిలుముపట్టి వెలవెలపోతున్నాయి. ఈ పాఠశాల గిరిజన బాలికలకు హాస్టల్‌తో పాటు పాఠశాల కూడా ఇదే. గదులలో మంచాలు బిగిస్తే స్థలం సరిపోదు. దీంతో బోధించడానికి వీలుపడదు. ఇందుకోసం పిల్లల మంచాలన్నింటిని ఓ గదిలో మూలకు పెట్టారు. అంగట్లో అన్ని ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా మంచాల సౌకర్యం ఉండి కూడా రాత్రులలో బాలికలు నేలపై నిద్రించాల్సిన దుస్థితి ఏర్పడింది. మంచాలేమో తుప్పు పట్టి నల్లగా మారిపోయాయి. మంచాల కొనుగోలు కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టిన నిధులు వృధాగా మారాయి. నాడు కళకళగా ఉన్న మంచాలు నేడు కళాహీనంగా మారి నలుపు భారి వెలవెలపోతున్నాయి. రెండేళ్ల నుండి కటిక నేలపై పడుకుంటున్నాం, మంచాల సౌకర్యం కల్పించండి అని బాలికలు పాలకులను అధికారులను వేడుకుంటున్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

**గిద్దలూరు, నవంబర్ 29 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసాలాంటిదని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలు అనారోగ్య పరిస్థితుల్లో ఆర్థికంగా భరోసానిస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా తనకు తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేస్తానన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని పేదలకు మేలు చేయడమే తమ లక్ష్యమన్నారు. అనంతరం ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న 19మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సుమారు రూ.17,04,843లు చెక్కులను మంజూరు చేయించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనంను విజయవంతం చేయండి

**గిద్దలూరు, నవంబర్ 29 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణమండపంలో డిసెంబర్ 1వ తేదీన జరగనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన కార్యక్రమ కన్వీనర్ అపిశెట్టి ఉదయ్ శంకర్ కోరారు. శుక్రవారం హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమ్మేళనం విజయతవంతం చేసేందుకు ప్రతి హిందువు తప్పనిసరిగా క్రియాశీలకంగా పనిచేయాలని వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి, ప్రముఖ పాత్రికేయులు సూరె కృష్ణారావు, హిందూ నాయకులు బాల ఈశ్వరయ్య, రాచ బాలుడు, విహెచ్‌పి పట్టణ అధ్యక్షులు రాజు, సీనియర్ నాయకులు రాచర్ల కాసులు, చంద్రమోహన్, మారుతీ ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు, బండారి జయప్రసాద్, మరియు వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం

### - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

**గిద్దలూరు, నవంబర్ 29 ,ప్రభాతవార్త**



గిద్దలూరు నగర పంచాయితీలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నగర పంచాయితీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి త్రాగునీటిని అందిస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇంటింటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కోరడం జరిగిందన్నారు. అలాగే గిద్దలూరు పట్టణానికి త్రాగునీరు అందించడానికి దగ్గరలో ఉన్న రామన్న కతువా నుండి నీరు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న వేసవిలో కూడా నీటి ఎద్దడిని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గిద్దలూరుకి మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే గిద్దలూరు నగర పంచాయితీని ఆదర్శమైన నగర పంచాయితీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. దీనికి కౌన్సిలర్లు, నగర పంచాయితీ అధికారులు కూడా కృషిచేయాలని తెలిపారు. సమావేశంలో నగరపంచాయితీ కమీషనర్ వెంకటదాస్,అధికారులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాల ప్రక్రియ మెనూ ప్రకారం పాటించాలి

**కంభం, నవంబర్ 29, ప్రభాతవార్త**



డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాల ప్రక్రియ మెనూ ప్రకారం నిర్వహించాలని ఎంఈఓలు మాల్యాద్రి, శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రంగరాజు ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాలలో లోటుపాట్లకు ఆస్కారం లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వంట తయారీ విధానంలో రుచి, నాణ్యత, పరిశుభ్రతలకు పెద్దపీట వేయాలనంటూ నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు, విదార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయండి

### - పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ నరసయ్య ఆదేశం

**అర్ధవీడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



అర్ధవీడు మండలంలోని చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల్లో ఆయా పంచాయతీ పరిధిలోని గ్రామస్తులకు పంచాయతీ కార్యదర్శి వారి సిబ్బందితో డిసెంబర్ 1వ తేదీ ఆదివారం వస్తుంది కనుక శనివారం నాడే ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ సచివాలయం దగ్గర ఎవరైనా ఉద్యోగస్తులు పింఛన్ పంపిణీ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వెలసిన క్రిస్మస్ తారలు - పల్లెల్లో మొదలైన సెమీక్రిస్మస్ సందడి

**కొనకనమిట్ల, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని కొనకనమిట్ల, పెద్దారికట్ల, నాయుడుపేట, గొట్లగట్టు, వెలిగండ్ల, నాగరాజుకుంట గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఆయా గ్రామాల చర్చిల వద్ద క్రిస్మస్ సందర్భంగా ముందస్తుగా స్టార్ల(తారల)ను ఏర్పాటు చేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల సందడి గ్రామాల్లో మొదలైంది. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు క్రైస్తవ గీతాలను ఆలపిస్తున్నారు. పెద్దారికట్ల ఆర్‌సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననం సంబంధించి పశువుల పాక ఎంతో ఆకట్టుకుంటుంది. ఆదివారం కొనకనమిట్ల షారోను బాప్టిస్టు మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు పాస్టర్ కోలా రవికుమార్(చార్లీ) తెలిపారు.

## అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలి

### - ఎంఆర్‌పిఎస్ రాష్ట్రనాయకులు షాలెం రాజు

**కంభం, నవంబర్ 29 ప్రభాతవార్త**



అక్రమ రిజిస్ట్రేషన్‌ల ద్వారా అన్యాక్రామంతమవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు పానుగంటి షాలెం రాజు అన్నారు. శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడి ఆ ప్రదేశాల్లో కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు మండలాల ప్రజల ప్రయోజనాల నిమిత్తం జూనియర్ సివిల్ కోర్టు నిర్మాణం, ఆర్టీసీ బసాంట్‌లను నిర్మించాలని ఆయన అన్నారు. బేస్తవారిపేట మండలం చింతలపాలెం గ్రామ ఇలాకా సర్వే నెంబరు 250/1ఎ, కంభం మండలం కందులాపురం గ్రామ సర్వే నెంబర్ 658.619 వాగు పోరంబోకు ప్రభుత్వ భూముల నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకొని అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత స్థానిక రెవెన్యూ అధికారులపై ఉందని అన్నారు. నిషేధిత జాబితా భూములను పరిశీలించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బందిపై దర్యాప్తు చేపట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని మార్కాపురం సబ్ కలెక్టర్ సంబంధిత భూములను సందర్శించి ఆక్రమణదారులపై చర్యలు తప్పవని అన్నారని తెలిపారు. కావునా అన్యాక్రంతమయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని మూడు మండలాల ప్రజలకు ప్రయోజనకరంగా ఆర్టీసీ బస్టాండ్, నిర్మాణం, జూనియర్ సివిల్ కోర్టుకు స్థలం కేటాయించి అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై, ఆక్రమణలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నేదురపల్లి జయరాజ్, గోనా మోహన్ రావు, బిసి రాష్ట్ర నాయకులు శీలం వినోద్, ఎస్టి సంఘం నాయకులు బ్రహ్మయ్య, సూడెంట్ విద్యార్థి నాయకులు రవి టైటాన్స్, టీటు బాబ్జి, ఎంఆర్‌పిఎస్ నాయకులు మణికుమార్, ఏసు ఠాగూర్, సుబ్బారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. .

## సత్యనారాయణ స్వామి వ్రతం నందు బీఎన్ విజయ్‌కుమార్

**మద్దిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



ఒంగోలు మంగమూరు రోడ్డు అయ్యప్ప స్వామి గుడి మద్దిపాడు టీడీపీనాయకులు మండవ రవికుమార్ ఇంటి నందు నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతం పూజ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. టీడీపీ నాయకులు మండవ రవికుమార్ దంపతులను ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఆశీర్వదించారు. వీరి వెంట మద్దిపాడు టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు, మద్దిపాడు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్ అందజేత

**జరుగుమల్లి, నవంబర్29, ప్రభాతవార్త**




మండల పరిధిలోని కే.బిట్రగుంట కస్తూర్బా గాంధీ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు లెజెండరీసిటిజెన్స్ ఆధ్వర్యంలో రూ.24 వేలు విలువ కలిగిన ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ బుక్స్‌కి ఎస్‌ఏవీఎస్ ట్రస్టు వారు రూ.10వేలు క్లబ్ ఫౌండర్ మంగళగిరి నరసింహారావు రూ.14వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రాబోవు రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ మాధవిలత, పగడాల మహేష్, క్లబ్ ప్రెసిడెంట్ అడపాల అయ్యప్ప, ఫాస్ట్ ప్రెసిడెంట్ అడుసుమల్లి వెంకటరావు, రీజియన్ చైర్మన్ చిట్టెం రెడ్డి శ్రీనివాసరెడ్డి, జోన్ చైర్మన్ నయనాల రామకృష్ణ, క్లబ్ ఫౌండర్ మంగళగిరి నరసింహారావు, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

**త్రిపురాంతకం, నవంబర్ 29 ప్రభాతవార్త**




పెండింగ్‌లో ఉన్న డిఏ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు యర్రయ్య డిమాండ్ చేశారు. మండలంలోని స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద శుక్రవారం త్రిపురాంతకం మండల అధ్యక్షులుజాన్ శామ్యూల్ అధ్యక్షతన ఎస్‌టియు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న యర్రయ్య మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని అన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కల్పించాలని అంకితభావంతో పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. 7వ తేదీ జరుగబోయే మెగా పేరెంట్ మీటింగ్‌కు వెంటనే నిధులు కేటాయించాలని అన్నారు. ఈ మీటింగ్‌కు ఒక్కో పాఠశాలకు రూ.50వేలు ఖర్చు జరుగుతుందని అన్నారు. ఎస్సి, ఎస్టిలకు ప్రభుత్వం కల్పిస్తున్న జిఓ 342 అనుసరించి స్టడీ లెవెల్ మంజూరు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం తగదని గుర్తు చేశారు. పదోన్నతి సంబంధించి బిఈడి ఇన్ సర్వీస్ చేసేందుకు ప్రతిపాదనలు ఆటంకం కలిగించే ఉద్యోగులు నిర్లక్ష్యం వీడాలని అన్నారు. వర్క్ అడ్జెస్టెంట్ కాని ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వలెంటీర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో ఉపాధ్యయుల రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు విషయంలో జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం వీడాలని అన్నారు. డిఈఓ పరిపాలనపై దృష్టిసారించి జడ్‌పిపి, ఏపిజిఎల్ఐ క్లోజర్ సంబంధించి బకాయిల వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల శాఖ వార్షిక సమావేశం నిర్వహించఆరు.మండలశాఖ అధ్యక్షునిగా జాన్‌శామ్యూల్,ప్రధాన కార్యదర్శిగా సుబ్రమణ్యం, ఆర్థిక కార్యదర్శిగా సురేంద్రలను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిల్‌గా హనుమంతరావును తిరిగి ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రవిచంద్ర, పేతురు, ఖాశిం, ప్రసాద్, ఎన్నికల పరిశీలకునిగా చప్పిడి ఏడుకొండలు, అధికారిగా గాలెయ్యలు వ్యవహరించారు. మహిళా కార్యవర్గంగా నయోమి, రోజాలను ఎన్నుకున్నారు.

## స్వచ్ఛభారత్ నందు పోలీసు శాఖ

**మద్దిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఉత్తర్వులు మేరకు శుక్రవారం నాడు ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీసు స్టేషన్లలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పోలీసు స్టేషన్ సిబ్బంది తమ కార్యాలయ ఆవరణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడమైంది. ఈ కార్యక్రమంలో హారిక ఎస్సై శివరామయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు అవగాహన

**జరుగుమల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో పొగాకు రైతులకు పొగాకు పంట ఉత్పత్తి నియంత్రణ, పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై టంగుటూరు పొగాకు బోర్డు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ దేశాలు పండిస్తున్న పొగాకు పరిమాణాన్ని వివరించారు. ఈ సంవత్సరం ప్రపంచంలో ఇతర దేశాలు అధిక ఉత్పత్తి అవ్వడం వలన గత సంవత్సరం లాగా అధిక ధరలు ఉండవని, ఇండియన్ టొబాకో అసోసియేషన్ వారు ఇచ్చిన హెచ్చరికను చదివి వివరించారు. అలాగే ప్రస్తుతం కర్నాటకలో పొగాకు మార్కెట్‌లో సరైన ధరలు, కొనుగోలు దారులు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా మిరప, శనగ, దనియాలు, కంది, మినుము, పెసర పంటలు వేసుకోవాలన్నారు. వాతావరణ సూచనల ప్రకారం ఈనెల 28నుండి 30వ తేదీ వరకు అధిక వర్షం పడే అవకాశం ఉందని, కావున నారుమడి రైతులు, పొగాకు రైతులు బోర్డును, సీటీఆర్ఐ వారిని అడిగి తదనుగుణంగా సూచనలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఐటీసీ క్రాప్ డవలప్‌మెంట్ మేనేజర్ జి.వెంకటరావు, క్రాప్ డవలప్‌మెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, రామాంజనేయులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైద్య బృందం పరిశీలన



**మద్దిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు నుండి నాలుగు వరకు గ్రామీణ ప్రాథమిక వైద్యశాలలు ఉన్నప్పటికి ఆ హెల్త్ సెంటర్ నందు ప్రసవాలు(కాన్పులు) జరగక పోవడానికి గల కారణాలు ఏమిటని రాష్ట్ర వైద్యశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పర్యటనలు నిర్వహించడం జరిగింది. పరిశీలనలో భాగంగా శుక్రవారం నాడు రాష్ట్ర వైద్య బృందం ప్రకాశం జిల్లా వచ్చింది. సందర్భంగా మద్దిపాడు ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. వైద్యశాఖ అదనపు డైరక్టర్ డాక్టర్ అనిల్ కుమార్‌తో పాటు మరో ఐదుగురు వైద్య బృందం సభ్యులు అధికారులు మద్దిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలు పరిశీలించి తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రసవాల గది లేబరేటరీ, నర్స్ స్టేషన్, ఫార్మసీ, వార్డులు తనిఖీ చేయడం జరిగింది. అంతే కాక పునర్ ఉత్పత్తి, శిశు ఆరోగ్యం సేవల ఆన్‌లైన్ నమోదు ప్రగతిని సమీక్షించారు. ఈ ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఐటీ కన్సల్టెంట్ ఆర్.వెంకటేష్, స్టేట్‌ప్రోగ్రాం మేనేజర్ కిల్కారి ఎల్.రాజు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.పద్మజ, డీపీఎంఓ డాక్టర్ వాణిశ్రీ, డీపీహెచ్ఎన్ఓ సుగుణ, డీపీఓ సుబ్బలక్ష్మీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం

### – పాస్టర్ సుశాంతరావు



**మద్దిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

క్రీస్తు బోధనలు అనుసరనీయమని పాస్టర్ సుశాంత్‌రావు అన్నారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి చర్చిలో రిటైర్డ్ ఆర్మీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సుశాంతరావు మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి సందేశం లాంటిదన్నారు. పాస్టర్ పి.అబ్రహం మాట్లాడుతూ తల్లిదండ్రులను భాగా చూస్తే దేవుడు మెచ్చుతాడన్నారు. రెబ్బవరపు రాఘవరావు మాట్లాడుతూ కొందరు పరిచయలు ధర్మశాస్త్ర ఉపదేశికులు ఎరుషలేం పట్టణం నుండి క్రీస్తు జన్మములు యేసు దగ్గరకు వచ్చారని తెలిపారు. రెవ పిలుప్‌రాజు మాట్లాడుతూ యేసు జన సమూహాన్ని తన దగ్గరకు పిలిచి మీరు విని తెలుసుకోండి, నోటిలోకి వెళ్లేవి ఒకరిని అపవిత్ర పరచవు కానీ నోటి నుండి బయటకువచ్చాడు మాత్రమే వారిని అపవిత్ర పరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శాంతారావు, ఆర్.రాఘవరావు, ఏబు సుందర్‌రాజు, సుశాంత్‌రావు తదితర పాస్టర్లు ఆర్మీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరకొండలో వైభవంగా కార్తీకదీప ఉత్సవం





**అద్దంకి రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త**

సింగరకొండ శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కార్తీక దీపోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. లక్కవరం స్వామీజీ వారి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ దీపోత్సవ కార్యక్రమంలో వేలాది మంది మహిళలు పాల్గొని దీపారాధన చేసుకొనిన్నారు. పూజా కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదములు వితరణ జరిగినది.

### ఎమ్మెల్యే ముత్తుములకు శుభాకాంక్షలు తెలిపిన చోళ్ళవీడు టీడీపి నాయకులు



**రాచర్ల, నవంబర్ 29 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వంచే నియమింప బడ్డ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి రాచర్ల మండలం చోళ్ళవీడు గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. చోళ్ళవీడు తెలుగుదేశంపార్టీ నాయకులు బత్తిని వెంకటేశ్వరరావు, బత్తిని చంద్రబాబు నాయుడు, శిరిగిరి శ్రీనివాసులు తదితరులు గిద్దలూరు పట్టణంలోని అశోక్ రెడ్డి నివాసగృహంలో శుక్రవారం ఆయనను కలిసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని నియోజకవర్గ ప్రజలందరికీ మెరుగైన సేవలందించాలని గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

### నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం



**గిద్దలూరు, నవంబర్ 29 ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం, మౌలిక వసతులు కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు పట్టణం పిఆర్ కాలనీలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు చిన్నతనం నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న కలలను నిజం చేయాలని అన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం జీవితంలో అలవరచుకొని ఉన్నత లక్ష్యాలను చేధించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు వసతిగృహంలో ఉన్న ప్రతి విద్యార్థిని తమ పిల్లలుగా భావించి వారికి నాణ్యమైన ఆహారం, విద్యను అందించి వారిని తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక శాఖ అధికారి నాయక్, గిద్దలూరు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, పట్టణ టిడిపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నివాసాల మధ్యలో మద్యంషాపు వద్దు మహాప్రభూ



**గిద్దలూరు రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామానికి చెందిన గ్రామస్తులు సినిమా హాల్ వీధిలో మద్యంషాపు వద్దంటూ ఎక్సైజ్ శాఖ సిఐ జయరావుకు శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. అత్యధికంగా సినిమాహాల్ వీధిలో పలు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని ఈ ప్రాంతంలో మద్యంషాపు ఏర్పాటు చేయడం వలన స్థానికంగా ఉండే మహిళలు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడతారని అన్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో ఉన్న మద్యంషాపును తొలగించాలని సిఐ జయరావును గ్రామస్తులు కోరారు.

## ప్రత్యేక అభినందనలు



**మద్దిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో గత కొద్ది రోజుల నుంచి ఆయాగ్రామాల్లో నిర్వహించడం జరిగింది. వెల్లంపల్లి గ్రామం నందు టీడీపీ నాయకులు బత్తుల వాసుదేవరావు సభ్యత్వాలు నమోదు చేయటంలో మన టీడీపీ యాప్‌లో టాప్ పెర్ఫార్మెన్స్ నిలిచారు. ఈ సందర్భంగా ఒంగోలులోనే ఎమ్మెల్యే కార్యాలయం నందు శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో మద్దిపాడు మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన బత్తుల వాసుదేవరావు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ అభినందనలు తెలుపుతూ టీడీపీ సభ్యత్వ నమోదులో కీలక పాత్ర పోషించినటువంటి సభ్యులకు అండజేసే దేశం పార్టీ ద్వివీకరణ పత్రాన్ని అందజేస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, గ్రామ టీడీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస శివరాత్రి అభిషేక వేడుకలు



**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని పెద్ద బజార్ నందు గల సీతారామస్వామి ఆలయ ప్రాంగణం వద్ద శుక్రవారం నాడు శివునికి మాస శివరాత్రి అభిషేకం వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు నేలపట్ల శ్రీనివాస్ శాస్త్ర పర్యవేక్షణలో గూడా సాయిరాం, శ్రీధర్ రామ్మూర్తి, జగదీశులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు ఈ పూజల్లో కూర్చున్నారు. అనంతరం అన్నదాన వేడుకలను నిర్వహించారు. కార్తీక మాసం మాస శివరాత్రి వేడుకల్లో భాగంగా దాతలు ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకలను నిర్వహించారు.

### నేడు మండలంలో అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలంలో ఈనెల 30న శనివారం నాడు అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు. సంతనూతలపాడు మండలంలో 6784 మంది వివిధ రకాల పెన్షన్ దారులకు రెండు కోట్ల 86 లక్షల 46 వేల రూపాయలను ఈ సందర్భంగా పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు వెల్లడించారు. డిసెంబర్ 1వ తేదీన ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వం ముందస్తుగా శనివారం ఉదయం 5.30 నిమిషాలు నుండి అన్ని వర్గాల లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను సచివాలయ సిబ్బంది ఇంటింటా పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు. లబ్ధిదారులు వారి గృహాల వద్ద ఉండి ఈ పెన్షన్లను అందుకోవాలని ఆయన పేర్కొన్నారు. సచివాలయ సిబ్బందికి లబ్ధిదారులు సహకరించాల్సిందిగా ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు.

## బ్రాహ్మణ పూజారులకు సత్కారం



**యర్రగొండపాలెం, నవంబర్29, ప్రభాతవార్త**

సమాజ పురోగతిలో బ్రాహ్మణల పాత్రఎనలేనిదని విద్యాకమిటి మాజీ చైర్మన్ గోళ్ళ వీరవెంకట సుబ్బారావు అన్నారు. కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం 30మంది బ్రాహ్మణ పురోహితులను ఘనంగా సన్మానించడం ఆయన ఆనవాయితి. శుక్రవారం సుబ్బారావు ఆయన నివాసంలో 30మంది బ్రాహ్మణ పురోహితులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సమాజహితం, లోక కల్యాణం కోసం బ్రాహ్మణ పూజారులు నిరంతరం, పూజలు, యజ్ఞాలు, హోమాలు, చేస్తు ఉంటారని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం బ్రాహ్మణ పూజారులను సత్కరించటం, వరిని గౌరవించడం ఆదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు, అర్చకులు, పొట్లం మల్లికార్జున శర్మ, నానా సుబ్బయ్య, దిట్టకవి శ్రీనివాసాచార్యులు, పార్ధసారధి, ప్రసాద్, సుబ్రమణ్యం, రఘుశర్మ మిట్టపాలెం శాస్త్రి రవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కబడ్డీ శిక్షణ క్యాంప్ ప్రారంభం



**సింగరాయకొండ, నవంబర్ 29, ప్రభాతవార్త**

పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ మహిళ కబడ్డీ జట్టుకు శిక్షణ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్యాం ప్రసాద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24వ తేదీన ఒంగోలు మినీ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కె.భాస్కర్‌రావు, కార్యదర్శి వై.పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో జిల్లా మహిళా జట్టు ఎంపికను నిర్వహించారని చెప్పారు. వీరు 71వ ఆంధ్ర సీనియర్ మహిళా పురుషులు కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ మరియు సూదన గుంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5 నుండి డిసెంబం 8 వరకు సంతనూతలపాడులో జరగనున్నాయన్నారు. ఈ మహిళా కబడ్డీ కోచింగ్ క్యాంపును పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. కోచింగ్ క్యాంపుకు స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు పి.హజరత్తయ్య కోచ్‌గా వ్యవహరిచనున్నారని ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలి

### – సైబర్ నేరాలుపై అవగాహన తప్పనిసరి




**సింగరాయకొండ, నవంబర్ 29, ప్రభాతవార్త**

చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నతంగా చదువుకోవాలని ఎస్సై బి.మహేంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ ఆవరణలో సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న దాడులు ,రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొబైల్స్‌కు వచ్చే అనుమానిత ఫోన్ కాల్స్ ,లింక్స్, బ్యాంకు ఖాతా ,ఓటీపి వంటి వివరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని అదే విధంగా విద్యార్థినిలు అనుమానిత వ్యక్తులు ,వాహనాలు ఎక్కరాదని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన గంటలోపు పోలీస్‌స్టేషన్ లేదా 1930 నెంబర్‌కు సమాచారం అందిస్తే తొందరగా సైబర్ క్రైమ్ నుండి బయట పడవచ్చునని అన్నారు. ప్రతి విద్యార్థి వారి కుటుంబ సభ్యులకు సైబర్ నేరాలుపై అవగాహన కల్పించాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మహబూబ్‌బాషా ,కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు నూతన పంట రకాలను సాగు చేయాలి

### – డాక్టర్ డి.మోహన్‌రెడ్డి



**దొనకొండ, నవంబర్ 29, ప్రభాతవార్త**

రైతు సోదరులు కాలనుగుణంగా నూతన వంగడాలు సాగు చేయాలని ప్రాంతాయ పరిశోధనా స్థానం లాం గుంటూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.మోహన్‌రెడ్డి రైతులను కోరారు. శుక్రవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో శాస్త్రవేత్తల బృందంతో కలిసి రైతులకు పలు సలహాలు ,సూచనలు చేశారు. గత ఖరీఫ్ కాలంలో రైతులకి ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం క్రింద రైతులకి సరఫరా చేసిన కంది పంట రైతులకి 3 రకాల నీటిలో కరిగే ఎరువులు ,3 రకాల పురుగు మందులని 16 మంది రైతులకి పంపిణీ చేశారు. జాతీయ పప్పుదినుసుల పరిశోధన కేంద్రం లక్నో వారు తయారు చేసిన సౌభాగ్య కంది రకాన్ని ప్రయోగాత్మకంగా దొనకొండ గ్రామంలో 16 మందితో సాగు చేయిస్తున్నామని వీటి ఫలితాల ఆధారంగా వచ్చే సంవత్సరం ఎక్కువ మంది రైతులకి ఇతర ప్రాంతాలలో అందిస్తామని చెప్పారు. బ్రీడింగ్ శాస్త్రవేత్త కెవి.శివారెడ్డి రైతులకి కందిలో రకాల గురించి కొత్త రకాల లక్షణాలని తెలిపారు. కీటక శాస్త్రవేత్త ఎస్.సాంబ శివరావు కంది ప్రస్తుతం మొగ్గ దశలో ఉందని కందిలో మారుకా మచ్చల పురుగు ,పచ్చ పురుగులు కనిపిస్తున్నాయని వీటిని నివారించక పోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. తొలి దశలో క్లోరో ఫైరిఫోస్ 2.5 మి.లీ లేదా ప్రొఫైనో ఫోస్ 2 మి.లీ లీటర్ నీటికి కలిపి చల్లాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు సైపనోసాడ్ 0.3 మి.లీ లేదా ఫ్లూబెండమెయిడ్ 0.2 మి.లీ లేక క్లోరాంట్రా నిలిప్రోల్ 0.3 మీ.లి లీటర్ నీటికి కలిపి సాయంత్రం వేళల్లో పిచికారి చెయ్యాలన్నారు. వె ర్రి తెగులు నల్లి దా ్వరా వ్యాపిస్తుందని ,నివారణకు ప్రొపర్గెట్ 250 ఎంల్ ఎకరానికి పిచికారి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాము కో-ఆర్డినేటర్ జి.రమేష్ మండల వ్యవసాయ అధికారి ఎన్.లక్ష్మీనారాయణ , ఎఇఓ జి.యోగేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రవితేజ, రైతులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు

### – ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్



**మద్దిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్ బాబు మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడిపితే పోలీసులు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహిస్తామని తనిఖీల్లో పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తెలిపారు. జాతీయ రహదారి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. వాహన చోదకులు వాహనాలు వెంట ధృవపత్రాలు తీసుకురావాలన్నారు. మద్యం తాగి పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు.

## ఘనంగా మాస శివరాత్రి వేడుకలు





**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

సంతనూతలపాడు త్రిపురాంతకస్వామి ఆలయంలో శుక్రవారం నాడు ఘనంగా కార్తీక మాస శివరాత్రి వేడుకలు జరిగాయి. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు కుంకుమ పూజలు ప్రత్యేక పూజలను శివపార్వతులకు నిర్వహించారు. శుక్రవారం నాడు ఉదయాన్నే జరిగిన వినాయకుడి పూజలో పలువురు దంపతులు కూర్చున్నారు. దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ, ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి దాతలు ఈ వేడుకలను పర్యవేక్షించారు. మాస శివరాత్రిలో భాగంగా వేలాది మందికి అన్నదాన వేడుకలు నిర్వహించారు. సంతనూతలపాడులో ఈ వేడుకలు ఒక పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ నెల 30వ తేదీతో కార్తీక మాసం ముగియనున్నది.

### ఎన్ఎస్ఎస్ విభాగాన్ని తనిఖీ చేసిన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి

#### – కో–ఆర్డినేటర్‌ను అభినందించిన వైనం



**ఒంగోలు–ప్రభాతవార్త**

ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.విఆర్.మూర్తి శుక్రవారం ఉదయం ఏకెయూలోని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విభాగాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉన్న ఫోటో ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ప్రస్తుతం ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మండే హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్ జాతీయ సేవా పథకం ద్వారా గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారులు అనేక పర్యాయాలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి రెండు పర్యాయాలు ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారిగా అవార్డులను అందుకున్నారు. ఒక పర్యాయం ఉత్తమ ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక బహుమతిని అందుకున్నారు. ఎన్ఎస్ఎస్ తరపున దేశ స్థాయి లో జరిగిన కార్యక్రమానికి ఒక పర్యాయం ఆయన దక్షిణ భారతదేశపు ప్రతినిధిగా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి ఆయన అందుకున్న బహుమతులు తాలూకు ఫోటోలను కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచిన విధానాన్ని చూసి ఆయన్ను అభినందించారు. భవిష్యత్‌లో ఆంధ్రకేసరి యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఉద్యాన వనం లాగా తీర్చిదిద్దడమే తన లక్ష్యంగా చేసుకొని యూనివర్శిటీ పరిధిలో మొక్కల పెంపకాన్ని ఒక మహోన్నతంగా చేసుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మండే హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తికి విన్నవించారు. అనంతరం పక్కనే ఉన్న వ్యాయామ విద్య గదిని కూడా ఆయన తనిఖీ చేసి నిల్వ ఉన్న సామగ్రిని పరిశీలించారు.

### అధికార పార్టీకి తొత్తులుగా మారిన మున్సిపల్ అధికారులు

#### – కౌన్సిల్ సమావేశంలో వైకాపా కౌన్సిలర్ కనకదుర్గ



**మార్కాపురం, నవంబర్ 29, ప్రభాతవార్త**

మున్సిపల్ అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని వైసీపీ మహిళా కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు కౌన్సిల్ హాల్‌లో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమె అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. విస్తరణ పేరుతో ఇష్టారీతిలో దుకాణాల భవనాల తొలగింపు కార్యక్రమం చేపట్టారని కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. పురాతన గాంధీ పార్కును కూడా పెకిలించారని, మైన్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా పార్కును దత్తత తీసుకుని అభివృద్ధి నిర్వహణ కార్యక్రమం చేపట్టిందని, అయినప్పటికి మైన్ సభ్యుల మాటలను పరిగణలోకి తీసుకోకుండా అధికారులు వ్యవహారించిన తీరు బాగులేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ జోక్యం చేసుకుని అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని చెప్పడం సరైనది కాదని అన్నారు. గత కొన్ని దశాబ్ద కాలంగా మార్కాపురం పట్టణంలో ఆక్రమణలు పెరిగాయని రహదారులు కుచించుకుని పోయాయని, ఈ కారణంగా ఇరుకుమయంగా మార్కాపురం పట్టణం మారిందన్నారు. అధికార పార్టీ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఈ రోజు రహదారులు విశాలంగా కనపడుతున్నాయి అంటే అది అధికారులు నాయకులు సమిష్టిగా తీసుకున్న నిర్ణయమేనని నాలి కొండయ్య యాదవ్ వివరణ ఇచ్చారు. రోడ్ల విస్తరణ బంకుల తొలగింపు విషయంలో మన తన భేదాన్ని చూపారని కొన్ని చోట్ల ప్రధాన రహదారులలో ఉన్న బంకులు ఎందుకు తొలగించలేదని వైకాపా కౌన్సిలర్లు ప్రశ్నించారు. తాగునీటి సమస్య పైపుల లీకేజీ, వెలగని విద్యుత్ దీపాలు, కుక్కల బెడద, తదితర అంశాలపైకౌన్సిల్ సాధారణ సమావేశం సాదాసీదాగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళి కృష్ణ అధ్యక్షత వహించగా కమీషనర్ నారాయణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### – వేములపాడు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కమల కుమారి



**హనుమంతునిపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వెలిగండ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు వేముల పాడు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కమల కుమారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వేములపాడు జడ్పీ హైస్కూల నందు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం అన్నారు. బాల్య వివాహాలు, బాలికల రక్షణ ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలు దూరం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియజేయాలన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి తమ వంతు బాధ్యతగా వ్యవహారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌ఓ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం కృష్ణకుమారి, మహమ్మదాపురం ఏడబ్ల్యూడబ్ల్యూ నిరోష, విశాలత, పద్మావతి, వేములపాడు సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలి : బత్తుల శామ్యూల్




**అద్దంకి రూరల్, నవంబర్ 29, ప్రభాతవార్త**

అంగన్వాడీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే మంజూరు చేయాలని బాపట్ల జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశారు. సంతమాగులూరు మండల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో శామ్యూల్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వ కాలంలో జరిగిన అంగన్వాడి సమ్మెలో మద్దతు తెలియజేసిన తెలుగుదేశం నేడు అధికారంలోకి వచ్చిందని నాడు వారికి పూర్తి మద్దతు తెలియజేసి మా ప్రభుత్వం అధికారంలో ఉంటే అంగన్వాడి హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన వాగ్దానాలన్నీ అలాగే వారు ఎన్నికల మ్యానుఫ్యాస్టొ లో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచినా అంగన్వాడీలకు పెంచుతామన్న జీతం ఇంతవరకు పెంచలేదని క్షేత్ర స్థాయిలో అనేక ఇబ్బందులు పడుతున్న అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాజకీయపరంగా అంగన్వాడీలపై జరుగుతున్న ఒత్తిడిని తగ్గించి వారు ప్రశాంతంగా తమ ఉద్యోగాలు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీల హామీలు నెరవేర్చకపోతే గత ప్రభుత్వ లాగానే ఈ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కరించి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోటేశ్వరమ్మ ఎస్తేరు రాణి, మరియమ్మ, శ్రీలక్ష్మి, చంద్ర, లీల, పద్మ, నారాయణమ్మ, రమాదేవి, మస్తానమ్మ, పాల్గొన్నారు నియోజకవర్గ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కే ఎల్ డి ప్రసాద్ ముస్తఫా మండల ఎఐటిసి నాయకులు ఖాదర్ బాషా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహన్యాస రుద్రాభిషేకం

- శివస్వాముల ఆధ్వర్యంలో రుద్రహోమం





**పామూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

కార్తీక మాసం మాస శివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం నాడు శివస్వాముల ఆధ్వర్యంలో వల్లిభుజంగేశ్వరస్వామి దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రాభిషేకం, రుద్రహోమం, భక్తజనుల విశేషంగా ఆకట్టుకుంది. పుట్టమట్టితో చేసిన శివలింగాలు, వివిధ దేవుళ్ళ ఆకృతులు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. మృతికాలింగంకు కుంభాభిషేకం నిర్వహించారు. వేద పండితులు, రుత్వికులు ప్రత్యేక హోమం నిర్వహించగా, శివస్వాములు దంపతులతో యాగం నిర్విఘ్నంగా కొనసాగించారు. సీఎస్‌పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ, టీడీపీ యువనేత బొళ్ళ నరసింహారావు చౌదరి, పామూరు పట్టణ ఫోర్‌మెన్ కమిటీ మెంబరు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, టీడీపీ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, వాయినేని మాల్యాద్రి, కటికం శివ, రఘునాథరెడ్డి, అయ్యప్పస్వామి దేవస్థాన చైర్మన్ గుత్తి రాజా, పామూరు మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, మదనవేణుగోపాలస్వామి దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పేరం రఘునాథరెడ్డి తదితరులు తమ దంపతులతో కలిసి పుట్టమట్టితో చేసిన శివలింగానికి వివిధ అభిషేకాలు నిర్వహించారు. భక్తజనులు హరిహరమహాదేవశంభో శంకర అంటూ నినదించారు. కార్తీక మాసం ముగియనుండటంతో పంచాయతీ పరిధిలోని మహిళలే కాక మండలంలోని సుదూర ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై రుద్రహోమం, రుద్రాభిషేకంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. ప్రధాన అర్చకులు మహంకాళి ప్రసాద స్వామి నిర్వహించిన మంత్రోచ్ఛరణ భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఈ సందర్భంగా దాతలు ఆధ్వర్యంలో 7వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అంగన్‌వాడీ కేంద్రం, ఆధార్ సెంటర్‌ను పరిశీలించిన ఎంపీడీఓ సురేష్



**పామూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలోని చింతలపాలెం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న క్యాటిల్ షెడ్‌తో పాటు పడమరకట్టకిందపల్లి గ్రామంలో జరుగుతున్న ఆధార్ సెంటర్‌ను ఎంపీడీఓ బొల్లినేని సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వారంలో నిర్దేశించిన ప్రకారం మెనూ ను పాటించాలని, పసి పిల్లలకు ఇచ్చే భోజనంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామంలో నిర్మాణమవుతున్న క్యాటిల్ షెడ్‌ను తనిఖీ చేసి ప్రభుత్వం రూ.2 లక్షల రాయితీతో నిర్మిస్తున్న షెడ్డును నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలన్నారు. పాత వాటిని చూపి బిల్లులు చేసుకోవాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పడమరకట్ట కిందపల్లిలో జరుగుతున్న ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేసి సేవల కోసం వచ్చే వారికి సకాలంలో సర్వీసును అందించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుం ప్రకారం తప్ప అదనంగా వసూళ్ళ చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడి

- లక్షల రూపాయల ఎరువులు, మందులు సీజ్

**పామూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

పామూరు పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ప్రకాశం జిల్లా రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి జే.గుణశేఖర్ ఆధ్వర్యంలో సీహెచ్ రవిబాబు, నాగంప్రసాద్, వ్యవసాయాధికారి రాధ, రామారావు, డీసీడీఓ ఇతర విజిలెన్స్ అధికారులు చేపట్టిన దాడిలో లక్షలాది రూపాయల ఎరువులతో పాటు పురుగు మందులను సీజ్ చేయడం జరిగింది. రైతులకు సబ్సిడీ రూపంలో అందించే ఎరువులను డీలర్లు రైతుల వద్ద తంబ్ తీసుకోకుండా క్రయవిక్రయాలు జరిపినట్లు విచారణలో తేలిందని ఏవో కే.రాధ తెలిపారు. ఈ పాస్ మిషన్‌లో ఉన్న స్టాక్, డీలర్ల వద్ద స్టాక్ వ్యత్యాసం ఉండటం వల్ల పలు కంపెనీలకు చెందిన పది టన్నుల ఆరు కేజీల ఎరువులను సీజ్ చేయడం జరిగిందన్నారు. వీటి విలువ రెండు లక్షల 80వేలకు పైగా ఉంటుందన్నారు. అదే విధంగా పురుగు మందులు ఒక లక్షా 50 వేల పురుగు మందులను అక్రమంగా ఉన్నందువలన వాటికి 6 ఏ కింద కేసు నమోదు చేసి వాటిని తమ ఆదీనంలో ఉంచుకోవడం జరిగిందని రాధ తెలిపారు. మండలంలోని ఎరువుల దుకాణ దారులు ప్రభుత్వం కళ్లుగప్పి రైతులను మోసగించినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా తీసుకోబోయే చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందని విజిలెన్స్ అధికారులు తెలిపారు.

## పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



**నాగులుప్పలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**

నాగులుప్పలపాడు మండలంలో మద్దిరాలపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు రబీకి సంబంధించిన ఈ పంట నమోదు కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వారు చేసిన పంటను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. దీని ద్వారా పంట నష్టం జరిగినప్పుడు పరిహారం నమోదుకి, రైతులు పండించిన పంట ఉత్పత్తులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలన్నా, పంటల భీమా పథకంలో నమోదు చేసుకోవాలన్నా ఈ పంటలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్ బాబు, మండల వ్యవసాయాధికారి వెంకటరావు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**సంతనూతలపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం పి.నాయుడుపాలెం క్రిస్టియన్ పాలెంలో శుక్రవారం జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకల్లో నూతన వధూవరులను ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ ఆశీర్వదించారు. తోరటి గోపాల్ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మద్దిపాడు మండల టీడీపీ అధ్యక్షులు మండవ జయంతిబాబు, మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకర్‌రెడ్డి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీనివాసరావు, గ్రామ నాయకులు తోరటి రోశయ్య, అత్యాల ఏసోబు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

**సీఎస్‌పురం, నవంబర్ 29, ప్రభాతవార్త**

విద్యార్థులు విద్యతో పాటు తమ ఆరోగ్యానికి కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గద్దే ఏడుకొండలు అన్నారు. మండలంలోని అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గద్దే ఏడుకొండలు పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గాలం సుప్రజ, అధ్యాపకులు భారతి, ఇండ్ల ప్రసాద్, ఎన్వి నారాయణ పలువురు పాల్గొన్నారు.




## రావూరి మరియబాబుకు ఆర్థిక సహాయం చేసిన దద్దాల నారాయణ

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్‌కు చెందిన పాస్టర్ రావూరి స్టీవెన్, శాంతికుమారిల కుమారుడు రావూరి మరియబాబు మెదడు సమస్యతో ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం పరామర్శించి రూ.25వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, హెచ్‌ఎంపాడు మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ దాసరి మురళి, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష బాబు, సర్పంచ్ పాశం కొండయ్య, కస్తాల బాలాజీ, ఉడుముల లక్ష్మీ నారాయణరెడ్డి, చాంద్ భాషా, ముఖరంజాన్ భాషా, మదార్ వలి, తాతపూడి నాని, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆదరించండి

- మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



పొదుపు మహిళలచే సొంతంగా తయారు చేసిన ఉత్పత్తులను మరియు వారు అమ్మే వస్తువులను కొనుగోలు చేసి వారు వ్యాపార రంగంలో ఎదిగేందుకు ప్రోత్సహం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం స్థానిక పులి వెంకటరెడ్డి పార్కు వద్ద ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమీషనర్ డానియేల్ జోసెఫ్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు అఇన్న రంగాల్లో రాణించేందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు. మహిళలు స్వశక్తితో వ్యాపార రంగంలో ఎదిగేందుకు వారికి బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీకే రుణాలు అందిస్తుందని ప్రతి ఒక్కరూ ఆ రుణాలు సక్రమంగా వినియోగించుకుని వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలన్నారు. మున్సిపల్ కమీషనర్ డానియేల్ జోసెఫ్ మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు తమ ఉత్పత్తులను అమ్ముకునేందుకు ఈ మెప్మా బజార్‌లను ప్రతి నెల రెండు రోజులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మెప్మా బజార్‌లో బయట మార్కెట్ ధర కంటే తక్కువ లభిస్తాయన్నారు. అంతే కాకుండా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించేందుకు ఓఎన్‌డీసీ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రజలు ఈ మెప్మా బజార్‌లో వస్తువులు కొనడం వలన తక్కువ ధరతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని ప్రజలు ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసి మహిళలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, దొరసాని, పార్వతి, మెప్మా సిబ్బంది రఘు, రమణమ్మ, దీప్తి, హనీఫా, మిస్కిన్, మెప్మా మహిళలు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## అంద్రా మాలకొండయ్యను పరామర్శించిన మాల సంఘాల నాయకులు

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని మారెళ్ళ గ్రామ అంద్రా మాలకొండయ్య గత కొన్ని సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం కనిగిరి నియోజకవర్గం మాల సంఘాల నాయకులు ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా ఆపరేషన్ చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రముఖ అంబేద్కర్ వాది జొన్నలగడ్డ గోవిందయ్య, మాలల ఐక్యవేదిక కార్యదర్శి కలవకూరి శాంతరాజు, అఖిల భారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ ప్రముఖ లాయర్ యరజాల బాల నారాయణ, కొటికల బాల బాదుర్ల, సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు, అంబేద్కర్‌రిస్టు బడుగు జనార్దన్, బడుగు మాలకొండయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ అభియాన్ ప్రచార కార్యక్రమం

**టంగుటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన టంగుటూరులో దేశ్ కి ప్రకృతి పరిరక్షణ అభియాన్ ప్రచార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి ప్రియాంక పాల్గొని మాట్లాడారు. తొలుత వైద్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే జైలుకే

**టంగుటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**




టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, సిబ్బంది కలిసి అనంతవరం గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న కసుకుర్తి అంజయ్యను పట్టుకుని అతని వద్ద 9 సీసాలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పొగాకు రైతులకు అవగాహన

**టంగుటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలపరిధిలోని కట్టుబడిపాలెం, కే.ఉప్పలపాడు గ్రామాల్లో పొగాకు రైతులకు పొగాకు పంట ఉత్పత్తి నియంత్రణ, పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై టంగుటూరు పొగాకు బోర్డు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలో వివిధ దేశాలు పండిస్తున్న పొగాకు పరిమాణాన్ని వివరించారు. ఈ సంవత్సరం ప్రపంచంలో ఇతర దేశాలు అధిక ఉత్పత్తి అవ్వడం వలన గత సంవత్సరం లాగా అధిక ధరలు ఉండవని, ఇండియన్ టొబాకో అసోసియేషన్ వారు ఇచ్చిన హెచ్చరికను చదివి వివరించారు. అలాగే ప్రస్తుతం కర్నాటకలో పొగాకు మార్కెట్‌లో సరైన ధరలు, కొనుగోలు దారులు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా మిరప, శనగ, దనియాలు, కంది, మినుము, పెసర పంటలు వేసుకోవాలన్నారు. వాతావరణ సూచనల ప్రకారం ఈనెల 28నుండి 30వ తేదీ వరకు అధిక వర్షం పడే అవకాశం ఉందని, కావున నారుమడి రైతులు, పొగాకు రైతులు బోర్డును, సీటీఆర్ఐ వారిని అడిగి తదనుగుణంగా సూచనలు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఐటీసీ క్రాప్ డవలప్‌మెంట్ మేనేజర్ జి.వెంకటరావు, క్రాప్ డవలప్‌మెంట్ మేనేజర్ శ్రీనివాసరావు, రామాంజనేయులు, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వర్తించకపోతే కఠిన చర్యలు

- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త**



అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు నాణ్యమైన విద్య పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని 11వ వార్డు ఎస్టీ కాశిరెడ్డి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం భోజన నమోదు టైం టేబుల్ భోజనం మెనూ ఫుడ్ స్టాకు అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు నాణ్యతను స్వయంగా పరిశీలించి, ప్రీస్కూల్ పిల్లలు హాజరు పట్టిక గర్భిణీలు బాలింతలు హాజరు నమోదు అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలు ఎత్తులు బరువులను ఆయన స్వయంగా పరిశీలించి అవకతవకలు జరిగితే సహించేది లేదని కఠినంగా అంగన్‌వాడీ టీచర్‌కు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నాణ్యమైన పప్పులు, నూనె, గుడ్లు, ఖర్జూరాలు, బాలామృతం తదితర ఆహార పదార్థాలు సక్రమంగా అందించకపోతే సహించేది లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ సమయపాలన పాటిస్తూ చిన్న పిల్లల పట్ల ప్రేమానురాగాలతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించకపోతే ప్రభుత్వ ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్ లేక ఇబ్బంది పడుతున్నామని అంగన్‌వాడీ టీచర్ మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరగా విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దుర్గ, స్థానిక నాయకులు అంజయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ

- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**





మండల కేంద్రమైన కురిచేడులోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో శుక్రవారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సందర్శించి అక్కడి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచి, శుభ్రత, డైలీ మెనూపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ విద్యార్థినీలతో కలిసి భోజనం చేయడం నాకెంతో ఆనందంగా ఉందని ఆనాటి స్కూల్ రోజుల గుర్తొస్తున్నాయని డాక్టర్ లక్ష్మీ అభిప్రాయపడ్డారు. భోజనం రుచిపై డాక్టర్ లక్ష్మీ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే పప్పు నీరుగా ఉందని సరి చేసుకోవాలని, విద్యార్థులకు పెట్టే భోజనంలో రాజీ పడకుండా నాణ్యత పాటించాలని ప్రభుత్వం ఇచ్చిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని ఆమె సిబ్బందిని కోరారు. మన మంత్రి వర్యులు విద్య పట్ల పాఠశాలలో అందుతున్న వస్తువుల పట్ల, మధ్యాహ్న భోజనం గురుకుల పాఠశాలలో ఆహార ఏర్పాట్లు పట్ల శ్రద్ధ వహిస్తున్నారని ఆమె వివరించారు. మన కూటమి ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పేద బడుగు, బలహీన వర్గాలలో ఉన్న నైపుణ్యతను గుర్తించి గురుకుల పాఠశాల ద్వారా ఉన్నత చదువులకు ఎదిగి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు అన్ని విధిలా మన ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె వివరించారు. అక్కడ విద్యార్థులను, సిబ్బందిని సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు త్వరలో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేస్తామని అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్‌తో, మంత్రితో చర్చించడం జరిగిందని అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**



దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విజయ్ బ్లడ్ బ్యాంకు వెల్ఫేర్ అసోసియేషన్, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా రక్తదాన శిబిరంను నిర్వహించినట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ తెలిపారు. 25 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఈ రక్తంను తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఉపయోగిస్తారని వివి విజయ్ బ్లడ్ బ్యాంక్ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ వి.సుజాత, వై.వరలక్ష్మీ, టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ జి.వేణు, డాక్టర్ కే.ప్రభుదాసు, డాక్టర్ కే.నరేష్, డాక్టర్ జి.హనుమంతరావు అధ్యాపకులు కే.యోగి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జ్ విజయ బ్లడ్ బ్యాంకు సహకరించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంను నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లు అందజేశారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి

**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**



దర్శిలోని అయ్యప్ప స్వామి గుడిలో స్వాములకు కొత్తపాలెం మహిళలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, కొత్తపాలెం మహిళలు పాల్గొన్నారు.

## ఏపీసీపీడీసీఎల్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ : డైరెక్టర్ రామదాసు

**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**



దర్శిలోని ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌కి ముఖ్య అతిధులుగా ఫైనాన్స్ డైరెక్టర్ కే.రామదాసు పాల్గొని మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పాత విద్యుత్ బకాయిలను వసూళ్ల చేయాలని, బిల్లు స్టార్ సర్వీసెస్, ఎంఏటీఎస్ అడిషనల్ లోడ్ క్లాసెస్ బకాయిలను వసూళ్ల చేయాలని సిబ్బందికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ సుబ్బారావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరింగ్ పి.శ్రీనివాసులు, ఏడీఈ కే.పిచ్చయ్య, చీమకుర్తి ఏడీఈ మోహన్‌రావు, డివిజన్ పరిధిలోని ఏఈలు అందరూ పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**దర్శి, నవంబర్ 29, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని ఎస్సీ కాలనీ నందు శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా జోనల్ మలేరియా డిప్యూటీ డైరెక్టర్ జి.వీర్రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంట్లో బయట నీరుని నిల్వ లేకుండా చూసుకోవాలని తొట్లో డ్రమ్ములు వాటర్ కంటైనర్స్‌ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తగు జాగ్రత్తలను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దర్శి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్.బసవరెడ్డి, హెచ్‌వి సుభాషిణి, జోనల్ మలేరియా ఆఫీసర్ సుధాకర్, శ్రీనివాసరావు, శివపార్వతి, ఆశా వర్కర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పన్నుల బకాయిలు వసూలు చేయాలి - సిపిఎం డిమాండ్

**ఒంగోలు టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త**

నగరపాలక సంస్థకు ప్రభుత్వ కార్యాలయాల నుండి పన్నుల బకాయిలు వసూలు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా అధికారుల అలసత్వం వల్ల రూ.40 కోట్లు పన్నుల బకాయి ఉందని, నివాస గృహాల యజమానుల నుండి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న వైనాన్ని గుర్తెరగాలన్నారు. పన్నుల బకాయి వల్ల మున్సిపల్ కార్మికులకు వేతనాలు అందడం లేదని, పార్కుల నిర్వహణ అంతంత మాత్రంగా వుందన్నారు. రెవిన్యూ విభాగం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పన్నుల బకాయిలు వసూలు చేయాలని, తద్వారా మున్సిపల్ సిబ్బందికి మేలు, నగర అభివృద్ధి సాధ్యం అన్నారు.

## చెత్త కేసులతో సమయం వృధా

**ఒంగోలు టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త**

పోలీస్ సిబ్బంది ఖాళీగా ఉన్నట్లు చెత్త కేసులు అప్పగిస్తుండటం బాధాకరం. సోషల్ మీడియాలో వృధా కామెంట్స్ చేస్తూ, సంపాదన కోసం బయోపిక్‌లు తీస్తూ కాలం గడిపే ఆర్‌జివికి అనవసర ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా కేసులు ఉన్నట్లు జనం భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపిపై కేసు సంబంధించి ఓ పోలీస్ అధికారిపై విచారణ దండగ మాలిన వ్యవహారం అని అభిప్రాయం ఉంది. కొరగాని కేసులను జిల్లా పోలీస్ శాఖకు అప్పగించడంపై మేధావి వర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిని హెచ్చరించడం, వారిపై మెటా సంస్థకు ఫిర్యాదు చేయకుండా హడావుడి వల్ల ప్రయోజనం లేదనే. ఇక రాజకీయ ప్రమేయం ఉన్న కేసులకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదనే. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ ఉన్నతాధికారి అమెరికా ప్రభుత్వాన్ని ఆశ్రయం ఇవ్వాలని కోరుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇదే విషయమై పౌరసమాజం కన్వీనర్ జి. నరసింహారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ పోలీస్‌ల విలువైన సమయం, ప్రజాధనం వృధా తప్ప ప్రయోజనం లేదని, గ్రామాలు మొదలుకొని పట్టణాల దాకా శాంతిభద్రతల పర్యవేక్షణపై దృష్టి పెడితే బాగుంటుందన్నారు. సైబర్‌మోసాలపై బ్యాంక్ సిబ్బందికి పోలీస్‌లు అవగాహన కల్పించడం చూస్తున్నామని, చెత్త కేసులు అప్పగించడం సరికాదని, పెట్రోలింగ్ పెంచితే దొంగతనాలు, దోపిడీలు తగ్గుముఖం పడతాయని అర్థం చేసుకోవాలన్నారు. రాజకీయ వ్యవస్థ ప్రక్షాళనకు సమయం ఆసన్నమైందని, జనం తిరగబడక ముందే పాలకులు మేలుకోవడం మంచిదన్నారు.

## హిందీ మెటీరియల్ బుక్ పంపిణీ

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**



కొత్తపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హిందీ ఉపాధ్యాయుడు పల్లె కృష్ణమూర్తి రూపొందించిన హిందీ మెటీరియల్ బుక్‌ను ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ మాట్లాడుతూ నూరుశాతం ఉత్తీర్ణత, ఎ1 గ్రేడ్ సాధించేందుకు హిందీ మెటీరియల్ రూపొందించడం స్ఫూర్తిదాయకమని, పాఠశాల అభివృద్ధిలో, విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయుల కృషికి ఇదే నిదర్శనం అన్నారు.

30-11Pg5.qxd:30-11Pg5.qxd 01/01/01 8:26 AM Page 1



# ఇంకా కొలిక్కిరాని 'మహా' సీఎం ఎంపిక



## షిండే అలక! సొంతూరికి పయనం..

### మహాయుతి శాసన సభాపక్ష భేటీ రద్దు

**ముంబయి, నవంబరు 29:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై ఇప్పటికీ పీటముడి వీడలేదు. ఢిల్లీలో అత్యవసరంగా కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన ముగ్గురునేతలు ఎవరికివారు ముభావంగా ఉన్నారు. ఢిల్లీలో ఫడ్నవిస్, ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లు హోంమంత్రితో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆతర్వాత ఎటూ తేలకపోవడంతో ఒకటిరెండురోజుల్లోనే స్పష్టత వస్తుందని, సీఎం అభ్యర్థి ఖరారవుతారని అందరూ పేర్కొంటున్నారు. అయితే షిండే మాత్రం అలకబూనినట్లు స్పష్టం అవుతోంది. ఢిల్లీనుంచి రాగానే జరగాల్సిన మహాయుతి శాసనసభా పక్ష సమావేశం రద్దయింది. తిరిగి ఆదివారం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా సీఎం ఏక్‌నాథ్‌షిండే తన స్వగ్రామానికి బయలుదేరి వెళ్లిపోయారు. సతారా జిల్లాలో జావాలి తాలూకాలోని దారే గ్రామం షిండే స్వగ్రామం. ఇక సీఎం పదవి ఎటూ తేలకపోవడంతో అసహనం కూడా కేడర్‌లో పెరుగుతోంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు, ఆశావహుల్లో కూడా మరింత నిరాశా నిస్పృహలు పెరిగిపోయాయి. శుక్రవారం నిర్వహిస్తామని ఢిల్లీలో చెప్పిన షిండే ముంబయికి చేరుకునేసరికి సమీకరణాలు మారిపోయాయి. దీనితో శాసనసభా పక్ష సమావేశం రద్దుచేసారు. ఢిల్లీ నుంచి వచ్చిన తర్వాత కూడా షిండే ముఖ్యమంత్రి పదవి ఎంపికలో తానేమీ అడ్డంకిని కాబోనని, ప్రధానిమోడీ, కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎలా చెపితే అలా నడుచుకుంటానని చెపుతూ వచ్చారు. అదే పంథాలో కొనసాగుతున్నారు. షిండేస్థానంలో బిజెపి నాయకుడు ఫడ్నవిస్ అవుతారని, ఎందుకంటే ఎక్కువ సీట్లు సాధించడంతో ఆపార్టీ నాయకుడే సీఎం కావాలని చెపుతున్నారు. శివసేనలో కూడా బిజెపి ఆఫర్‌చేస్తే షిండే డిప్యూటిసిఎం పదవి కూడాచేపడతారని చెపుతున్నారు. సేనలోనే రెండో గ్రూపు ఎట్టిపరిస్థితుల్లోను నంబర్‌టూ స్థానాన్ని అంగీకరించబోమని, రెండున్నరేళ్లకుపైగా సీఎం చేసి సమర్ధవంతమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్న తమ నాయకుడిని నంబర్‌టూలో చూడలేమని ఆయన విధేయులు చెప్పుకొస్తున్నారు. బిజెపి తన శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకున్న తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని చెపుతున్నారు. ఢిల్లీ ట్రిప్‌లో షిండే అమిత్‌షాను కలిసి తదుపరి ప్రభుత్వం ఏర్పాటు ప్రకియపై చర్చలు జరిపారు. ఆయనతోపాటే డిప్యూటీలు ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు కూడా అమిత్‌షాను కలిసి తమతమ అభిప్రాయాలను వివరించారు. అక్కడే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను కూడా కలిసి చర్చలు జరిపారు. చర్చలు ఫలప్రదంగా ముగిసాయని ముగ్గురు నేతలు వివరించడం గమనార్హం.



## బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ కష్ణదాస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్

**ఢాకా, నవంబరు 29:** ఇస్కాన్‌కు చెందిన ప్రచారకర్త చిన్మయ్ కృష్ణదాస్ బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన కేసులో అక్కడి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఆయన బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయనతోపాటు ఇస్కాన్‌తో సంబంధమున్న మరో 17 మందికి చెందిన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన లావాదేవీలను నెల రోజులపాటు నిలిపివేయనున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఈ మేరకు బంగ్లాదేశ్ బ్యాంక్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (బిఎఫ్ఐయు) వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. 17 మంది వ్యక్తులు చేస్తున్న వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాల సమాచారం, లావాదేవీల వివరాలను బ్యాంకులు మూడు రోజుల్లోగా తమకు పంపాలని బిఎఫ్ఐయు కోరింది.

అక్టోబరు 25న బంగ్లాదేశ్‌లోని ఢాకాలో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్న కృష్ణదాస్ ఆ దేశ జెండాను అగౌరవపరిచారని ఆరోపణలు వస్తున్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి చెందిన నేత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అదే నెల 30న కృష్ణదాస్‌తోపాటు9ఉ 18 మందిపై కేసు నమోదు చేశారు. ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు.

ఈ నేపథ్యంలో చెలరేగిన ఘర్షణల్లో ఓ న్యాయవాది ప్రాణాలు కోల్పోయారు. దీంతో అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం (ఇస్కాన్) కార్యకలాపాలపై నిషేధం విధించాలని ఓ న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు దానిని కొట్టివేసింది.

# పోలింగ్ ముగిసాక ఓటింగ్ శాతం ఎలా పెరిగింది?




## 76 లక్షల ఓట్లు ఒక్కగంటలోనే వేయడం సాధ్యమా?

### కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం

**న్యూఢిల్లీ, నవంబరు 29:** మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌పై ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. పోలింగ్‌ముగిసిన తర్వాత ఒక్కసారిగా ఏడుశాతం పోలింగ్ ఎలా పెరిగిందని అనుమానం వ్యక్తం చేసింది. తమ అనుమానాలు స్పష్టం చేస్తూ మొత్తం 12 పేజీల డాక్యుమెంట్‌ను కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్నికల కమిషన్‌కు అందించారు. మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషి వ్యక్తం చేసిన అనుమానాలు కూడా నివృత్తి చేయాలని కోరారు. ఏకపక్షంగా ఓటర్ల తొలగింపు జరిగిందని, వెనువెంటనే ప్రతి నియోజకవర్గంలో 10వేల ఓటర్లను చేర్చారని, రెండో అంశం ఓటింగ్ శాతం అనుకోకుండా హటాత్తుగా అనూహ్యంగా ఎలా పెరుగుతుందని ప్రశ్నలు వేసారు. ఎన్నికల సంఘం ఈ ఓటర్ల అవకతవకలపై విచారణ జరిపించాలని కోరారు. మహావికాస్ అగాఢి సానుభూతిపరుల ఓట్లను తొలగించి ఆ ఖాళీలో బిజెపి తరపున ఓట్లు చేర్పించారని అనుమానం వ్యక్తం చేసారు. మహాయుతి ఓటర్లు పెరగడంతోనే ఈ విజయం సాధ్యం అయిందని అన్నారు. ఈ అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఏకపక్షంగా ఓటర్ల చేర్పు, మార్పులు, ఓట్ల తొలగింపులపై విచారణ జరగాలని, అలాగే ఒక్కసారిగా 47 లక్షలమంది ఓటర్లుపెరిగారని, జులై 2024నుంచి నవంబరు 2024 మధ్య కాలంలో భారీ మొత్తంలో ఓటర్ల తొలగింపు, అలాగే మహాయుతికి అనుకూలంగా ఓట్ల చేర్పు జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రంలో మొత్తం 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సగటున 50వేల మంది ఓటర్లుపెరిగారని, అధికార కూటమి ఎత్తుగడలకు అనుగుణంగానే ఈ ఓటర్లచేర్పు జరిగిందని అందువల్లనే మహాయుతి 47 స్థానాలనుంచి భారీవిజయం సాధించ గలిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. తుల్జాపూర్ స్థానంలో ఓటర్ల జాబితాలను తారుమారు చేసారని, బోగస్ ఋూధార్ కార్డులను సృష్టించారని, ఫోటోలు, పేర్లు మార్చివేసారని,దీనివల్ల అక్రమ ఓట్లకు తావిచ్చారని ఆరోపించారు. తుల్జాపూర్ స్థానం కాంగ్రెస్ ప్రతినిది మధుకర్‌రావుచవాన్ 1999 నుంచి 2014వరకూ కాంగ్రెస్ వైపే ఉండేదని గుర్తుచేసారు.

ఈసారి బిజెపికి చెందిన రాణాజగత్‌సిన్హ పాటిల్ 37 వేల ఓట్ల తేడాతో గెలిచారని, బిజెపి గతంలో ఎన్నడూ ఈ సీటును గెలవలేదని అన్నారు. అలాగే ఎన్నికల్లో పోలింగ్‌పూర్తిఅయిన ఐదు గంటల సమయానికి 58.22శాతం పోలింగ్‌జరిగిందని చెప్పిన ఈసీ తర్వాత రాత్రి 11.30 గంటలకు 65.2శాతం నమోదయిందని వెల్లడించిందని గుర్తుచేసారు. ఆ తర్వాత చివరకు 66.5శాతం నమోదయినట్లు ప్రకటించారు. అదికూడా ఓట్లలెక్కింపునకు కొద్ది గంటలముందు మాత్రమే జరిగిందని ఆరోపించారు. 70 లక్షల ఓట్లు చివరి గంట సమయంలో పోల్ అయ్యాయనంటే నమ్మశక్యం కాదని కాంగ్రెస్ ఆరోపించింది. ఓటరుకు సగటున రెండునిమిషాలు తీసుకున్నా 76 లక్షల మంది ఓటర్లు ఒకే గంటలో ఎలా పోల్ చేస్తారని ప్రశ్నలు కుమ్మరించింది. ఈ అవకతవకలు, లోపాల దృష్ట్యానే మహారాష్ట్ర ఎన్నికలపై అనేక అనుమానాలున్నాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. అయితే గతంలో హర్యానా ఎన్నికలపై ఇచ్చిన ఫిర్యాదుపై ఈసీ స్పందించింది.

ఇవన్నీ నిరాధార ఆరోపణలని, ఎన్నికల ఫలితాలు ప్రతికూలంగా రావడంతోనే అనవసర అనుమానాలు వస్తున్నా యని, రాజకీయ పార్టీలు కొన్ని నిరాధార ఆరో పణలు చేసి సంచలనాలు సృష్టించేందుకు తాపత్రయ పడుతున్నాయని ఆరోపించింది. ఎన్నికల్లో ఇకపై ఈవీఎంలు వద్దని బ్యాలట్ పత్రాల ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని పట్టు బట్టిన కాంగ్రెస్‌కు ఎన్నికల సంఘం ఈ వాదనలన్నింటినీ తోసిపుచ్చింది.



## బ్యాలట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి

### ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్‌యాదవ్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎం)ల ద్వారా ఎన్నికలు నిర్వహించం వల్ల అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఇవిఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చనేది రుజువు కూడా అయ్యిందని ఆర్‌జెడి చీఫ్, కేంద్ర మాజీ మంత్రి లాలూప్రసాద్ యాదవ్ అన్నారు. ఇవిఎంల ద్వారా ఎన్నికల నిర్వహణను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని చెప్పారు. ఇవిఎంలకు బదులుగా మునుపటిలా బ్యాలట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని లూలూప్రసాద్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన బ్యాలట్‌తో ఎన్నికలు నిర్వహిస్తే పారదర్శకత ఉంటుందన్నారు. అదేవిధంగా వచ్చే యేడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడి ఘనవిజయంసాధిస్తుందని ధీమావ్యక్తం చేశారు.

# అంతర్గత లోపాల వల్లనే కాంగ్రెస్ ఓటమి

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో దిగ్గజనేతల అభిప్రాయం

**న్యూఢిల్లీ, నవంబరు 29:** మహారాష్ట్ర, హర్యానాల్లో ఎదురయిన ఘోర ఓటమిని విశ్లేషించుకున్న కాంగ్రెస్ అగ్రనేతలు అంతర్గతంగా వచ్చిన లోపాలే కారణమని తేల్చారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన వర్కింగ్‌కమిటీ సమావేశంలో నేతల్లో నెలకొన్న ఐక్యత, అంతర్గత కుమ్ములాటలు, ఒకరిపై ఒకరువిమర్శలు చేసుకోవడంవల్లనే ఓటమి ఎదురయిందని ఇలా అయితే ఎన్నికల్లో ఎలా సమైక్యంగా పనిచేస్తామని నేతలు సమావేశంలో ప్రశ్నలు లేవనెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోవడంవంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని ఈ విషయంలోనే కఠిన క్రమశిక్షణ అవసరమని అన్నారు. కలిసికట్టుగా పోరాడకుండా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలమని అన్నారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే ఈ ఫలితాలనుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. పార్టీలోక్రమశిక్షణ ఎంతోముఖ్యమని, ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలని,అదే మన ఆయుధమని, పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ భావించాలని, పార్టీ బలంపైనా మనశక్తి పెరుగుతుందని భావించాలని ఖర్గే సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనంచేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలునాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లోప్రభుత్వాలను ఏర్పాటుచేసాయని కానీ మన పనితీరు ఆశించినవిదంగా లేదని ఇదిభవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారుతుందని అన్నారు. పార్టీని పరిస్థితులకు అనుగుణంగా మార్చాలని, అందుకు నేతలంతా మరింత కష్టపడాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిముందునుంచే సిద్ధం కావాలని, ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, ఈవీఎం ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయని, ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పాక్షికంగా జరిగేలా ఈసీ వ్యవహరించాలని లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎ సాధించిన ఫలితాల తర్వాత అసెంబ్లీ ఎ న్నికల్లో ఫలితాలు చూసిన విశ్లేషకులు సందిగ్ధంలో ఉన్నారన్నారు. ఎన్నికలకు వ్యూహాలు ముందే రూపొందించాలని, ప్రచారం మెరుగుపరిచేందుకు తప్పుడు సమాచారం ఎదుర్కొనేందుకు మెరుగైన మార్గాలను అభివృద్ధిచేసుకోవాలని, దేశవ్యా ప్తంగా ప్రజల అజెండాను అమలుచేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలాముఖ్య మన్నారు. లోక్‌సభ ఎ న్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు మాకు ఎంతోనిరాశ కలిగించా యన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్ర స్థాయి నుంచి ఎఐసిసి వరకూ మార్పులు తీసుకు రావాలని ఖర్గే సూచించారు.



## డొనాల్డ్ ట్రంప్‌కు ప్రాణహాని..రష్యా ప్రెసిడెంట్ పుతిన్

**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో అగ్రరాజ్యానికి కాబోయే అధ్యక్షుడిపై రష్యాఅధినేత వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఆయన తెలివైన రాజకీయనేత అని అన్నారు. అయితే, ఇటీవల ఆయనపై జరిగిన హత్యాయత్నాలు దిగ్భ్రాంతి కలిగించాయన్న పుతిన్ ప్రస్తుతం ట్రంప్ ప్రాణాలకు రక్షణ లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

కజకిస్థాన్‌లో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న రష్యా అధినేత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా ప్రచారంలో జరిగిన ఘటనలను గుర్తుచేసుకున్నారు. 'అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్‌పై పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది ఒకటికంటే ఎక్కువసార్లు ఆయనపై హత్యాయత్నాలు జరగడం విచారకరం. నా ఆలోచన ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకుని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా' అని పుతిన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఇటీవల దీర్ఘశ్రేణి క్షిపణులను ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇచ్చిన అనుమతుపై పుతిన్ తీవ్రంగా స్పందించారు. ఇది ఉద్రికత్తలను మరింత పెంచే నిర్ణయమని ఆగ్రహించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చాక దీనికి పరిష్కారం కనుగొంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. చర్చలకు మాస్కో సిద్ధంగా ఉందన్నారు.

ఉక్రెయిన్‌కు తాము అందిస్తున్న దీర్ఘశ్రేణి క్షిపణులను (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) రష్యా భూభాగంపై దాడికి వినియోగించుకునేందుకు అనుమతిస్తున్నట్లు బైడెన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని మాస్కో తీవ్రంగా ఖండించింది. తమ దేశంపైకి క్షిపణులు వస్తే తగిన విధంగా బదులిస్తామని హెచ్చరించింది. అన్నట్లుగానే ఇటీవల కీవ్‌పై రష్యా సేనలు దూకుడు పెంచాయి. క్షిపణులతో విరుచుకుపడుతున్నాయి. దీంతో ఉద్రికత్తలు మరింత తీవ్రమయ్యాయి.

## టార్చ్‌ర్యాలీలో ఎగిసిపడిన మంటలు

### 30 మందికి గాయాలు



**భోపాల్, నవంబరు 29:** పదిహేనేళ్లక్రితం నిషేధిత సిమి సభ్యులచేతిలో హత్యకు గురయిన ముగ్గురు అమరవీరుల సంస్మరణార్థం నిర్వహించిన జ్యోతిర్యాలీ 30 మందిని గాయపరిచింది. ప్రతి ఏటా నవంబరు 28వ తేదీ ఈ ముగ్గురుయువకుల సంస్మరణార్థం వారికి నివాళులర్పిస్తూ ఆ ప్రాంత వాసులు ర్యాలీలు నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా నిర్వహించిన ర్యాలీలో ముగింపు దశకు వచ్చేసరికి వికటించి 30మందికికాలిన గాయాలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వాలో ఈసంఘటన చోటుచేసుకుంది. టార్చ్ ర్యాలీ నగరంలోని క్లౌ టవర్ వద్దముగుస్తుంది. ఈ టార్చ్‌లన్నింటినీ నీటితో నింపిన ఒక ట్యాంక్‌లో పడేస్తారు. ముగింపు సమయంలోనే ఏర్పడిన తొక్కిసలాట అయితేనేమి కోలాహలం అయితేనేమి మంటలు ఎగిసిపడి 30 మందిని గాయపరిచాయి. నీళ్లునింపిన కంటైనర్‌లో వీటిని ఉంచి మంటలను ఆర్పివేస్తారు. ఈతరుణంలోనే మంటలు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు వెనువెంటనే మంటలు తాకాయి. 30 మందిలో మహిళలు,చిన్నారులు కూడా ఉన్నారు. వీరందరిని జిల్లాఆసుపత్రికి తరలించామని, 18మందికి చికిత్సచేసి డిశ్చార్జి చేసినట్లు ఎస్పీ రాయ్ తెలిపారు. మిగిలిన 12మందికి కూడా చికిత్స జరుగుతోందని, వీరికిప్రాణాపాయం లేదని ప్రస్తుతం నిలకడగానే ఉందన్నారు. హైదరాబాద్ బిజెపి ఎమ్మెల్యే టి.రాజా ర్యాలీ ప్రారంభంలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. 26/11 ముంబయి దాడుల మృతులకు సంతాపసూచకంగా నివాళులు కూడా అర్పించారు.

# రెండో త్రైమాసికంలో తగ్గిన ఆర్థికవృద్ధి



### జులై-సెప్టెంబరు మధ్య కాలంలో 5.4% నమోదు

**న్యూఢిల్లీ,నవంబరు 29:** భారత్ ఆర్థికవృద్ధి జులై సెప్టెంబరు త్రైమాసికంలో స్వల్పంగా తగ్గింది. రెండేళ్ల కనిష్టానికి నమోదయినట్లు కేంద్రం ప్రకటించింది. 5.4శాతంమాత్రమే ఉందని తెలిపింది. గత ఏడాది ఇదే కాలంలో 8.1శాతం నమోదయిన ఆర్థిక వృద్ధి ఒక్కసారిగా తగ్గింది. ఉత్పత్తిరంగం మందగించడంవల్లనే వృద్ధి మందగించిందని ఆర్థికశాఖ వెల్లడించింది. జులై సెప్టెంబరు త్రైమాసికంలోచైనాజిడిపి వృద్ధి కూడా 4.6శాతంగా నమోదయింది. భారత్‌చైనా ఆర్థిక వృద్ధిని అధిగమించడంతో శరవేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా ఇప్పటికీ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో 2022 మూడోత్రైమాసికంలో 4.3శాతంగా కనిష్ట వృద్ధిని నమోదు చేసింది. కేంద్ర అర్థగణాంకశాఖ వివరాలప్రకారం స్థూల ఆర్థిక విలువలజోడింపుఎను చూస్తే వ్యవసాయ రంగం 3.5శాతం జులై సెప్టెంబరుత్రైమాసికంలోనమోదుకాగా గత ఏడాది 1.7శాతంనుంచి గణనీయంగా వృద్ధిని నమోదుచేసిందని ఆర్థికవేత్తలుచెపుతున్నారు. ఏప్రిల్‌సెప్టెంబరు మాసాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆరుశాతంగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో కేవలం 8.2శాతం ఆర్థికవృద్ధినమోదయింది. ఈ ఏడాది స్వల్పంగా తగ్గిందని కేంద్ర అర్థగణాంకశాఖ వెల్లడించింది. ఇక ఉత్పత్తిరంగం వృద్ధి 2.2శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రెండోత్రైమాసికంలోనే ఈ క్షీణత నమోదయింది. ఏడాది క్రితం ఇదే కాలంలో 14.3శాతం వృద్ధి ఉందని, కొంతమేర తగ్గిందని చెపుతున్నారు. ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో జిడిపి వృద్ధి 8.2 శాతం నుంచి 6శాతానికి తగ్గింది. అయితే మొదటి త్రైమాసికంలో ఆర్థికవృద్ధి మాత్రం 6.7శాతం వద్దనే స్థిరంగా ఉందని ఎన్ఎస్ఒ వెల్లడించింది.



## మహిళలను కించపరిస్తే రూ.500 జరిమానా

### మహారాష్ట్రలోని సౌందాలా గ్రామంలో పంచాయతీ తీర్మానం

**ముంబయి, నవంబరు 29:** ఆగ్రామంలో ఎవరైనా సరే మహిళలపట్ల అసభ్యపదజాలం ఉపయోగించినా అసభ్యకర వైఖరిని ప్రదర్శించినా 500 రూపాయలు జరిమానా విధిస్తారు. మహారాష్ట్రలోని సౌందల గ్రామంలో గ్రామసర్పంచ్ తీసుకున్న నిర్ణయాన్ని ఇపుడు గ్రామంలో అందరూ వేయినోళ్ల కొనియాడుతున్నారు. అహల్యనగర్ జిల్లాలోని నేవాసా తహసీల్‌లో ఉన్న ఈగ్రామం ముందురోజు గ్రామసభ నిర్వహించి తీర్మానాన్ని ఆమోదించింది. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేవిధంగా ఉండాలని, హుందాగా వ్యవహరించాలని, వారి హుందాతనాన్ని అగౌరవ పరిచినా ఎవ్వరైనా సరే వారికి 500 రూపాయలు జరిమానా విదించాలనినిర్ణయించినట్లు సర్పంచ్ శరద్ అర్గాడే వెల్లడించారు. మన తల్లులు, సోదరీలపట్ల అసభ్యపదజాలం కట్టడిచేసేందుకు ఈనిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ముంబయికి 300 కిలోమీటర్ల దూరంలో ఈగ్రామం ఉంది. ఎవరు ఇలా అగౌరవ పరిచినాసరే వారు ముందు తమ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారన్నది గుర్తుంచుకో వాలని ఇలాంటి పదజాలాన్ని తాము నిషేధి స్తున్నామని, ఎవరు అతిక్రమించి అసభ్యపదాలు వాడినా రూ.500జరిమానా విధిస్తారన్నారు.

# ఎన్నికలముందు తొలగించిన ఐఎఎస్‌కు రీపోస్టింగ్




### జార్ఖండ్‌లో సోరెన్ ప్రభుత్వం తక్షణ చర్యలు

**రాంచి, నవంబరు 29:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల విధులనుంచి తొలగించిన ఐఎఎస్ అధికారి మంజునాథ్ భజంత్రిని హేమంత్‌సోరెన్‌ప్రభుత్వం రాంచి జిల్లా డిప్యూటి కమిషనర్‌గా నియమించింది. బిజెపి ఫిర్యాదుతో ఆయన్ను ఎన్నికల సంఘం తొలగిస్తూ ఆదేశాలు జారీచేసింది. జెఎంఎం అధినేత హేమంత్‌సోరెన్ ప్రమాణస్వీకారంచేసిన కొన్ని గంటలకే ముందు ఐఎఎస్ అధికారిని పునర్నియమించారు. 2011 బ్యాచ్ ఐఎఎస్ అధికారి రాంచి డిసిగా నియమించారు. ఎన్నికల కోసమని గత సెప్టెంబరు 30వ తేదీ ఆయన్ను డిసిగా నియమించారు. అక్టోబరు 15వ తేదీ ఆయన్ను ఎన్నికల సంఘం తొలగించింది. బిజెపి లీగల్‌సెల్ సిఇఒకు ఫిరానయదుచేయడంతో జార్ఖండ్‌రాష్ట్ర జీవనోపాధి ప్రోత్సాహక సొసైటీ సిఇఒగా మార్చింది. తిరిగి సోరెన్ బాధ్యతలు స్వీకరించిన వెంటనేఐఎఎస్ భజంత్రిని డిప్యూటి కలెక్టర్‌గా మళ్లీ నియ మించారు. 2014 ఐఎఎస్ అధికారి అయిన రాంచి ప్రస్తుత డిసి వరుణ్‌రంజన్‌ను జార్ఖండ్ పారిశ్రామిక మౌలికవసరుల అభివృద్ధి సంస్థకు బదిలీచేసారు. అలాగే గనులశాఖ అదనపు కమిష నర్‌గా బాధ్యలు అప్పగించారు. దేవ్‌ఘర్ డిసిగా ఉన్నకాలంలో భజంత్రిపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబే,మరో ఎనిమిది మంది ఫిర్యాదులుచేసారు. వీరంతా దేవెయిర్‌పోర్టులోని ఎటిసి గదిలోకి ప్రవేశించి బలవంతంగా తమ ఛార్టర్డ్ విమానం టేకాఫ్‌కు క్లియరెన్సులు తీసుకున్నారని అప్పట్లో ఫిర్యాదులు వచ్చాయి. దీనితో ఇరువురిమధ్య ట్విట్టర్ వార్ కొనసాగింది. ఐఎఎస్ అధికారిపై నిషికాంత్ దూబే కూడా ఫిర్యాదులు చేసారు. అధికార రహస్యాల చట్టాన్ని దుర్వినియోగంచేసి దేశద్రోహనేరానికి పాల్పడ్డారని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తే జార్ఖండ్‌హైకోర్టు ఈ ఎఫ్ఐఆర్‌ను

## అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం

**ముంబయి, నవంబరు 29:** అరేబియా సముద్ర జలాల్లో ఇటీవలికాలంలో భారీ ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతున్నాయి. సముద్రజలాల్లో గస్తీనౌకలు పెరగడంతో ఎక్కడికక్కడ స్మగ్లర్ల ఆటకట్టిస్తున్నారు. తాజాగా సముద్రంలో రెండు ఫిషింగ్ బోట్లలో ఏకంగా 500 కిలోల డ్రగ్స్‌ను అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు నౌకాదళం ప్రకటించింది. శుక్రవారం నౌకాదళం ఎక్స్‌లో పోస్టుచేసింది. శ్రీలంకకు చెందిన రెండు ఫిషింగ్ బోట్లలో అక్రమరవాణాచేస్తున్న 500 కిలోల డ్రగ్స్‌ను ఇండియన్ నేవీ సీజ్‌చేసింది. శ్రీలంకనేవీ, ఇన్‌ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ ఎప్పటికప్పుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించిన ఇండియన్ నేవీ డ్రగ్స్ అక్రమ రవాణాచేస్తున్న బోట్లను అడ్డగించింది. డ్రగ్స్ ఉన్న బోట్లను గుర్తించడానికి విస్తృత ఏరియల్ సర్వేనిర్వహించామని, డ్రగ్స్ రవాణాచేస్తున్న రెండు బోట్లను అందులో ఉన్న సిబ్బందిని శ్రీలంకకు అప్పగించామని ఇండియన్‌నేవీ ట్వీట్ చేసింది. ఈ ఆపరేషన్‌డ్రగ్స్ రవాణాను అరికట్టడంలో భారత్ శ్రీలంక మధ్య ఉన్న పటిష్ట సంబందాలను మరింత బలోపేతం చేస్తుందని భారతీయ నౌకాదళం వెల్లడించింది. అంతేకాకుండా భారతీయ నౌకాదళం ఒక యుద్ధ నౌకను కూడా రంగంలోకి దించింది. వైమానిక గస్తీతోపాటు జలవనరుల్లో ఈ నౌకలు నిరంతరంగస్తీ తిరుగుతాయి. ప్రస్తుతం ఆపరేషన్‌లో 500 కిలోల వజ్రపురంగులో ఉన్న మత్తు పదార్థాన్ని స్వాధీనంచేసుకున్నారు. అరెస్టుచేసిన వీరందరినీ శ్రీలంక అధికారులకు అప్పగించామని అన్నారు. సముద్రజలాల్లో భద్రతను పెంపొందించి గస్తీని పెంచిన తర్వాత భారత్ నార్కొటిక్స్ బ్యూరో, నౌకాదళం, పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో 11,098 కిలోమీటర్ల మేర నిరంతరం గస్తీ తిరుగుతున్నారు. ఆరు మంత్రిత్వశాఖలపరిధిలో మొత్తం 21 ఏజెన్సీలు సంయుక్తకార్యాచరణ అమలు చేస్తున్నాయి. నౌకాదళం, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, కోస్ట్‌గార్డ్, రాష్ట్ర మెరైన్ పోలీసులు, కస్టమ్స్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, పోర్టు అథారిటీలు, ఫిషరీస్ శాఖ తదితర శాఖలు వీటిలో ఉమ్మడి కార్యాచరణను అమలు చేస్తున్నట్లు తెలిపారు.



30-11Pg6exHMNWJQE.qxd:30-11Pg6exHMNWJQE.qxd 01/01/01 10:23 AM Page 1



# రాష్ట్రంలో క్రమంగా తగ్గుతోన్న మద్యం ధరలు

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యం ధరలు తగ్గుతున్నాయి, ఐదేళ్లుగా చుక్కలనంటుతున్న మద్యం ధరలతో ఖజానాకు భారీగా ఆదాయం వస్తున్న ప్రజల జేబులకు మాత్రం భారీగా చిల్లు పడుతోంది. 2019 జూన్ ధరలతో పోలిస్తే 2024 జూన్‌కు మద్యం ధరలు దాదాపు రెట్టింపు అయ్యాయి. గత ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలు నిలిపివేసింది. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేసింది.ఈ దుకాణాలో చవక బారు బ్రాండ్లతో మద్యం అమ్మారనే విమర్శలు వచ్చాయి,అంతేకాకుండా ఆ మద్యం ఎందరో ప్రాణాలు తీయడంతో పాటు ఆరోగ్యాన్ని దెబ్బతీసిందనే విమర్శలు వచ్చాయి,కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ మద్యం దుకాణాలు నిలిపివేపింది, ప్రభుత్వ మద్యం దుకాణాల స్థానంలో వేలంలో దక్కించుకున్న వారి ఆధ్వర్యంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు.ఏపీలో అక్టోబర్ 16నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. ధరలు తగ్గిన బ్రాండ్లలో మాన్షన్ హౌస్ ఒకటి. 2019లో టీడీపీ ప్రభుత్వం గద్దె దిగే సమయానికి క్వార్టర్ రూ.110 ఉన్న మద్యాన్ని గత ప్రభుత్వ హయంలో ఓ దశలో రూ.300కు విక్రయించారు. పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ధరలు తగ్గించి చివరకు రూ.220కు ఫిక్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అవే ధరలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మాన్షన్ హౌస్ బ్రాందీ క్వార్టర్ ధర రూ.220 నుంచి రూ.190కి తగ్గింది. అదే బ్రాండ్ హాఫ్ బాటిల్ ధర రూ.440 నుంచి రూ.380కి, ఫుల్ బాటిల్ ధర రూ.870 నుంచి రూ.760కి తగ్గించారు. కొత్తగా రూ.99 బ్రాండ్‌ను తీసుకొచ్చిన మిగిలిన బ్రాండ్ల ధరలను మాత్రమే పాత ధరలనే కొనసాగించింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. జనం జగన్ బాటలోనే చంద్రబాబు ప్రభుత్వం నడుస్తోందని గొణుక్కుంటూ మద్యం కొనుగోలు చేస్తున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మద్యం ధరలపై ఇప్పటికే రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ అన్ని కంపెనీలతో ధరల సవరణపై చర్చలు జరపనుంది. బాటిల్ తయారీకి ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతో పాటు ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న ధరలను పరిశీలించనుంది. ఏపీ, తెలంగాణలో విక్రయించే బ్రాండ్ల ధరల్లో భారీ వ్యత్యాసాలుంటే వాటిని ప్రశ్నించే అవకాశం ఉంది. ముందు జాగ్రత్తగా ధరలు తగ్గిస్తున్నాయని చెబుతున్నారు.

## వైఎస్సార్సీ హయాంలో టిడ్కో ఇళ్లల్లో అవకతవకలు

## విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ళల్లో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని నియమించింది. ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించి 2019-24 మధ్య టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల జాబితా మార్పివేత ఆరోపణలపై విచారణ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. 2017-19లో ఎంపిక చేసిన లబ్ధిదారులను మార్చేసి 2019-24లో కొత్తవారిని జాబితాలో చేర్చడంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ అర్బన్ క్రింద లబ్దిదారుల డీడీలను బ్యాంకుల్లో సమర్పించకపోవడంపై కూడ విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2019-24లో టిడ్కో ఇళ్ళ వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయిస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అసెంబ్లీలోనూ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం పురపాలక పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్,మెప్మా మిషన్ డైరెక్టర్,ఏపీ టిడ్కో ఎండీల అధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. నెల రోజుల్లోగా ఈ వ్యవహారలపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కమిటీని ఆదేశించింది.

## రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ కు సన్మానం

**విజయవాడ,నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రం సాంస్కృతిక వైభవానికి చిరునామాగా మారుతోందని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ చైర్మన్ కోగంటి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తాడేపల్లి బైపాస్ రోడ్ లోని లోకేష్ క్రీడా ప్రాంగణం కమిటీ ఆధ్వర్యంలో గుమ్మడి గోపాలకృష్ణను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కమిటీ కార్యదర్శి క్రొత్తపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కళారంగానికి టీడీపీ పక్షాన గుమ్మడి గోపాలకృష్ణ చేసిన సేవలను గుర్తించి నాటక అకాడమీ చైర్మన్ గా నియమించడం గొప్ఒ విషయమన్నారు. గుమ్మడి ప్రసంగిస్తూ తాడేపల్లి ప్రాంగణాన్ని లోకేష్ కళా క్రీడా ప్రాంగణం అని నామకరణం చేయడం విశేషమన్నారు. కళ అనేది మానవాళికి క్రమశిక్షణ, వివేకం, విచక్షణ అలవరుస్తుందన్నారు. తనకు నాటక అకాడమీ చైర్మన్ గా పదవినిచ్చి... రంగస్థల కళాకారులను ప్రోత్సహిస్తున్న టీడీపీ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోగంటి ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 29 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు 2025 ఫిబ్రవరి 21 నుంచి ప్రారంభమౌతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 నుంచి మార్చి 6వరకు జరుగుతాయని వివరించారు.21న భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. 22న దేవరాత్రి శ్రీ స్వామి వారి ధ్వజారోహణం అంబారి ఉత్సవం,23న భూత రాత్రి భూత శుక వాహనాల సేవ,24న గంధర్వరాత్రి రావణ బ్రహ్మ వాహన సేవ, 25న నాగరాత్రి శేష వాహన సేవ, 26న మహాశివరాత్రి, రాత్రి నందిసేవ,లింగోద్భవం ఉంటుందన్నారు. 27న బ్రహ్మరాత్రి,రథోత్సవం,

రాత్రి తెప్పోత్సవం 28న స్కందరాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, మార్చి 1న ఆనందరాత్రి సభాపతి కళ్యాణం, 2న రుషి రాత్రి,కైలాసగిరి ప్రదక్షిణం 3న తీర్థా వారి ధ్వజావరోహణం, 2న పల్లకి సేవ 5న ఏకాంత సేవ,6న శాంతి అభిషేకాలు నిర్వహించబడుతాయని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.

## సిఎం చంద్రబాబు వద్దకు చేరిన రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం

### - నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి

**విజయవాడ నవంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి** :వైఎస్సార్ జిల్లాలోని ఆర్టీపీపీ బూడిద తరలింపుపై నెలకొన్న వివాదానికి తెరదించే ప్రయత్నం జరుగుతోంది. వైఎస్సార్ జిల్లాలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ ఫ్లైయాష్ వివాదం సచివాలయానికి చేరిందిఈ మేరకు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తాడిపత్రి పురపాలక అధ్యక్షుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి జమ్మలమడుగు తెదేపాఇన్‌చార్జి భూపేష్‌రెడ్డికి ముఖ్యమంత్రికార్యాలయం నుంచి గురువారం వర్తమానం అందింది. ముగ్గురు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారం కలవాలంటూ ఆదేశాలు వచ్చాయి. ఈ క్రమంలో వారు సీఎంవో వచ్చారు.అనారోగ్య కారణంగా తాను రాలేనని జెసీ దివాకర్‌రెడ్డి చంద్రబాబు తెలిపారు.ఎ. సీఎం చంద్రబాబు పిలుపుతో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్‌రెడ్డి సచి. ఆర్టీపీపీ నుంచి వచ్చే ఫ్లైయాష్ ఉచితమని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిఅన్నారు. స్థానికులకు ఉపాధి కలిగించేందుకు ఈ బూడిదను తీసుకు వెళ్తున్నామని చెప్పారు. ఈ అంశాలపై సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వచ్చి వివరణ ఇచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. జేసీ ప్రభాకర్ మాత్రం పెద్ద లేఖ రాశారని, లెటర్ రాసిన వారు స్వయంగా రావాలి కదా అని అన్నారు. స్థానికుల తరవాతే ఇతరులకు ఇవ్వాలని సీఎం కు చెప్పినట్లు ఆదినారాయణరెడ్డి వెల్లడించారు. పోలీసు, రెవెన్యూ, ఇంటెలిజెన్స్ అందరి నుంచి వివరాలు తెలుసుకుని వివాదాన్ని సీఎం చంద్రబాబు పరిష్కరిస్తారని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బూడిదను అప్పటి జమ్మలమడుగు, తాడిపత్రి ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పెద్దారెడ్డి సిమెంటు పరిశ్రమలకు సరఫరా చేసేవారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిపత్రి పురపాలక సంఘం చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు బూడిద తోలుకోవడం సిమెంటు పరిశ్రమలకు బూడిద తరలించే విషయంలో జేసి, ఆదినారాయణరెడ్డి వర్గీయుల మధ్య వివాదం తలెత్తింది. ఇది వరకు జేసీ వర్గీయులే బూడిద తరలించుకుపోతుండగా రవాణాలో తమకు వాటా కావాలని ఆదినారాయణరెడ్డి వర్గీయులు పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో బూడిదను వాహనాల్లో నింపకుండా జమ్మలమడుగు ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుకున్నారు. ఆదినారయణరెడ్డి వర్గీయుల బూడిద లారీలు తాడిపత్రి రాకుండా జేసీ ప్రభాకర్‌రెడ్డి అడ్డగించారు. ఈ వివాదం ముదరడం వద్ద ఆర్టీపీపీ వద్ద యుద్ధ వాతావరణం నెలకొనడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడబోమంటూ నేతలను హెచ్చరించారు ఈ తరుణంలో ముఖ్యమంత్రి వద్ద జరిగే సమావేశానికి ముగ్గురు నాయకులకు సమాచారం అందింది. బూడిద తరలింపు వివాదం నేపథ్యంలో కడప-తాడిపత్రి జాతీయ రహదారిలోని వైఎస్సార్ జిల్లా కొండాపురం మండలం కె.సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద గురువారం పోలీసులు బందోబస్తు కొనసాగించారు. కొండాపురం తాళ్లప్రొద్దుటూరు ఠాణాల పరిధిలో 144 సెక్షన్ విధించారు.

## ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**శివ్వంపేట, నవంబరు 29, ప్రభాతవార్త:** ఉరివేసుకొని ఇంటర్‌విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వం పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన చుక్క స్వామిప్రదీప్ (18) తూప్రాన్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి మూడేళ్ల క్రితం సైకిల్ పైనుండి పడడంతో అతని మెదడులో రక్తం గడ్డక ట్టింది. కొద్దిరోజుల నుండి ప్రదీప్ కళాశాలకు కూడా వెళ్లడంలేదు. శుక్రవారం ఉదయం 6 గంటలకు స్వామి ప్రదీప్ తల్లి చూసేసరికి బాత్రూంలో పైపునకు ఉరివేసుకొని కనిపించాడు.మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ శాఖల్లో నూతన రైజింగ్ లోగో

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాదవుతున్న సందర్భంగా ప్రభుత్వం కొత్త లోగోను తీసుకువచ్చింది. ప్రజా విజయోత్సవాలకు చిహ్నంగా ఈ లోగోను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కావడంతో పాటు, దేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఎదుగుతున్నదనే విషయాన్ని తెలిపేలా ఉందన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

## హామీలను అమలు చేయని చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా?

### హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలు వద్దు : తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేయలేని చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారా అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను 10 శాతం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలినవి అమలుచేసేవి కావు గాలిమాటలేనని వారే ఒప్పుకొంటున్నారన్నారు. రాష్ట్రానికి భారంగా మారిన టిడిపి హాయంలో విద్యుత్ సంస్థలతో కుదుర్చుకున్న పిపిఏలను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రద్దు చేశారన్నారు. రద్దు సమయంలో అనేక రాష్ట్రాలతోపాటు పలు కంపెనీల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా రాష్ట్రానికి భారంగా ఉన్న వాటిని రద్దు చేయడం వల్ల రూ.2 లక్షల కోట్లు ఆదాయం చేకూర్చి సంపద సృష్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సికి రూ.2.49 కి ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి ఆర్థిక భారాన్ని తగ్గించుకున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం చేసుకుంటే ఆదానితో అదే విధంగా లబ్ది జగన్ పొందినట్లా అని ఆయన ప్రశ్నించారు. సికి ప్రభుత్వ సంస్థ అని అప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉందని, సికి అధికారులను ప్రశ్నించ గలిగే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఏపి ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందిస్తే జగన్ చేసిన తప్పా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు వర ప్రసాది అయిన హంద్రీనీవా విషయంలో తొందరపాటు నిర్ణయాలను తీసుకోవద్దని టిడిపి ప్రజా ప్రతినిధులకు ఆయన సూచించారు. నిన్నటి డిఆర్‌సి సమావేశంలో హంద్రీనీవా మొదటి ఫేస్‌ను వెడల్పు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే రెండో ఫేజ్‌లో కాలవ లైనింగ్ చేపట్టాలంటే తీసుకున్న నిర్ణయం వల్ల భూ గర్భ జలాలు తగ్గిపోవడమే కాకుండా భవిష్యత్తులో కాలువ వెడల్పుకు అడ్డంకిగా మారుతుందన్నారు. అనాలోచితంగా అధికారులు ఎవరైనా నిర్ణయాలు తీసుకున్నా జిల్లాప్రజా ప్రతినిధులు ఆమోదించ వద్దని ఆయన సూచించారు. సమావేశంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వెంకట్రాం నీ అంతు చూస్తా.. మా అన్న దయా దాక్షిణ్యాల మీద నీవు రాజకీయాల్లోకి వచ్చావ్..

### వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పై జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్



**అనంతపురం, నవంబర్ 29, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి పై టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పైన, టిడిపి ఎమ్మెల్యేలు ఎంపీలపై మళ్లీ ఆరోపణలు చేస్తే నీ నాలుక కోస్తారని, నీ అంతు చూస్తానని , మీ ఇంటికి వచ్చి బడిత పూజ చేస్తా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అంటూ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తాడపత్రి, ధర్మవరం మాజీ ఎమ్మెల్యేలను వెనుకేసుకొస్తే సహించేది లేదని ఆయన హెచ్చరికలు చేశారు. శుక్రవారం తాడపత్రిలో జేసు ప్రభాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఘాటైన వ్యాఖ్యలు చేశారు .. శుక్రవారం విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పలు విషయాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో లోటుపాట్లను ఎత్తి చూపుడంతో పాటు పలువురు టిడిపి ఎమ్మెల్యేలు ఇసుక, మట్టి, మందు, బూడిద అమ్ముకుంటున్నారని ఆరోపణ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాడపత్రి మాజీ ఎమ్మెల్యే , తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి జేసి దివాకర్ రెడ్డి దయ దక్షిణ్యాలతో అనంత వెంకటరామిరెడ్డి పదవులు అనుభవించారని మా వల్ల లబ్ధి పొంది మా గురించే ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. అనంత వెంకటరామిరెడ్డిని ఉద్దేశించి పత్రికల్లో రాయలేని విధంగా బూతులు తిట్టారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనంతపురం మున్సిపాలిటీలో 24 కోట్లు ఎలా తీసుకున్నావు మీ అబ్బ సొమ్మా అని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అనంతపురం ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రతినెల 5 లక్షల రూపాయలు తీసుకున్నావని ఆయన ఆరోపించారు. మీ ఇంటి దగ్గరికి వచ్చి కొట్టినా దిక్కు లేదని ఆయన అనంత వెంకట్రావ్ ని ఉద్దేశించి విమర్శించారు. ఎమ్మెల్సీ శివరామిరెడ్డి వచ్చి ఏమైనా ఆదుకుంటాడా అని ప్రశ్నించారు. గతంలో ముచ్చుకోట మా గనిలో అక్రమంగా మైనింగ్ చేసుకున్నావన్నారు. నీ అక్రమాలపై విచారణ చేయించి ఆధారాలు బయటపెడతానన్నారు. అనంతపురం ప్రభుత్వఐటిఐ వద్ద ఆక్రమించిన రోడ్డు ఆధారాలతో బహిర్గతం చేస్తానన్నారు.డిసెంబర్ 5 మీ ఇంటికి వస్తానని ఎవరు అడ్డు వస్తారో చూస్తానని ఆయన హెచ్చరించారు. హెచ్చరించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పై అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని లాలూచి పడ్డారేమోనని అనుమానం వస్తుందన్నారు .

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన, టిడిపి ఎమ్మెల్యేలపై అనంత వెంకట్రామిరెడ్డి ఆరోపణలు చేసినా అనంతపురం టిడిపి నాయకులు ఎందుకు స్పందించలేదని జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు.. .టిడిపి జనసేన నాయకులపై ఎవరు మాట్లాడినా చూస్తూ ఊరుకోమన్నారు.

## ఉద్యోగ భద్రత కోసం ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్లు డా బిఆర్ అంబేద్కర్‌విగ్రహానికి వినతిపత్రం



**విజయవాడ, నవంబర్ 29, ప్రభాత'వార్త' :** తమకు ఉద్యోగ భద్రత కలిగించాలని వేడుకుంటూ డా. బిఆర్. అంబేద్కర్‌కు గిరిజన గురుకుల అవుట్‌సోర్సింగ్ టీచర్లు వినతిపత్రమిచ్చారు. శుక్రవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ప్రెసిడెంట్ కె లక్ష్మి నాయక్ మాట్లాడుతూ మా సమస్యలను జూన్ 28 నుండి శాంతియుతంగా ప్రజావేదిక వద్ద గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణివిన్నవించుకున్నామని, మంత్రి తమ సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో విధులకు హాజరయ్యామన్నారు. అయినా నేటికి తమకు ఉద్యోగభద్రత, జీతాల పెంపు, డిఎస్‌సి నుండి మా పోస్టులు మినహాయింపు చేయలేదన్నారు. శాంతియుతంగా తాము చేసిన 6రోజుల నిరసనకు జీతం కట్‌చేశారని వాపోయారు. నవంబర్ 25న ప్రజావేదిక వద్ద సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లను కలవటానికి వెళ్ళగా అక్కడ గిరిజన గురుకుల సెక్రటరి సదా భార్గవి తమ సమస్యలపై 3 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. గిరిజన గురుకుల పాఠశాలల్లోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా మన్నారు. ఈ స ం ద ర్ భ ం గ ా ఏపిటిడబు ్ల్యూఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదన చెందారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ట్రెజరర్ చింతా నాగేశ్వరరావు, పలువురు యూనియన్ నేతలు ఎన్ పరమేష్, ఎ తార, మహదాబి, పీటర్‌పాల్, రమణ, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, బ్రహ్మనాయక్, షకీరా, బ్రహ్మయ్య, రవికుమాం పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## సినీఫక్కీలో దోపిడీకి యత్నించిన నిందితుల ముఠా అరెస్ట్



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, పోలీస్ సిబ్బంది

### మూడు రూ.కోట్లు డిమాండ్.. రూ.20 లక్షలకు రాజీ

**ఇబ్రహీంపట్నం, నవంబరు 29, ప్రభాతవార్త :** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 21న ఓ బట్టల వ్యాపారిని సినీ ఫక్కీలో కిడ్నాప్ చేసి దోపిడీకి యత్నించిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన నిందితుడు కొరివి ధనరాజ్ అలియాస్ అర్జున్ అర్జున్ రెడ్డిది స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, చర్లపటేల్ గూడ కాగా ప్రస్తుతం హయత్ నగర్ మండలం వైదేహి నగర్ లో ఓ అపార్ట్మెంట్ లో నివాసముంటున్నాడు. ఎంబిబిఎస్ చదువు మధ్యలో వదిలేసి కొన్ని రోజులు ఇబ్రహీంపట్నంలో పలు ఆసుపత్రుల్లో ప్రాక్టీస్ చేసినట్లు చెప్పారు. ఆ తర్వాత రియల్ వ్యాపారం చేస్తూ తన కుటుంబ ఆస్తులను అమ్ముకొని విలాసవంతమైన ఖరీదైన జీవితానికి అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలానే దురుద్దేశంతో హానీ ట్రాప్ కు స్కెచ్ వేశాడు. ఒక ఫోన్ చేస్తే 30వేలు..రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఉద్యోగం ఇస్తానని స్పాలో పరిచయమైన సికింద్రాబాద్, మోలాలిలో నివాసం ఉండే ఒక బ్యూటీ షియన్ మక్కల భవనితో ఇబ్రహీంపట్నానికి చెందిన బట్టల వ్యాపారి రచ్చ నారాయణకు ఫోన్ చేయిం చాడు.

అధిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగుళూరు వద్ద ఉన్న మెట్రో సిటీ లో ప్లాట్స్ ఉన్నాయని నమ్మించేవిధంగా ఫోన్ చేయించాడు. ఈ నెల 23న రచ్చ నారాయణ, అతని డ్రైవర్ ముజీబ్ ను అక్కడికి రప్పించాడు. ప్లాన్ ప్రకారం ఆన్ లైన్ లో కొన్న పోలీస్ యూనిఫాం వేసుకున్న కొరివి ధనరాజ్, డబ్బులు ఇస్తానని చెప్పి వైదేహి నగర్ కి చెందిన శివ కుమార్, కర్ణం గూడా కు చెందిన దేరంగుల శ్రీకాంత్, అనాజ్ పూర్ కు చెందిన సుర్వే శేఖర్ లతో కలిసి నేరానికి పాల్పడినట్లు తెలిపారు. రచ్చ నారాయణ ప్లాట్లు చూడడానికి రాగానే ముందుగానే దారి మధ్యలో ఉన్న ఈ నలుగురు డ్రైవర్ ముజీబ్ ను బెదిరించి అక్కడి నుండి వెల్లగొట్టి సత్యనారాయణకు మాస్క్ కప్పి కారులో ఇబ్రహీంపట్నం చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో తిప్పుతూ గన్ పెట్టి నువ్వు అమ్మాయిలతో ఉన్న ఫోటోల తమ వద్ద ఉన్నాయని అవి పబ్లిక్‌లో పెడతామని బ్లాక్ మెయిల్ చేసి బెదిరించి ముందుగా రూ.3 కోట్ల డిమాండ్ చేశారు.

తన వద్ద డబ్బు లేదని అనగా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు అవి కూడా లేవనగా,

ఆ తర్వాత ముందుగానే రచ్చ నారాయణ పేరుపై తీసుకున్న నాలుగు వంద రూపాయలు నాన్ జ్యుడీషియల్ బాండ్ పేపర్లపై రూ.20 లక్షలు రెండు రోజుల్లో ఇస్తానని వ్రాయించుకొని సంతకాలు తీసుకున్నారు.

తరువాత ఔటర్ సమీపంలో వదిలేశారు. రచ్చ నారాయణ ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 21న ఫిర్యాదు చేయడంతో నిందితులను అరెస్ట్ చేశారు.

నిందితుల నుండి ఏడు సెల్‌ఫోన్లు, పోలీస్ యూనిఫాం, పిస్టల్, కత్తి, పోలీస్ బూట్లు, నాన్ జ్యుడీషల్ బాండ్ పేపర్లను స్వాధీనం చేసుకున్నారు.

## రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికాకు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నిందితుడుగా వుండి ఎనిమిది నెలలకు పైగా పరారీలో వుంటూ అమెరికాలో తలదాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తెలంగాణ ప్రభుత్వానికి గట్టి షాక్ ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను అన్యాయంగా ఇరికించి వేధించాలని ప్రభుత్వం కుట్ర పన్నుతున్నందున రాజకీయ శరణార్థిగా గుర్తించి, అమెరికాలో శాశ్వతంగా వుండేందుకు అనుమతిం చాలని అమెరికా ప్రభుత్వానికి ఆయన లేఖ రాశారు. ఇది ఇప్పుడు తెలంగాణ పోలీసు శాఖలో దుమారం రేపుతోంది. గత మార్చి నెలలో ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూ డగా అంతకు నెల రోజుల ముందుగా అంటే ఫిబ్రవరి నెలలోనే ప్రభాకర్ రావు అమెరికాకు పారిపోవడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయనను భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ అనేక రకాలుగా ప్రయత్నిస్తుండడం విదితమే. అయితే ప్రభాకర్ రావు భారత్ రాకుండా నాంపల్లి కోర్టులో పలు రకాల పిటిషన్లను దాఖలు చేసి విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు.

ప్రభాకర్ రావును భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ ఇంటర్ పోల్‌ను ఆశ్రయించి రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయిం చేందుకు ప్రయత్నాలు చేస్తుండగా ఈ ప్రక్రియ తుది దశలో వుంది. ఇదే సమయంలో ప్రభాకర్ రావుపై నాంపల్లి కోర్టు అరెస్టు వారంట్ కూడా జారీ చేసింది. ఓవైపు ప్రభాకర్ రావును భారత్ రప్పించేందుకు పోలీసు శాఖ ప్రయత్నాలు చేస్తుండగా ఆయన పాస్‌పోర్టును విదేశాంత శాఖ రద్దు చేసింది. సరిగ్గా ఇదే సమయంలో ప్రభాకర్ రావు అమెరికాలోని తన బంధువుల సహకారంతో గ్రీన్ కార్డుకు దరఖాస్తు చేసినట్లు వార్తలు రాగా వీటిని పోలీసు అధికారులు ధృవీకరించలేదు. మరోవైపు తాజాగా ప్ర భా కర్ రావు అమెరికాకు లేఖ రాస్తూ తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తాను అమాయకుడినని,

తెలంగాణ సర్కారు తనను అన్యాయంగా ఇరికించి వేధిస్తోందని ఆయన తన లేఖలో వెల్లడించారు. తాను ఫ్లోరిడాలోని తన కుమారుడి వద్ద వుం టున్నానని, క్యాన్సర్ వ్యాధితో తాను తీ వ్రంగా ఇబ్బంది పడుతున్నానని ఆయన తన లేఖలో వివరించారు. అయితే ఇందులో నిజం ఏమిటన్నది తమకు తెలియదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

30-11P g7exHMNWJQE11111.qxd:30-11P g7exHMNWJQE.qxd 01/01/01 10:21 AM Page 1



# రైతు ఖాతాల్లో రుణ మాఫీ సొమ్ము

## పెండింగ్‌లో ఉన్న 3 లక్షల మందికి జమ

### త్వరలో నిధుల విడుదలకు ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే రైతులకు 2 లక్షల మేర రుణాలను మాఫీ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన మిగిలిన రైతుల అకౌంట్ల లోనూ డబ్బులేసేందుకు సిద్ధమైంది. రకరకాల కారణాలతో మాఫీ జరగని సుమారు 3 లక్షల మందికి పైగా రైతుల రుణాలు పెండింగ్‌లో పడ్డాయి. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగం గా నిర్వహిస్తున్న రైతు పండగ సందర్భంగా అన్నదాతల అకౌంట్లలో పెడింగ్‌లో ఉన్న రుణమాఫీ డబ్బులు జమ చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది.

రుణాలను మాఫీ చేసే క్రమంలో భాగంగా ఆగస్టు 15 లోపల రైతు రుణమాఫీని పూర్తి చేసేందుకు మూడు దశల్లో అన్నధాతల అకౌంట్లోకి డబ్బులు జమ చేసింది సర్కార్. ఈ పథకంలో భాగంగా రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్టుగా ఇప్పటికే ప్రకటించింది.

అయితే సాంకేతిక కారణాలతో, ఆధార్ కార్డు నెంబర్లు, పాస్ పుస్తకాల్లో పేర్లు మ్యాచ్ కాకపోవటం లాంటి రకరకాల కారణాల వల్ల చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రుణమాఫీ కాని రైతుల నుంచే కాకుండా విపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి.

తెలంగాణలో మొత్తం 42 లక్షల మంది రైతులు 31 వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకున్నారు. ఎన్నికల హామీ మేరకు 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ 3 విడతల్లో డబ్బు జమ చేసింది. దాంతో 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల మేర ప్రయోజనం కలిగింది. అయితే 2 లక్షల రూపాయలకు పైగా రుణాలు తీసుకున్న రైతులు మరో 20 లక్షల మంది వరకూ ఉన్నారు.

వారికి కూడా రుణమాఫీ అమలు చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని భావిస్తోంది. ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన వ్యవసాయ శాఖాధికారులు 3 నెలలుగా రుణమాఫీ జరగని రైతుల వివరాలు, కాకపోవటానికి కారణాలు సేకరించటంతో పాటు ఆ తప్పులన్నింటినీ సరిచేసి సర్కారుకు తుది నివేదిక ఇచ్చినట్టు ప్రభుత్వానికి సమర్పించింది. దీంతో రాష్ట్రంలోని సుమారు 3 లక్షలకు పైగా రుణమాఫీ కానీ రైతుల ఖాతాల్లోకి ఈ నెలాఖరున లేదా డిసెంబరు మొదటి వారం లోపుగా డబ్బులు జమ చేసేందుకు చర్యలు చేపట్టనట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## తెలంగాణ తల్లి విగ్రహ తయారీ పనులను పరిశీలించిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (హయత్‌నగర్), నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ సచివాలయ ఆవరణలో డిసెంబరు 9న ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహానికి తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్దఅంబర్‌పేట సమీపంలో కొనసాగుతున్న తెలంగాణతల్లి విగ్రహ తయారీ పనులను శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారు. తయారీ పనుల వివరాలను శిల్పిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుది మెరుగులపై వారికి పలు సూచనలను చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రోజు కూడా డిసెంబరు 9 కావడంతో విగ్రహ ప్రతిష్టాపనతోపాటు ఆ రెండు వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. విగ్రహపరిశీలనలో సీఎంతోపాటు ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. కాగా.. విగ్రహపరిశీలన కార్యక్రమాన్ని పూర్తి గోప్యంగా ఉంచారు. సీఎం విగ్రహపరిశీలన కార్యక్రమం ఆసాంతం పోలీసు బందోబస్తు మినహా ఇతర ఆర్భాటాలు లేకుండా కొనసాగింది.



## కేంద్ర ఒబిసి జాబితాలో లేని కులాలను చేర్చాలి

### తీర్మానం చేసిన బిసి కమిషన్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాలో ఉండి కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చబడని 40 కులాలను వెంటనే కేంద్ర జాబితాలో కలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని బీసీ కమిషన్ తీర్మానించింది. ఇటీవల 10 ఉమ్మడి జిల్లా కేంద్రాలలో జరిపిన బహిరంగ విచారణలలో వచ్చిన విన తులను కమిషన్ శుక్రవారం ఖైరతాబాదులోని కార్యాలయంలో సమీక్షించి నిర్ణయం తీసుకుందని బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జాబితాలో 130 కులాలు ఉండగా, కేంద్ర ఓబిసి జాబితాలో రాష్ట్రానికి చెందిన 90 కులాలు మాత్రమే ఉన్నాయి. కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చబడని 40 కులాలను కేంద్ర జాబితాలో కలి పేందుకు రాష్ట్రం ఇదివరకే ప్రతిపాదనలు పంపినప్పటికీ.. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. తొలి విడతలో అక్టోబరు 28 నుండి నవంబరు 2 వరకు, రెండవ విడతలో నవంబరు 18 నుండి 26 వరకు కమిషన్ బహిరంగ విచారణ జరిపిందన్నారు. విచారణలో దొమ్మర, పిచ్చకుంట్ల, బుడబుక్కల, తమ్మలి తదితర కులాల పేర్లలో మార్పులను కోరుతూ వచ్చిన వినతులపట్ల సానుకూలంగా స్పందించిన కమిషన్ ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ తరువాత ప్రభుత్వానికి తమ సిఫారసులు అందించాలని నిర్ణయించింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాలు కోరుతూ కమిషన్ ఒక నోటిఫికేషన్ జారీచేసి నెలరోజుల పాటు అభిప్రాయాలను స్వీకరించనుంది. ఇంకా వివిధ అంశాలపై తగు పరిశీలనలు చేసి ప్రభుత్వానికి నివేదించాలని కమిషన్ నిర్ణయించింది.

## ఫుడ్ ఫాయిజనింగ్ ఘటనల బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి

### మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు ఇవ్వాలి

### గురుకులాలు, కెజిబివిలపై ప్రత్యేకడ్రైవ్ నిర్వహించాలి

### నేడు ప్రభుత్వ పాఠశాలలు బంద్-విద్యార్థి సంఘాల డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ ఫాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే సమీక్షించాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వరుస ఘటనలు జరిగినా అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, నారాయణపేట జిల్లాలో ఘటన జరిగిన వెంటనే డిఇఒను సస్పెండ్ చేసి వనపర్తి డిఇఒగా నియమించారని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని తక్షణమే నిధులు పెంచాలని..సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలుల, ఆశ్రమ పాఠశాలలో నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం లేదని.. డైలీవేజ్ వర్కర్లకి ప్రభుత్వం జీతాలు కూడా విడుదల చేయడం లేదన్నారు.

రాష్ట్రంలో ఆర్.ఓ. ప్లాంట్స్ అన్ని రిపేర్లలో ఉన్నాయని.. వాటికి మరమ్మత్తులు చేయించాలని... అలాగే నాసిరకం భోజనం, సరిపడా సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారని.. తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తూ నేడు(నవంబర్30న) రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్‌ను వామపక్ష విద్యార్థి సంఘాలు నిర్వహిస్తున్నట్టు సంఘాల నేతలు టి.నాగరాజు, ఆర్.ఎల్.మూర్తి, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, గ్యార నరేష్, ఎం.నవీన్, టి.శ్యామ్, అనిల్, నాగరాజు, కె.అశోక్ రెడ్డి, జె.రమేష్ తెలిపారు.

## బాలానగర్ సీతాఫలానికి భౌగోళిక గుర్తింపు

### దరఖాస్తు చేసేందుకు ఉద్యాన 'వర్సిటీ కసరత్తు



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త :** మహ బూబ్‌నగర్ జిల్లా బాలా నగర్‌లో పండే సీతా ఫలం భౌగోళిక గుర్తింపు (జీఐ) కోసం దరఖాస్తు చేయాలని తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాల యం నిర్ణయించింది. భౌగోళిక గుర్తింపు దక్కితే చట్టబద్ధ రక్షణ లభిస్తుందని భావిస్తోంది. ప్రాచుర్యం పొందిన బాలానగర్ సీతాఫలాలకు పోటీగా హైబ్రిడ్ పండ్లు మార్కెట్లోకి వస్తున్నాయి. దీంతో బాలానగర్ సీతాఫలాల విశిష్టతను కాపాడు కునేం దుకు జీఐకి దరఖాస్తు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు అందుకు అవసరమైన కరసత్తు ప్రారంభించింది. ఇప్పటికే దీని కోసం అధ్యయనాలు చేపట్టి గణాంకాలు సేకరించింది. కాగా ఈ ప్రాజెక్టు కోసం జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు సుమారు రూ.12.70 లక్షలు సాయం చేసేందుకు ముందుకొచ్చింది. బాలానగర్ అడవుల్లో పుట్టిన సీతాఫలం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు విస్తరించింది. ఆగస్టు నెలాఖరు నుంచి నవంబర్ చివరి వరకు ఆ ప్రాంతాల్లోని ఉన్న ప్రజలకు, ముఖ్యంగా గిరిజనులకు ఉపాధి కల్పిస్తుంది.

## స్కిల్ వర్సిటీలో విప్రో భాగస్వామి కావాలి

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విప్రో భాగ స్వామి కావాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్‌లో విప్రో సంస్థ కార్యకలాపాల పురోగతిని వివరించేందుకు శుక్ర వారం ఆ సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ అధికారి రాఘవన్ స్వామినాథన్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఐటి, ఎఫ్ఎంసిజి రంగాల్లో పేరు గడించిన విప్రో తమ సంస్థకు అవసరమయ్యే మానవ వనరులకు స్కిల్ యూనివర్సిటీలో స్వయంగా శిక్షణ ఇచ్చి(ఇండస్ట్రీ



డ్రివెన్ ట్రెయినింగ్) నియమించుకోవాలని సూచించారు. డా. రెడ్డీస్ ల్యాబ్స్ ఇదే తరహాలో 80 మంది నిరుద్యోగ యువతకు తమ అవసరాలకు తగినట్లుగా శిక్షణ ఇస్తోందని ఆయన తెలిపారు. ఎఫ్ఎంసిజి ఉత్పత్తుల పరిశ్రమలను ద్వితీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటు చేయాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలోని 117 శాసనసభ నియోజక వర్గాల్లో మహిళల కోసం మినీ పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అక్కడి మౌలిక సదుపాయాలను వినియోగించుకుని పరిశ్రలకు ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. సమావేశంలో విప్రో కార్పోరేట్ వ్యవహారాల ప్రతినిధి వినయ్ రావత్, టిజిఐఐసి సిఇఒ వి.మధుసూదన్‌లు పాల్గొన్నారు.

## సింగిల్ విండోలోనే అనుమతులు మంజూరు

**గుంటూరు కలెక్టరేట్,నవంబర్ 29,ప్రభాతవార్త :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి సింగిల్‌విండో ద్వారా అందించిన దరఖాస్తులను



సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ విత్‌ఇన్ ఎస్ఎల్‌ఏ లోనే అనుమతులు మంజూరు చేసేలా పరిశ్రమల శాఖాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ నాగలక్ష్మీ ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం,జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశం సంబంధిత శాఖాధికారులతో నిర్వహించారు.అజెండా అంశాలపై కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ పరి శ్రమలకు అవసరమైన వివిధ శాఖల అనుమతులు మంజూరుకు సమన్వయంతో చర్యలు తీసుకొని నివేదిక అందించాలన్నారు.ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రాం 2024-25కింద రుణాలు మంజూరు చేసిన ఎంఎస్ఎంఈ లు గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో వివిధ పరి శ్రమల రాయితీలకు సంబంధించి 16క్లైయిమ్స్ కు రూ.1,11,62,027మంజూరుచేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదించారు.పిఎమ్ విశ్వకర్మ ట్రైనింగ్‌కు 2740మంది ఎన్‌రోల్ చేసుకున్నట్లు తెలిపారు.క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు అవసరమైన అన్ని చర్యలు అన్నిశాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు.జిల్లాల్లో ఎంఎస్ఎంఈ సర్వే నిర్ధేశిత సమయంలో పూర్తిచేసేలా సంబంధిత శాఖలు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికా ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమీషనర్ బి.హిజ్జా మనోరమ,ఏపి ఎస్ఎఫ్‌సి మేనేజర్ అజిత,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి.రాజు,ఏపిపిబిఈఈ ఎండి నజీనా బేగం,జే.హరిబాబు ఈఈ టి సి ఆర్డిఏ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఏ.జయలక్ష్మీ,ఏపిఐఐసీ జోనల్ మేనేజర్ కె.మంగాదేవి,నాబార్డ్ డిడిఎం జి.శరత్‌బాబు,సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు,జిఎంసి డిప్యూటకో ఓబులేశు,ఎల్‌డిఎం మహిపాల్ రెడ్డి,సిక్కి ఆర్ఎం పరిమళ,డిసిఎల్ ఏ.గాయత్రి దేవి,జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిడి వందనం,జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరెడ్డి,డిటిసి కె.సీతారామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేట శాఖ అధ్యక్ష,కార్యదర్శులుగా డాక్టర్ ముద్దన రమేష్‌బాబు, డాక్టర్ మక్కెన వంశీకృష్ణలు ఎన్నిక

చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేట శాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ముద్దన రమేష్‌బాబు, డాక్టర్ మక్కెన వంశీకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో



ఏకగ్రీవంగా వారు ఎన్నికయినట్లు డాక్టర్ హనుమంతురావు తెలిపారు. డాక్టర్ ముద్దన రమేష్‌బాబు జయ నర్సింగ్ హోమ్ ద్వారా సేవలు అందిస్తున్నారు. డాక్టర్ మక్కెన వంశీ కొమ్మినేని సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రిలో నెఫ్రాలజిస్ట్‌గా సేవలు అందిస్తున్నారు. వీరు ఐఎంఏ కు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పలువురు వైద్యులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## శ్రవణ్‌రావు కేసుపై పోలీసు శాఖ మల్లగుల్లాలు

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వుండి అమెరికాలో పారిపోయిన మీడియా అధినేత శ్రవణ్‌రావు విషయంలో ఎలా ముందుకు సాగాలనే దానిపై పోలీసు శాఖ మల్ల గుల్లాలు పడుతోంది. ఎనిమిది నెలలకు పైగా పరారీలో వున్న శ్రవణ్‌రావు అమెరికాలోని చికాగోలో తలదాచుకున్నాడని తాజాగా వెలుగు చూడడం తెలిసిందే. ముందస్తు బెయిల్ కోసం శ్రవణ్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణకు రాగా ఈ సందర్భంగా శ్రవణ్‌రావు తరపు న్యాయవాది హైకోర్టు మధ్య ఆసక్తికర వాదనలు జరిగాయి. తన క్లయింట్ ఎక్కడికి పారిపోలేదని, పోలీసులు కావాలని ఫోన్ టా ్యపింగ్ కేసులో ఇరికించారని శ్రవణ్‌రావు తరపు న్యాయవాది తెలపగా,నేరం చేయనపుడు పారిపోవడం ఎందుకు? ధైర్యంగా ముందుకు వచ్చి విచారణకు హాజరుకావచ్చుకదా...పోలీసులకు సహకరించవచ్చు కదా అని హైకోర్టు పేర్కొంది. అరెస్టు చేస్తారనే భయంతోనే తన క్లయింట్ రావ డం లేదని శ్రవణ్‌రావు తరపు న్యాయవాది తెలిపారు. అయితే పోలీసులు అరెస్టు చేయకుండా న్యాయవాది సమక్షంలో విచారణ చేస్తే మీకు ఏమైనా అభ్యంతరాలు వున్నాయా...? అని పోలీసు శాఖ తర పున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో తాను ఉన్నతా ధికారులను అడిగిన తరువాతే చెబుతానని ఆయన బదులివ్వడంతో ఈ కే సు విచారణ వాయిదా పడింది. అయితే ఈ కేసులో హైకోర్టు చెబుతున్నట్లుగా శ్రవణ్‌రావును అరెస్టు చేయకుండా న్యాయవాది సమక్షంలో విచారణ జరి పేందుకు ఉన్న సానుకూలతలను పోలీసు శాఖ న్యాయ నిపుణులతో చర్చిస్తోందని సమాచారం. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం శ్రవణ రావుకు ముందస్తు బెయిల్ ఇవ్వకూడ దని పోలీసు శాఖ వాదిస్తోంది. ఇదే విషయాన్ని హై కోర్టుకు కూడా స్పష్టం చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావు కీలక నిందితుడైనందున ఆయనను అరెస్టు చేయకుండా న్యాయవాది సమక్షంలో విచారిస్తే ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి ఏడున్నర నెలలుగా జైల్లో వున్న నలుగురు తమకు వెంటనే బెయిల్ కావాలని కోర్టును కోరే వీలుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

## యూటిఎఫ్ పట్టణశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన యడ్ల చిట్టిబాబు, అంబటి చెన్నకేశవరావు

చిలకలూరిపేట,నవంబర్29,ప్రభాతవార్త: యూటిఎఫ్ పట్టణశాఖ అధ్యక్ష, కార్యదర్శులుగా యడ్ల చిట్టిబాబు, అంబటి చెన్నకేశవ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పెన్షనర్స్ హాల్‌నందు యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను ఘనంగా నిర్వహించారు. సభ అనంతరం జరిగిన ఎన్నికలో



యూటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా చిట్టిబాబు, చెన్నకేశవరావులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు నాయకులు ప్రకటించారు. గౌరవాధ్యక్షులుగా తంగెళ్ల సుధాకర హరి ప్రసాద్ నియమితులయ్యారు ఈ కార్యక్రమాలలో యూటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి కె తిరుపతిస్వామి తదితరులు పాల్గొని అధ్యక్ష, కార్యదర్శులకు అదేవిధంగా వివిధ పదవులలో నియమితులైన కమిటి సభ్యులకు అభినందనలు తెలియచేశారు.

## తెలంగాణ నుండి వివిధ దేశాలకు 60 శాతం బల్క్‌డ్రగ్ ఉత్పత్తులు ఎగుమతి

### మంత్రి దామోదర రాజనర్సింహతో టర్కీ రాయబారి ఫిరాట్ సునెల్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో ఇండియాలోని టర్కీ రాయబారి ఫిరాట్ సునెల్ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. హైదరాబాద్ టర్కీ దేశాల మధ్య నిజాం కాలం నుండి మెరుగైన సంబంధాలు ఉండేవన్నారు. టర్కీ రాయబారి హైదరాబాదులోని సంస్క ృతి, సాంప్రదాయాలను చూసి తాను సొంత దేశంలో ఉన్న అభిప్రాయం కలిగిందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ టర్కీ దేశపు రాయబారి ఫిరాట్ సునెల్ కు వెల్లడించారు. ముఖ్యంగా సామాన్యులకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 34 ప్రభుత్వ మెడికల్ కళాశాల తో పాటు 28 నర్సింగ్ కళాశాలలు, పారా మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 74 ట్రామా కేర్ సెంటర్లతో పాటు మెరుగైన హెల్త్ ఎడ్యుకేషన్ ను రాష్ట్రంలో అందించేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. 60 శాతం బల్క్ డ్రగ్ ఉత్పత్తులు తెలంగాణ నుండి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. మెడికల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా టర్కీ తెలంగాణల మధ్య మెరుగైన సంబంధాలను పునరుద్ధరణ జరగాలని కోరుకున్నారు. మెడికల్ ఫ్యాకల్టీ, మెడికల్, మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ టర్కీ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడాలని కోరుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, టిజిఎంఎస్ఐడిసి ఎండీ హేమంత్ సహదేవ్‌రావ్‌లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శనకు నేతలు రాక

కారంపూడి, నవంబరు 29 ప్రభాతవార్త: పల్నాటి వీరారాధనోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన కారంపూడిలోని వీర్ల దేవాలయం సమీపంలో జరుగుతుందని ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, బీసీ సెల్ నియోజకవర్గ నేత గోరంట్ల నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. వీరారాధనోత్సవాల సందర్భంగా ఎడ్ల బల ప్రదర్శన సంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఎడ్ల బలప్రదర్శనకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు తమ ఎడ్లతో పాల్గొంటారని వారు తెలిపారు. ఎడ్ల



బలప్రదర్శనకు వచ్చేవారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు ఎమ్మెల్సీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన విజేతలకు మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రతిపాటి పుల్లారావు బహుమతులు అందజేస్తారన్నారు. రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగులునాయక్, తెలుగు యువత మండల అధ్యక్షులు తుపాకుల చినరత్తయ్య, నాగారపు రాముడు, గాడపర్తి పూర్ణయ్య, శేషగిరి, జక్కా నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## వినియోగదారులకు సబ్సిడీపై సోలార్ విద్యుత్తు: డీఈ సింగయ్య

కారంపూడి, నవంబరు 29 ప్రభాతవార్త: విద్యుత్తు వినియోగదారులు కేంద్రం అందించే రాయితీతో సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల విద్యుత్తు డీఈ సింగయ్య అన్నారు. కారంపూడి పట్టణ పరిధిలోని విద్యుత్తు సబ్ స్టేషన్‌ను సింగయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మండల పరిధిలో 100 శాతం విద్యుత్తు బకాయిలు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులు కేంద్రం అందించే రాయితీతో సోలార్ విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రూ.200 వరకు ఎస్సీలకు సబ్సిడీపై విద్యుత్తు అందుతోంది. వీరికి సోలార్ పలకలు అందించనున్నారు. సోలార్ విద్యుత్తు కోసం దగ్గరలోని లైన్‌మెన్, మండల విద్యుత్తు శాఖ అధికారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామాంజనేయులు విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజుల రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తివేతకు కుట్ర

- మంత్రులు, ఎమ్మెల్యేలను రాష్ట్రంలో తిరగనీయం
- జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక




విద్యార్థుల సభలో ప్రసంగిస్తున్న జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీసభ్యుడు ఆర్.కృష్ణయ్య. చిత్రంలో వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 29, ప్రభాతవార్త:** విద్యార్థుల భవి ష్యత్తును అంధకారం లోకి నెట్టేందుకు ప్రభుత్వం ఫీజుల రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నదని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు విద్యార్థి లోకం మరో ఉద్యమానికి సిద్ధం కావా లని ఆయన పిలుపు నిచ్చారు. తెలం గాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్ర వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'విద్యార్థుల ఫీజుల పోరు సభ'లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్ నిధులు ఖర్చుచేసిందని, మరో 80 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకు వచ్చిందని, కాని విద్యార్థుల ఫీజుల రీయంబర్స్‌మెంట్ కోసం కేవలం 4 వేల కోట్ల రూపాయలు కేటాయించ కుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని ఆరోపించారు.

విద్యార్థులు తిరగబడితే ప్రభుత్వాలు కూలి పోతాయని, గతంలో రుజువైందని ఆయన గుర్తు చేశా రు. తక్షణమే ఫీజుల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలను తిరగనీయబోమని హెచ్చరించారు. సభలో బిసి నాయకులు నీల వెంకటేశ్, గుజ్జ సత్యం, మల్లేషయాదవ్, నంద గోపాల్, పగిళ్ల సతీస్, బాలయ్యముదిరాజ్, రాందేవ్ మోడీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చిలకలూరిపేటటౌన్,నవంబర్29,ప్రభాతవార్త: పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం శనివారం ఉదయం 11గంటలకు పురపాలక సంఘంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్‌నందు జరగనున్నదని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. ఈ సమావేశంలో ఎజెండాలో పొందు పరిచిన అంశాలపై చర్చించనున్నట్లు చైర్మన్ తెలిపారు.

# పింక్ బాల్ టెస్ట్‌కి రెడీ





## 6 నుండి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా

### టీమిండియాలో కెప్టెన్ రోహిత్ శర్మ ఎంట్రీ

### పింక్ బాల్ టెస్ట్‌లో గెలిచేందుకు ఆసీస్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ:** భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి శుభారంభం చేసింది. ఈ విజయంతో భారత జట్టు సిరీస్‌లో 10 ఆధిక్యంలో నిలిచింది. ఇప్పుడు రెండో టెస్టుమ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో వేదికగా జరగనున్న ఈ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ డే/నైట్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు హిట్‌మ్యాన్ అందుబాటులో లేడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరమయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తన గైర్హాజరీలో టీమ్ ఇండియాను విజయవంతంగా నడిపించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ జట్టులోకి రావడంతో కెప్టెన్ స్థానంతో ప్లేయింగ్ ఎలెవన్‌లో కనిపించనున్నాడు.

హిట్ మ్యాన్ రాకతో తొలి మ్యాచ్ ఆడిన దేవదత్ పడిక్కల్ ఔట్ తప్పుకోనున్నాడు. ఇక తొలి టెస్టులో టీమిండియా చేతిలో ఘోర పరాభం చవిచూసిన ఆస్ట్రేలియా, రెండో టెస్టులో ఆధిక్యం సంపాదించాలనే దిశగా బిగ్ స్కెచ్‌వేసింది. ఇందుకోసం జట్టులో కీలక మార్పులు చేసింది. భారత్‌పై సెంచరీ చేసిన ఆటగాడికి జట్టులో చోటు కల్పించింది. దీంతో పింక్ బాల్ టెస్ట్‌లో ఎలాగైనా గెలవాలని ఆస్ట్రేలియా భారీ మార్పు చేసింది. ఆసీస్ జట్టులో ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ గాయం దృష్ట్యా, ఈ టాస్మానియా ఆటగాడు అడిలైడ్ టెస్టు కోసం జట్టులో చేరాడు. అందుకు కారణం బ్యూ వెబ్‌స్టర్ ఇటీవలి ఫామ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇటీవల ఇండియా ఎతో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకు న్నాడు. బ్యూ వెబ్‌స్టర్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 12 సెంచరీలతో 5297 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతని బ్యాటింగ్ సగటు 37 కంటే ఎక్కు వగా ఉంది. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో బంతితో 148 వికెట్లు తీశాడు. ఇండియా ఏతో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లోనూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు. 2 మ్యాచ్‌ల్లో 4 ఇన్నింగ్స్‌ల్లో ఒక అర్ధ సెంచరీతో 150కి పైగా పరుగులు చేసి 7 వికెట్లు పడగొట్టాడు. న్యూ సౌత్ వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా బ్యూ వెబ్‌స్టర్ అద్భుత ప్రదర్శన చేశాడు.

ఈ మ్యాచ్‌లో టాస్మానియా 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఈ యంగ్ ప్లేయర్ బంతి, బ్యాట్ రెండింటితోనూ కీలక సహకారం అందించాడు. వెబ్‌స్టర్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 110 పరుగులు చేశాడు. అలాగే బంతితో 5 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం అతని ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుని మార్ష్‌కు ప్రత్యామ్నాయంగా అతడిని జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా టీమ్ మేనేజ్‌మెంట్ నిర్ణయించింది.



## వన్డే సిరీస్ పాకిస్థాన్ సొంతం

### 2-1 తేడాతో జింబాబ్వేపై విజయం

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. బులవాయో స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మూడో వన్డేలో 99 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 2-1 తేడాతో పాకిస్థాన్ సొంతం చేసుకుంది. ఇక 304 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 40.1 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. అతిథ్య జింబాబ్వే బ్యాటర్లలో కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ 51 పరుగులతో అర్ధ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే బెన్నెట్37 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయూబ్ 2 వికెట్లు, అర్బర్ అహ్మద్ 2 వికెట్లు, హ్యారీస్ రౌఫ్ 2 వికెట్లు, జమాల్ 2 వికెట్లు పడగొట్టారు.

ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 303 పరుగుల భారీ స్కోర్ సాధించింది. పాకిస్థాన్ బ్యాటర్లలో కక్రమాన్ గులాం 103 పరుగులు చేసి తొలి వన్డే సెంచరీ సాధించగా, షఫిక్ 50 పరుగులతో అర్ధ సెంచరీ చేసి మెరిశాడు. అలాగే మహ్మద్ రిజ్వాన్ 37 పరుగులు, సల్మాన్ అఘా 30 పరుగులు చేసి జట్టు స్కోరును పెంచారు. జింబాబ్వే బౌలర్లలో రజా 2 వికెట్లు, నగరవా 2 వికెట్లు దక్కించుకోగా, ముజాబరనీ, అక్రమ్ చెరో వికెట్ పడగొట్టారు.. ఇక ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబరు 1వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

## హాకీ టోర్నీలో భారత్‌కు మరో విజయం



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జట్టు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. మస్కట్‌లో జరిగిన గ్రూప్ ఎ మ్యాచ్‌లో భారత జట్టు 3-2 గోల్స్ తేడాతో జపాన్‌ను ఓడించింది. భారత్ తరపున ధోక్‌చోమ్ కింగ్సన్ సింగ్ 12వ నిముషంలోను, రోహత్ 36వ నిముషంలో, అరిజిత్ సింగ్ హుందల్ 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. జపాన్ జట్టుకు నియో సాటో 13వ నిముషం, 38వ నిముషాల్లో 2 గోల్స్ అందించారు. ఈ మ్యాచ్‌లో జపాన్ జట్టుకు ఏకంగా 16 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. అయితే జపాన్ రెండింటిని మాత్రమే గోల్స్‌గా మలిచింది. భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు దక్కగా, ఇందులో రెంటిని సద్వినియోగం చేసుకుంది. ఆడన రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన భారత్ జట్టు 6 పాయింట్లుతో గ్రూప్ ఎలో అగ్రస్థానంలో ఉంది. ఇక శనివారం జరిగే మూడో లీగ్ మ్యాచ్‌లో చైనీస్ తైపీ జట్టుతో భారత్ హాకీ జట్టు తలపడుతుంది.



## లంక 42 పరుగులకు ఆలౌట్

**న్యూఢిల్లీ:** స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షి ణాఫ్రికా పేసర్ మార్కొజాన్సెన్ (7/13) బెంబేలెత్తించడంతో లంకేయులు విలవిల్లాడారు. జాన్సెన్‌తో పాటు గెరాల్డ్ కొయెట్జీ (2/18)ధాటికి తొలిఇన్నింగ్స్‌లో లంక 13.5 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌట్‌అయింది. టెస్టులలో ఇది వారికి అత్యల్ప స్కోరు (అంతకుముందు పాక్‌పై 71). జాన్సెన్ 6.5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 13 పరుగులే ఇవ్వగా ఓ మెయిడిన్‌తో పాటు 7వికెట్లుతీసి లంకను కోలుకో లేని దెబ్బ కొట్టాడు. జాన్సెన్ ధాటికి శ్రీలంక బ్యాటర్లలో ఏకంగా ఐదుగురు డకౌట్ అవగా మరో నలుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కమిందు మెండిస్ (13), లాహిరు కుమార (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో సఫారీలకు 149 పరుగుల ఆధిక్యం దక్కగా రెండో ఇన్నింగ్స్‌లో 40 ఓవర్లలో 130/3 పరుగులు చేశారు.

## ఖేలో ఇండియాలో 323 కొత్త స్పోర్ట్స్ ప్రాజెక్ట్‌లు

### కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మండవీయా



**న్యూఢిల్లీ:** ఖేలో ఇండియా నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 2016-17 కింద 323 కొత్త స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవియా రాజ్యసభకు లిఖితపూర్వకంగా తెలిపారు. వీటి విలువ 3,073.97 కోట్ల రూపాయల విలువైన ఈ ప్రాజెక్టులను త్వరలో చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా క్రీడలలో విస్తృత భాగస్వామ్యాన్ని, నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. 2017-18 నుంచి 2019-20 వరకు 1,756 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో ఈ పథకానికి 328.77 కోట్ల రూపాయల బడ్జెట్ అందించగా, 2020-21 వరకు ఒక సంవత్సరం పాటు మధ్యంతర పొడిగింపు ఇచ్చారు. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించడం ద్వారా దేశ వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. 323 కొత్త క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదంతో 1041 ఖేలో ఇండియా కేంద్రాలు ఉన్నాయి. ఇందులో భాగంగా పిల్లలకు శిక్షణ అందించడం, మాజీ క్రీడాకారులకు మద్దతు ఇవ్వడం, అట్టడుగు స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## తగ్గుతున్న వేతనాలు..పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత వృద్ధికి వెన్నెముకగా ఉంటున్న మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం, గృహ ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడం.. వంటి విభిన్న అంశాలు ఇందుకు కారణమని ఎలరా సెక్యూరిటీస్‌ని అందించారు. జులైసెప్టెంబర్ త్రైమాసికంలో ద్రవ్యోల్బణం వల్ల లిస్టెడ్ నాన్ ఫైనాన్షియల్ కంపెనీల్లో పతనాలు 0.5 తగ్గినట్లు ఎలారా గుర్తించబడింది. ఎలరా సెక్యూరిటీ వివరాల ప్రకారం.. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రజల ఆదాయాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మధ్యతరగతి, పేద ప్రజలు రోజువార్ నిత్యావసర వస్తువుల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్నారు. ఆదాయాల్లో మందగమనం ప్రారంభమైంది. హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లీ ఇండియా వంటి కంపెనీలకు చెందిన వస్తువుల పట్టణ డిమాండ్ క్షీ ణిస్తోంది. ఆయా కంపెనీ త్రైమాసిక వృద్ధికి సంబంధించి ముందుగా అంచనావేసిన దానికంటే బలహీనమైన వృద్ధి నమోదు అవు తోంది. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి 202425 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో గ్రామీణ విక్రయాలు 8 వృద్ధి చెందగా, పట్టణ విక్రయాలు 2 తగ్గాయి. ప్రభుత్వం వస్తువుల డిమాండ్‌ను పెంచేందుకు వడ్డీరేట్ల కోతలు ప్రారంభించాలని యోచిస్తోంది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐఐ) ద్రవ్యోల్బణ నియంత్రణ కు ప్రాధాన్యతనిస్తూ వివిధ మార్గాలను



కొనసాగిస్తోంది. దాంతో వడ్డీరేట్ల కోత నిర్ణయం వాయిదా పడుతోంది. సెప్టెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధిని 7 శాతం నుంచి 6.5 శాతం కట్ చేశారు. అంచనా ల కంటే భిన్నంగా జీడిపి వృద్ధి నమోదవుతుండడం ఆందోళన కలిగించే అంశం. మెట్రో నగరాల్లో ఇంటి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. ఈ ఏడాదిలో రియల్ ఎస్టేట్ ధరలు ఇప్పటికీ 23 పెరిగాయి. ఇంటి అద్దెలు పట్టణ ప్రజల

## అల్టర్నేటివ్ వేదికగా ఎన్‌ఎస్ఇ, బిఎస్ఇ

**ముంబై, నవంబరు 29:** మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)తాజాగా ప్రముఖ ఎక్స్ఛేంజీలు ఎన్‌ఎస్ఇని అండ్ బిఎస్ఇని అల్టార్నేటివ్ ట్రేడింగా వ్యవహరించాలని జారీ చేసిన సర్క్యులర్ ద్వారా ఆదేశించింది. ఈ ఆదేశాలు 1 ఏప్రిల్ 2025 నుండి అమలులోకి రానున్నాయి. ఎక్స్ఛేంజీలతో చేర్చించిన తరువాత బిఎస్ఇకి ఎన్‌ఎస్ఇ అల్టార్నేటివ్ ట్రేడింగా ఉంటుంది, ఈరెండు ఎక్స్ఛేంజీలు జాయింట్ ఎస్ఒపిని రెడీ చేస్తాయి, అలాగే ఎక్స్ఛేంజ్ అండ్ అలెర్నేటివ్ ట్రేడింగ్ అవెన్యూ ఒకదానికి ఒకటి బాధ్యత వహిస్తాయి అని సెబీ తెలిపింది. ఎస్ఒపి సర్క్యులర్ జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల లోపు సెబీకి అందించాలి అని తెలిపింది. క్యాష్ మార్కెట్, ఈక్విటీ డెరివేటివ్‌లు, కరెన్సీ డెరివేటివ్‌లు, ఇంట్రెస్ట్ రేటు డెరివేటివ్‌లు ఉన్న ఎక్స్ఛేంజీల ఇంటర్‌ఆపరబుల్ విభాగాలకు కూడా రెగ్యులేటర్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రోటోకాల్ అంతరాయం ఏర్పడితే ఎక్స్ఛేంజ్ 75 నిమిషాలలోపు ఇతర ఎక్స్ఛేంజ్ అండ్ సెబీకి తెలియజేయల్సీ ఉంటుంది. ఇది మార్కెట్ స్థిరత్వాన్ని పెంపొందించడం ఇంకా అంతరాయాలను తగ్గించడంపై సెబి దృష్టిని నొక్కి చెబుతుంది, స్టాక్ మార్కెట్ ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో ప్రారంభమయ్యాయి. గ్లోబల్ ఈక్విటీలలో మిశ్రమ ధోరణి మధ్య అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఎన్టీపిసి గ్రీన్ ఎనర్జీ లాభాలతో కొనసాగుతుండగా వొడాఫోన్, జొమాటో షేర్లు రెడ్ మార్కులో ఉన్నాయి. బిఎస్ఇ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 740 పాయింట్లు ఎగిసి 79,043.74వద్ద, ఎన్‌ఎస్ఈ నిఫ్టీ 160 పాయింట్లు లాభంతో 24,275 వద్ద కొనసాగుతుంది.



## ట్యాక్స్ కోడ్‌ను సరళీకరించాలి: మస్క్

**వాషింగ్టన్, నవంబరు 29:** అమెరికాలో ట్యాక్స్ విధానాలను మరింతగా చేయాలనేలా యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ట్రంప్ విజయం సాధించాక తన కార్యవర్గంలో మాస్క్ వివకరామస్వామిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎపిసియన్సీ (పేజీ) సంయుక్త సారధులుగా నియమించిన విషయం తెలిసింది. రానున్న ట్రంప్ పాలన కాలంలో అమెరికాలోని పన్ను విధానాలను సరళీకృతం చేయడం మాస్క్ యోచిస్తున్నారు. అఫ్లోర్ సిట్ కెన్ అపాస్ మోస్ ఫ్రీకియావో గేమేనే అనే రీ గ్రామీ ప్రపంచంలోని వివిధ దేశాల్లో ప్రధానంగా ఉన్న పన్ను విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్‌లో వెలసిన పోస్టిక్‌కు ఎలాన్‌మస్క్ స్పందించారు. పాశ్చాదేశాల్లో యూకి తర్వాత పన్ను అమలుకు సంబంధించిన విధానా లను గరిష్ఠంగా అమెరికా అనుసరిస్తుందని, దాన్ని మరింత హిరుబద్ధీకరించి సరిగ్గా మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఎస్టర్న్ దేశాల్లో ట్యాక్స్ కోడకు సుబంధించిన విధానాలు యూకేలో 17,000 ప్లస్ పేజీలున్నాయి. తర్వాతి స్థానంలో యూఎస్ 6,800 పేజీలు ఉన్నాయి. ట్యాక్స్ విధానాలపై చెల్లింపుదారులలో రుదంగోళం నెలకొనకుండా చాలా దేశాలు వాటిని సరళీరిస్తున్నాయి. స్వీడన్ కనిష్ఠంగా కేవలు 100 పేజీల పన్ను విధానాలను అమలు చేస్తోంది.



## ఎన్విరో ఇన్‌ఫ్రా లిస్టింగ్ అదుర్స్

## వాణిజ్యం

**ముంబై, నవంబరు 29:** సీవేజ్ ట్రీట్‌మెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్విరో ఇన్‌ఫ్రా ఇంజినీర్స్ దలాల్ స్ట్రీట్‌లో ఘనంగా ఎంట్రీ ఇచ్చింది. శుక్రవారం ఈ కంపెనీ షేర్లు స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.148 కాగా, ఎన్‌ఎస్ఇలో 48.65శాతం ప్రీమియంతో రూ.220 వద్ద అరంగేట్రం చేసింది. అటు బిఎస్ఇలో 47.3శాతం లాభంతో రూ.218 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఇటీవల ముగిసిన ఈ కంపెనీ ఐపిఒకు భారీ స్పందన లభించిన విషయం విదితమే. నవంబరు 26తో ఈ ఐపిఒ ముగియగా, 89.90 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మొత్తం 3 కోట్ల షేర్లను అందుబాటులో ఉంచగా, రూ.276 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 157.05 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 153.80 రెట్లు, రిటైల్ పోర్షన్ 24.48 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.195 కోట్లు సమీకరించింది. రూ.650 కోట్ల ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని రూ.140-148గా నిర్ణయించింది. 3.87 కోట్ల ఈక్విటీ షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేయగా, ప్రమోటర్లు 52.68 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను మూలధన అవసరాలకు, రుణాలు తిరిగి చెల్లింపులు, అనుబంధ సంస్థ ఇఐఇఎల్ మధుర ఇన్‌ఫ్రా ఇంజినీర్స్‌లో పెట్టుబడులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు సంస్థ వినియోగించనుంది. ఎన్విరో సంస్థ వాటర్, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల నిర్వహణ బాధ్యతలను చూస్తుంది. దేశవ్యాప్తంగా ఈ సేవలు అందిస్తోంది. హోమ్ సెక్యూరిటీస్ సంస్థ బుక్ రన్నింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.




## 17వేలకుపైగా వాట్సాప్ అకౌంట్లు బ్లాక్!

**ముంబై, నవంబరు 29:** కేంద్రం 17,000 కంటే ఎక్కువ వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ ఖాతాలన్నీ ఇక్కడివి కావు. ఆగ్నేయాసియాకు చెందిన హ్యాకర్లవిగా గుర్తించింది. పలువురు కేటుగాళ్లు ఇన్వెస్ట్‌మెంట్ ప్రాఫిట్ ఆఫర్‌లు, గేమ్‌లు, డేటింగ్ యాప్‌లు, ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పేరుతో ఖాతాలు తెరిచి ప్రజలను ఆకర్షిస్తూ మోసగిస్తున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ కలిసి అలాంటి వాట్సాప్ ఖాతాను బ్లాక్ చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యం నివేదికల ప్రకారం సైబర్‌దోస్ట్, టెలికమ్యూనికేషన్స్ విభాగం సహకారంతో ఆగ్నేయాసియాలో సైబర్ నేరాలకు పాల్పడే వ్యక్తుల జాబితాను రూపొందించినట్లు తెలిపారు. ఆ తర్వాత వారి వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేశారు. సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించిన వాటిని తొలగించి, భారతదేశ డిజిటల్ భద్రతను బలోపేతం చేయడమే ఈనిర్ణయం లక్ష్యమని అధికారులు అన్నారు. మే 2024లో కంబోడియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, లావోస్ వంటి సౌత్‌ఈస్ట్ ఆసియా దేశాల నుంచి సైబర్ నేరాల ఘటనలు వెలుగులోకి వచ్చిన తర్వాత భారత హోం మంత్రిత్వ శాఖ ఓ దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ విచారణలో భారత్‌లో 45శాతం సైబర్ నేరాలు ఆగ్నేయాసియా దేశాలకు చెందిన వ్యక్తులే చేస్తున్నారని తేలింది. దీంతో భారతీ యులు భారీగానష్టపోతున్నారు. ఈ క్రమం లోనే హ్యాకర్లు పెట్టుబడిపెట్టడం ద్వారా భారీ లాభాలను సంపాదించవచ్చని ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. ఆన్‌లైన్




## ఒటిపిల ఆలస్యంపై ట్రాయ్ క్లారిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 29:** బ్యాంకింగ్ సేవలు, ఇ-కామర్స్ సంస్థల ఒటిపి సందేశాలు డిసెంబరు 1 నుంచి ఆలస్యమవుతాయంటూ జరుగుతున్న ప్రచారంపై టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ స్పష్టత ఇచ్చింది. మోసాలను అరికట్టేందుకు సంక్షి ప్తసందేశం ఎక్కడి నుంచి వస్తుందో గుర్తించడంపై టెలికాం సంస్థలకు ఇచ్చిన కారణంగా మెసేజ్‌ల డెలివరీలో జాప్యం ఉండబోదని పేర్కొంది. ఓటీపీలు కూడా ఎప్పటిలానే సత్వరం అందం అందించింది. ఆలస్యమవుతుందని ప్రచారంలో నిజం లేదని. ఈ మేరకు ట్రాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గత కొన్ని రోజులుగా స్పామ్ కాల్స్, సందేశాలకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బల్క్ ఎస్సెమ్మెస్‌లు ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుసుకు నేందుకు టెలికాం కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మోస పూరిత, అవాంఛిత సందేశాలు అరికట్టడమే లక్ష్యంగా శం తాలూక మూలాల్ని ట్రేసబిలిటీని ప్రవేశపెట్టింది. ముందుగా నవంబర్ 1 నుండి దీన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. డిసెంబర్ 1 నుంచి వచ్చిన ప్రతి సందే టెలికాం కంపెనీలు గుర్తించాల్సి ఉంటుంది. ఈ విధంగానే ఒటిపిలు ఆలస్యం అవుతాయంటూ వార్తలు రావడంతో ట్రాయ్ వివరణ ఇచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps